తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 19.03.2025 | సంపుటి : 11 సంచిక : 245 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698




ఎన్నాళ్లో వేచిన ఉదయం

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సభ ఆమోదం



## స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీయే అండగా ఉంటోంది

- పార్టీలో, ప్రభుత్వంలో ఎన్నో అవకాశాలు ఇచ్చింది
- ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం
- ఇన్నాళ్లకు నేను ముఖ్యమంత్రిగా ఉండగా సమస్యకు పరిష్కారం లభించడం సంతోషంగా ఉంది
- బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్(జనంసాక్షి): ఎస్సీ వర్గీకరణ హేతుబద్ధీకరణ బిల్లుకు శాసన సభ ఆమోద ముద్ర వేసింది. 59 ఎస్సీ కులాలను 3 గ్రూపులుగా వర్గీకరిస్తూ బిల్లు ఆమోదించారు. గ్రూప్–1లోని అత్యంత వెనుకబడిన 15 కులాలకు 1 శాతం రిజర్వేషన్, మాదిగలున్న గ్రూప్–2లోని కులాలకు 9 శాతం రిజర్వేషన్లు, మాల లు ఉన్న గ్రూప్–3లోని కులాలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణతో ఏ ఒక్కరికీ అన్యాయం జరకుండా పారదర్శకంగా వ్యవహ రిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతోమంది

మిగతా 2లో..

*ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు అర్పించారు. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉన్నప్పుడు సమస్య పరిష్కారం కావటం సంతోషకరం. 2004లో ఉషామెహ్రా కమిటీ వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ అండగా ఉంటోంది. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చింది.*
*- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి*

## యాదగిరిగుట్టకు ధర్మకర్తల మండలి

18మంది సభ్యులతో వైటీడీ బోర్డు ఏర్పాటు
అసెంబ్లీలో మంత్రి కొండా సురేఖ వెల్లడి

వార్త 2లో

## ఆర్ఆర్ఆర్‌తో హైదరాబాద్‌కు మహర్దశ

మంత్రి కోమటిరెడ్డి వెల్లడి



కేఆర్ఎంబీకి కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతపై

## సుప్రీంకోర్టులో వాదోపవాదాలు

విద్యుత్ ఉత్పత్తికోసం తెలంగాణ అక్రమంగా నీటిని వాడుకుంటోందని ఆంధ్రప్రదేశ్ పిటిషన్

కేంద్రం, ఏపీ పిటీషన్లపై స్టే ఇవ్వాలని సుప్రీంలో తెలంగాణ పిటిషన్

వీటిపై కౌంటర్ వేయాలని ఏపీ, కేంద్రానికి ధర్మాసనం ఆదేశాలు

న్యూఢిల్లీ(జనంసాక్షి): కృష్ణానది ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని వాడుకుంటోందని ఏపీ ప్రభుత్వం సైతం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషన్‌లో ఏపీ కోరింది. ఈ మేరకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కేంద్రం ఇచ్చిన పిటిషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలని తెలంగాణ

మిగతా 2లో..


పుడమిపైకి

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని వీడిన సునీతా విలియమ్స్..

# వడి వడిగా..

బుధవారం వేకువజామున 3.27 గంటలకు ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో దిగనున్న వ్యోమనౌక





ఐఎస్ఎస్ నుంచి (అన్‌డాకింగ్) విడిపోతున్న వ్యోమనౌక

వాషింగ్టన్(జనంసాక్షి): దాదాపు 9 నెలల పాటు అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ ఎట్టకేలకు భూమ్మీదకు రానున్నారు. వీరి తిరుగు ప్రయాణం ప్రారంభమైంది. వ్యోమగాములను భూమ్మీదకు తీసుకొచ్చేందుకు అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్‌లోకి వీరు చేరుకున్నారు. అనంతరం ఈ వ్యోమనౌక అంతరిక్ష కేంద్రం నుంచి విడిపోయి పుడమికి తిరిగి బయల్దేరింది. స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ ఐఎస్ఎస్‌ను వీడే అన్‌డాకింగ్ దృశ్యాలను అమెరికా అంతరిక్ష కేంద్రం నాసా ప్రత్యక్ష ప్రసారం చేసింది ఈ ప్రక్రియ నంతా నాసా కేంద్రంలోని శాస్త్రవేత్తలు సునిశితంగా గమని స్తు న్నారు. ఐఎస్ఎస్ నుంచి విడిపోయిన ఈ వ్యోమనౌక కక్ష్యలో తిరుగుతోంది. అంతకుముందు హ్యాచ్ మూసివేత ప్రక్రి యను విజయవంతంగా నిర్వహించారు. తిరుగుప్రయాణం కోసం వ్యోమగాములు తమ వస్తువులను ప్యాక్ చేసుకుని క్రూ డ్రాగన్ వ్యోమనౌకలో కూర్చున్నారు.

మిగతా 2లో..

## సునీతా.. క్షేమంగా తిరిగిరా..!

నీ విజయాల పట్ల భారత్ గర్విస్తోంది
నువ్వు భారత్‌లో పర్యటించాలని ఆకాంక్షిస్తున్నాం
సునీతా విలియమ్స్‌కు ప్రధాని మోడీ లేఖ

2లో

## పాక్ దురాక్రమణ కేవలం రెండు దేశాల వివాదం కాదు

ఐరాస వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి జైశంకర్ మండిపాటు



న్యూఢిల్లీ(జనంసాక్షి): కశ్మీర్ అంశంపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐక్యరాజ్య సమితిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. "కశ్మీర్ అంశంపై మేం ఐక్యరాజ్య

మిగతా 9లో..



## ఉపాధిహామీని నీరుగారుస్తున్నారు

కేంద్రం తీరుపై రాజ్యసభలో సోనియా ఆవేదన

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం బలహీనపరచడం బాధాకరం అని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ సోనియా గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై రాజ్యసభలో సోనియా మాట్లాడారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని క్రమపద్ధతిలో బలహీనపరచడం చాలా ఆందోళనకరం

మిగతా 2లో..

## కుంభమేళా ప్రపంచమంతా చూసిందట!

కార్యక్రమం విజయవంతంపై లోక్‌సభలో ప్రధాని మోడీ అభినందనలు



న్యూఢిల్లీ(జనంసాక్షి): కుంభమేళా ద్వారా భారత వైభవాన్ని యావత్ ప్రపంచం వీక్షించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఅన్నారు. ఎంతో పరమపవిత్రంగా ఈ క్రతువు జరిగిన తీరు ప్రపంచాన్ని కూడా అబ్బురపర చిందని అన్నారు. మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభలో కుంబమేళా గురించి ప్రస్తావించారు. ప్రయాగరాజ్‌లో కుంభమేళా విజయవంతంగా నిర్వహించడం సమిష్టి కృషికి అసలైన ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. కుంభమేళా విజయవంతం చేసేందుకు ఎందరో తమ వంతు పాత్ర పోషించారు. ఆ కర్మ యోగులందరికీ నా ధన్యవాదాలని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ఆలవాలమైన భారత సంస్కృతి కుంభమేళాలో ఆవిష్కృతమైందని ప్రధాని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న యుద్ధాల

మిగతా 2లో..

విజయవంతం సరే..

## తొక్కిసలాట మృతులకు కనీసం నివాళి అర్పించారా?

మోదీ కుంభమేళా విజయవంతం వ్యాఖ్యలపై రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ(జనంసాక్షి): మహాకుంభమేళ విజయవంతం కావడంపై ప్రధాని మోదీ పార్లమెంటులో స్పందించినా... తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఆయన

మిగతా 2లో..





# మళ్లీ దద్దరిల్లిన గాజా

నగరంపై ఇజ్రాయెల్ దళాల భీకర వైమానిక దాడులు

400మందికి పైగా మృతి.. మరో 562 మంది గాయాలు

గాజా స్ట్రిప్(జనంసాక్షి): కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపుపై చర్చలకు సిద్ధమవుతున్న వేళ.. గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. సోమవారం రాత్రి నుంచి పలు ప్రాంతాల్లో జరిపిన అనూహ్య దాడుల్లో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివరకు కనీసం 404 మంది మృతిచెందినట్లు గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరో 562 మంది గాయపడినట్లు తెలిపింది. ఖాన్ యూనిస్, రఫా, ఉత్తర గాజా, గాజా సిటీ ప్రాంతాల్లో ఈ వైమానిక దాడులు చోటుచేసుకున్నాయి. మృతుల్లో అత్యధికంగా మహిళలు, చిన్నారులే ఉన్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయినట్లు తెలిపింది. తొలుత ఈ మరణాలు, గాయపడిన వారి సంఖ్య కొంత ఎక్కువగా చెప్పినప్పటికీ తర్వాత సవరించింది. మరోవైపు గాజా ఆసుపత్రుల్లో

మిగతా 2లో..

## దాడుల గురించి ఇజ్రాయెల్ మాకు ముందే చెప్పింది

వైట్‌హౌస్ ప్రకటన

2లో



## బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు

హైదరాబాద్(జనంసాక్షి): బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదైంది. హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు

మిగతా 2లో..



## సభా హక్కులను కాపాడే బాధ్యత స్పీకర్‌దే : హరీశ్

హైదరాబాద్(జనంసాక్షి): శాసనసభలో ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అందుకే ఈరోజు కీలకమైన ప్రశ్నోత్తరాలు ఉన్నాయని సమాధానం చెప్పలేక

మిగతా 2లో..

## రాజ్యాంగం, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు లోబడే నడుచుకుంటాం

ఆధార్‌- ఓటరు కార్డు అనుసంధానంపై ఎలక్షన్ కమిషన్ కీలక ప్రకటన

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఓటరు జాబితాల తయారీలో అక్రమాలు జరిగాయంటూ విపక్షాలు తీవ్రస్థాయితో విమర్శిస్తున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆధార్‌తో ఓటరు కార్డు అనుసంధానంపై కీలక ప్రకటన చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం–1950, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు లోబడి ఈ అనుసంధాన

మిగతా 2లో..




# ఇది ప్రజాస్వామ్య దేశం.. పోలీస్ రాజ్యం కారాదు

చిన్నచిన్న కేసుల్లో ట్రయల్ కోర్టుల బెయిల్ నిరాకరణలపై సుప్రీం కోర్టు అసహనం



న్యూఢిల్లీ(జనంసాక్షి): ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. చాలా సాధారణ కేసుల్లో దర్యాప్తు పూర్తయినప్పటికీ బెయిల్ పిటిషన్లను తిరస్కరించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పు బట్టింది. ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదని హితవు పలికింది. ఒక చిన్న కేసులో బెయిల్ కోసం దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఒక ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదు. ఇక్కడ నిజాలతో సంబంధం లేకుండా చట్టం అమలు చేసే సంస్థలు కొందరు వ్యక్తులను నిర్బంధించేందుకు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తారు. అలా చేయడం ఆమోదయోగ్యం కాదు. రెండు దశాబ్దాల క్రితం.. చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టులకు చాలా అరుదుగా వచ్చేవి. ట్రయిల్ కోర్టు స్థాయిలో పరిష్కారం కావాల్సిన కేసులకు సంబంధించి బెయిల్ పిటిషన్ల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడమనేది దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అనవసరంగా వ్యవస్థపై భారం పడుతోందని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

మిగతా 2లో..

పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటింగ్ శాతం వెబ్‌సైట్‌లో ఉంచాలని పిటిషన్..

## ఈసీ ఓకే..

తదుపరి విచారణ జూలై 28కి వాయిదా వేసిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,మార్చి18(జనంసాక్షి): భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు తెలిపింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ ముగిసిన 48 గంటల్లోపు పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతం డేటాను తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేలా ఈసీని ఆదేశించాలని 2019లో టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా, ఎన్జీఓ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ రెండు పిటిషన్లపై మంగళవారం చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు

మిగతా 2లో..

## హైడ్రా పేరుతో వసూళ్ల దందా

కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి • పేదలపై ప్రతాపాలు.. పెద్దలతో ఒప్పందాలు

కాంగ్రెస్ పాలనలో రైతన్నలను వెంటాడుతున్న కష్టాలు : కేటీఆర్



హైదరాబాద్(జనంసాక్షి): అక్రమ వసూళ్ల కోసమే కాంగ్రెస్ పార్టీ హైడ్రాను తీసుకొచ్చిందని మాజీమంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి.. కమీషన్లు ఎక్కడ వస్తాయో అక్కడ దృష్టి పెట్టిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో వసూళ్ల దందా.. మూసీ పేరుతో పేదల ఇండ్లపై పగబట్టిందని విరుచుకుపడ్డారు కేటీఆర్. ఫార్మాసిటీ పేరుతో భూముల చెర.. ఫోర్త్ సిటీ పేరుతో సీఎం కుటుంబ రియల్ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. ట్రిపుల్ ఆర్ పేరుతో పేదల భూముల ఆక్రమించుకుంటుందన్నారు. పేదలపై ప్రతాపం చూపిస్తూ.. పెద్దలతో ఒప్పందాలు కుదుర్చుకుంటుందన్నారు. నాడు మద్యం వద్దని చెప్పిన రేవంత్ రెడ్డి.. నేడు మద్యం ముద్దు అంటున్నారని పేర్కొ న్నారు. ధరల సవరణ పేరుతో, కొత్త బ్రాండ్ల పేరుతో అక్రమ ఒప్పందాలు చేసుకుంటు న్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి..

మిగతా 2లో..

# కుంభమేళా ప్రపంచమంతా చూసిందట!

కారణంగా దేశాల మధ్య ఎడం పెరుగుతున్న నేపథ్యంలో భారత దేశం.. భిన్నత్వంలో ఏకత్వమే తన ప్రత్యేకత అని కుంభమేళాతో గొప్పగా చాటుకుందని పేర్కొన్నారు. మహా కుంభమేళాలో యువతరం పెద్ద ఎత్తున పాల్గొనడంపై కూడా ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. సంప్రదాయాలను ఆధ్యాత్మికతను యువత సగర్వంగా అందిపుచ్చుకున్నదని వ్యాఖ్యానించారు.కుంభమేళాలో భారత వైభవాన్ని యావత్ ప్రపంచం చూసింది. ఈ మహాసంరంభంలో యావత్ దేశం ఉత్సాహంగా పాల్గొంది. భవిష్యత్తు తరాలకు ఈ సంరంభం స్ఫూర్తిగా నిలుస్తుంది. భారత్ శక్తి సామర్థ్యాలను ప్రశ్నించే వారికి కుంభమేళా విజయం తగిన జవాబు ఇచ్చింది. 144 ఏళ్లకోసారి వచ్చే మహాకుంభమేళా 45 రోజుల పాటు యావత్ ప్రపంచం ఆశ్చర్య పోయే రీతిలో జరిగిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26తో ముగిసిన ఈ మహా సంరంభంలో ఏకంగా 66 కోట్ల మంది పాల్గొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమంలో పవిత్రస్నానం ఆచరించి ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. ఇక ఫిబ్రవరి 5న ప్రధాని మోదీ కూడా స్వయంగా గంగా, యమున, సరస్వతీ నదుల సమాగమమైన త్రివేణీ సంగమంలో పుణ్య స్నానం చేశారు. గంగా నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంభమేళాలో అక్కడక్కడా కొన్ని అపశృతులు చోటు-చేసుకున్నాయి. జనవరి 29న మౌని అమావాస్య సందర్భంగా తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో 30 మంది మరణించినట్టు యూపీ ప్రభుత్వం పేర్కొంది.

# విజయవంతం సరే.. తొక్కిసలాట మృతులకు కనీసం నివాళి అర్పించారా?

– మోదీ కుంభమేళా విజయవంతం వ్యాఖ్యలపై రాహుల్ విమర్శలు

నివాళులర్పించ లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మంగళవారం లోక్ సభలో వెలుపల ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రయాగ్ రాజ్ వేదికగా నిర్వహించిన మహాకుంభమేళ విజయవంతం కావడంపై ఉత్తరప్రదేశ్ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారని చెప్పారు. కానీ ఈ ప్రయాగ్ రాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించారని... వారికి ప్రధాని మోదీ నివాళులర్పించలేదని చెప్పారు. కుంభమేళా అంటే.. చరిత్ర, సంస్కృతి, సంప్రదాయమని రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ వ్యాఖ్యల తో తాము పూర్తిగా ఏకభవిస్తామన్నారు. కానీ తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఘనంగా నివాళులు అర్పించక పోవడం పట్ల ఆయన తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే ఈ కుంభమేళ కారణంగా తమకు ఉపాధి లభిస్తోందని యువత ఆశించిదని చెప్పారు. కానీ వారి ఆశలపై నీళ్లు చల్లారన్నారు. అయితే మనది ప్రజాస్వామ్య దేశమని.. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నాయకుడికి సభలో మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. కానీ తనకు సభలో మాట్లాడే అవకాశం మాత్రం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు దాదాపు 45 రోజుల పాటు-ప్రయాగ్ రాజ్‌లో మహాకుంభమేళ నిర్వహించారు. ఈ మహాకుంభమేళలో పవిత్ర స్నానమాచరించేందుకు దేశవిదేశాల నుంచి కోట్లాది మంది ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. అలా దాదాపు 60 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్ర స్నానమాచరించారు.ఈ నేపథ్యంలో పార్లమెంట్ బడ్జెట్ రెండో విడత సమావేశాలు ఇటీవల ప్రారంభమైనాయి. దీంతో మంగళవారం లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. మహాకుంభమేళ విజయవంతమైందన్నారు. అందుకు యూపీ ప్రజలతోపాటు ప్రభుత్వాన్ని ఆయన ధన్యవాదాలు తెలిపారు. భారత్ అంటే ఏమిటనేది ఈ మహాకుంభమేళ ద్వారా మరోసారి ప్రపంచానికి నిరూపితమైందన్నారు.జనవరి 29వ తేదీన మౌని అమావాస్య. ఈ నేపథ్యంలో కోట్లాది మంది ప్రజలు పుణ్య స్నానమాచ రించేందుకు ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. ఆ క్రమంలో తొక్కిసలాట జరిగింది. దీంతో పలువురు భక్తులు మరణించగా, మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. అలాగే దేశ రాజధాని న్యూఢిల్లీలో సైతం మహాకుంభమేళలో పాల్గొనేందుకు ప్రయాగ్ రాజ్ రైల్వే స్టేషన్‌కు భారీగా భక్తులు చేరుకున్నారు. ఆ సమయంలో సైతం తొక్కిసలాట జరిగింది. ఆయా ఘటనల్లో మృతులకు ప్రధాని మోదీ నివాళులర్పించ లేదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు.

# పుడమిపైకి వడి వడిగా..

భూమ్మీదకు వచ్చే ముందు ఐఎస్ఎస్‌లో వ్యోమగాములంతా ఫొటోలు తీసుకుంటూ సందడి చేశారు.భారత కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 8.15 గంటలకు హ్యాచ్ మూసివేత ప్రక్రియ జరిగింది. ఇది పూర్తయిన తర్వాత ఉదయం 10.15 గంటలకు అన్‌డాకింగ్ ప్రక్రియ మొదలైంది. ఇందులో భాగంగా క్రూ డ్రాగన్ వ్యోమనౌక అంతరిక్ష కేంద్రం నుంచి విడిపోతుంది. ఇక, భూవాతావరణంలోకి పునఃప్రవేశం కోసం ఇంజిన్ల ప్రజ్వలనను బుధవారం తెల్లవారుజామున 2.41 గంటలకు చేపట్టనున్నారు. దాదాపు నలభై నిమిషాల తర్వాత తెల్లవారుజామున 3.27 గంటలకు ఈ వ్యోమనౌక ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో దిగుతుంది. సహాయ బృందాలు రంగంలోకి దిగి.. క్రూ డ్రాగన్‌ను వెలికితీస్తాయి.సునీతా విలియమ్స్, విల్మోర్‌తో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు పుడమిని చేరుకుంటారు. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. ప్రణాళిక ప్రకారం వీరు వారం రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు.

# సునీతా.. క్షేమంగా తిరిగిరా..!

న్యూఢిల్లీ(జనంసాక్షి):భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ కొన్ని నెలల ఎదురుచూపుల తర్వాత పుడమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందించారు. మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం అని సునీతకు లేఖ రాశారు. ఆమె సురక్షితంగా భూమిపైకి తిరిగిరావాలని, ఆరోగ్యంగా ఉండాలని మోదీ ఆకాంక్షించారు. సునీత సాధించిన విజయాల పట్ల 140 కోట్లమంది భారతీయులు గర్వంగా ఉన్నారని పేర్కొన్నారు. యూఎస్ పర్యటనకు వెళ్లినప్పుడు.. మీ గురించి అడిగి తెలుసుకున్నాను. మీరు వేలాది కి.మీ.దూరంలో ఉన్నప్పటికీ.. మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు. మీ అంతరిక్షయాత్ర విజయం సాధించాలని మేమంతా కోరుకుంటున్నాం. మీరు తిరిగి వచ్చిన తర్వాత మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. తన కుమార్తెలకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల భారత్ సంతోషంగా ఉంటుందని మోదీ తన లేఖలో పేర్కొన్నారు. మార్చి ఒకటిన రాసిన లేఖను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఈ లేఖ పట్ల సునీత సంతోషం వ్యక్తంచేశారు. దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సునీతా విలియమ్స్, వ్యోమగామి బుచ్ విల్మోర్, మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లతో కలిసి వారు భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు పుడమికి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించిన విషయం తెలిసిందే. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. వారం రోజులకే తిరిగి భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు. ఎట్టకేలకు వీరిరువురు తిరిగి భూమికి వస్తున్నారు. బుధవారం తెల్లావరుజామున వీళ్లు భూమ్మీదకు రానున్నారు. ఈ సందర్భంగా సునీత విలియమ్స్‌కు ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. సునీత విలియమ్స్ సురక్షితంగా భూమ్మీదకు రావాలని మొత్తం ప్రపంచం ఎదురుచూస్తోందని..మోదీ పేర్కొన్నారు. ఆమె ఆరోగ్యం బాగుండాలని దేశ ప్రజలు ప్రార్థిస్తున్నారని అన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సభ ఆమోదం

ప్రాణాలు అర్పించారన్న ముఖ్యమంత్రి తాను సీఎంగా ఉన్నప్పుడు సమస్య పరిష్కారం కావ డంపై హర్షం వ్యక్తం చేశారు. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫార్సులు చేసిం దని వెల్లడించారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుం చి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉం టోందని తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీ లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందనిబాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవిం చిందని, దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగిందని, దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారని అన్నారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించిందని తెలిపారు.సుప్రీం తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూ లంగా నిర్ణ యం ప్రకటించామని అన్నారు. సుప్రీం తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూ లంగా నిర్ణ యం ప్రకటించామని అన్నారు. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించామని, మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించామని, కమిషన్ ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించిందని వివరించారు. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించామని, 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజిం చిందని, 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయో జనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్‌ఆర్‌ఆర్‌తో హైదరాబాద్‌కు మహర్దశ

**మంత్రి కోమటిరెడ్డి వెల్లడి**

**హైదరాబాద్(జనంసాక్షి):**ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణభాగం అలైన్ మెంట్ చేసి కేంద్రానికి పంపుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్ గురించి కేంద్రమంత్రి గడ్కరీతో పలుమార్లు చర్చలు జరిపామని అన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ పూర్తయితే హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. వాళ్ల మాదిరిగా తమకు రోడ్లు అమ్ముకునే అలవాటు లేదని బిఆర్‌ఎస్‌పై విమర్శలు గుప్పించారు. భూసేకరణకు సంబంధించి సహకరించాలని కోరుతున్నానని వెల్లడించారు. భూములకు మార్కెట్ ధర ప్రకారం చెల్లింపులు చేస్తామన్నారు. అధికారులపై దాడులు చేయించి అభివృద్ధిని అడ్డుకోవద్దని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పటికే గడ్కరీని పలుమార్లు కలిసి చర్చించామని, మరో రెండు నెలల్లో అనుమతులు వస్తాయని అన్నారు. మూడు,నాలుగేళ్లలో దీనిని పూర్తి చేస్తామని అన్నారు.

# యాదగిరిగుట్టకు ధర్మకర్తల మండలి

**18మంది సభ్యులతో వైటీడీ బోర్డు ఏర్పాటు**
**– అసెంబ్లీలో మంత్రి కొండా సురేఖ వెల్లడి**

**హైదరాబాద్(జనంసాక్షి):**యాదగిరిగుట్ట ఆలయానికి ధర్మకర్తల మండలిని ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ.. 18 మంది సభ్యులతో వైటీ-డీ బోర్డు ఉంటుందని చెప్పారు. బోర్డు పదవీకాలం రెండు సంవత్సరాలుగా నిర్ణయించామని, బోర్డు ఛైర్మన్, సభ్యులకు ఎలాంటి జీత భత్యాలు ఉండవన్నారు. వైటీడీ బోర్డు కూడా విద్యా సంస్థలను స్థాపించవచ్చు, నిర్వహించవచ్చన్నారు. దీనికి ఆ స్వేచ్ఛ ఉంటుందన్నారు. యాదగిరిగుట్టలో ఆధ్యాత్మిక, వేద విద్యా సంస్థలను స్థాపించవచ్చని కూడా అన్నారు. వైటీడీకి బడ్జెట్ ఆమోదం ప్రభుత్వం ద్వారానే జరుగుతుంది. ఐఏఎస్ అధికారి ఈవోగా ఉంటారు. గతంలో యాదగిరిగుట్టలో భక్తులకు సరైన వసతులు లేవు. ఈ ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి వసతులు కల్పించింది. ఇంకా మెరుగు పరిచేందుకే యాదగిరిగుట్ట పాలక మండలి ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. సమర్థమైన పాలక మండలిని నియమించి యాదగిరిగుట్ట క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. ఏడాదికి రూ.100 కోట్ల ఆదాయం వచ్చే ఆలయాలన్నీ దేవాదాయశాఖ పరిధిలోకి వస్తాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

# హైడ్రా పేరుతో వసూళ్ల దందా

వాటిపై ప్రశ్నించిన వారిని జైలుకు పంపిస్తున్నారని తెలిపారు. రైతుభరోసా రాదు.. రుణమాఫీ కాదు.. పంటలు కొనుగోలు చేయరు.. రూ.500 క్వింటాలు ధాన్యానికి బోనస్ బోగస్ అయింది.. తులం బంగారం ఇయ్యరు.. ఉద్యోగాలు వేయరు.. ఉద్యోగులకు పీఆర్సీ రాదు, డీఏలు ఇవ్వరు అని కేటీఆర్ మండిపడ్డారు. సత్యం వధ.. ధర్మం చెర బట్టిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే దిక్సూచిగా ఎదిగిన తెలంగాణను.. 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధం పాతాళానికి తీసుకెళ్లారు. ఆర్థికశక్తిగా ఎదిగిన తెలంగాణను ఆగం చేసి బీద అరుపులు అరుస్తున్నారు. ఇది పాలన కాదు పీడన.. ఇది సర్కారు కాదు సర్కస్ కంపెనీ అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్ పాలనలో రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. సాగుకు సరిపడా విద్యుత్, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముంచుకొస్తున్న ముప్పును ముందే హెచ్చరించినా.. ఈ తెలివిలేని కాంగ్రెస్ సర్కారు తలకెక్కలేదు అని కేటీఆర్ విమర్శించారు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టొద్దని మొత్తుకున్నా విషం తప్ప విషయం లేని ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. కళ్ల ముందే పచ్చని పంటలు ఎండుతున్నాయని వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రాథమిక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని కేటీఆర్ పేర్కొన్నారు. ఓవైపు రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం రాక అన్నదాత అల్లాడుతున్న సమయంలో గోరి చుట్టు మీద రోకలి పోటులా పంటలు ఎండటంతో రైతు బతుకు ఆగమైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ కక్షగట్టి తెచ్చిన కరువు కాబట్టి రైతులను ఆదుకునే పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా జరుగుతున్న నేపథ్యంలో.. ఎండిన ప్రతి ఎకరానికి వెంటనే రూ.25 వేల నష్ట పరిహారం ప్రకటించి వెంటనే చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తే రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కారు భరతం పడతాం అని కేటీఆర్ హెచ్చరించారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

**కేఆర్ఎంబీకి**

**కృష్ణాప్రాజెక్టుల అప్పగింతపై**

# సుప్రీంలో వాదోపవాదలు

వేసిన రిట్ పిటిషన్లపై 2 వారాల్లో కౌంటర్ వేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇరు ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేసిన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కృష్ణానది ప్రాజెక్టులపై కేంద్రం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండువారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీ-సులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేసిన వారంలోగా రిజాయిండర్ ఫైల్ చేయాలని కోర్టు ఆదేశించింది.

# సభా హక్కులను కాపాడే బాధ్యత స్పీకర్‌దే : హరీశ్

రద్దు చేసుకుందని విమర్శించారు. దీనిపైన స్పీకర్‌కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పామని హరీశ్‌రావు తెలిపారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్‌రావు చిట్‌చాట్ చేశారు. ఈ ప్రభుత్వం హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెస్తున్నారు. టీజీఐఐసీ 10 వేల కోట్లు, హెచ్ఎండీఏ ఆస్తులు కుదబెట్టి 20 వేల కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ 10 వేల కోట్లు, జీహెచ్ఎంసీ ఆస్తులను తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పులు తెచ్చేందుకు సిద్ధమైంది. మొత్తం 50 వేల కోట్లను అప్పు చేస్తుంది. మా ప్రశ్నలపై సమాధానం చెప్పలేక మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది. సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు అని హరీశ్‌రావు తెలిపారు. ఆంధ్ర జలదోపిడీ కారణంగా మహబూబ్ నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయి. రైతు భరోసా వానకాలం వేశారా లేదా అని ప్రశ్న వేస్తే దానిని రద్దు చేశారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయకపోవడం వల్ల తక్కువ ధరకు రైతులు పంటలు అమ్ముకొని నష్టపోయారు. మా హయంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. మేము 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం అన్నారు. కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యాసంగి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదు. వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయి. వీటి పైన మేము ప్రశ్నలు వేస్తే ఈరోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.

# ఇది ప్రజాస్వామ్య దేశం.. పోలీస్ రాజ్యం కారాదు..

ఒక చిన్న కేసులో రెండేళ్లకు పైగా కస్టడీలో ఉన్న నిందితుడికి బెంచ్ బెయిల్ మంజూరుచేసింది. దర్యాప్తు పూర్తయి ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టు, గుజరాత్ హైకోర్టు తిరస్కరించాయి. మేజిస్ట్రేట్లు విచారించగలిగే కేసుల్లో బెయిల్ విషయాలను సుప్రీంకోర్టు ముందుకుతీసుకు రావడం దురదృష్టకరమని అభయ్ ఎస్ ఓకా అసహనం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని గురించి ప్రస్తావించడం ఇదే తొలిసారి కాదు. చిన్నచిన్న నేరాలకు సంబంధించిన కేసుల్లోను బెయిల్ మంజూరుచేయడంలో ట్రయల్ కోర్టులు, హైకోర్టులు మరింత ఉదారవాద వైఖరితో వ్యవహరించాలని సూచించింది.

**పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటింగ్ శాతం**
**వెబ్‌సైట్‌లో ఉంచాలని పిటిషన్..**

# ఈసీ ఓకే..

సంజయ్ కుమార్, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పోల్ ప్యానెల్ తరపున సీనియర్ న్యాయవాది మణీందర్ సింగ్ వాదనలు వినిపించారు. ఈ ఫిర్యాదును చర్చించడానికి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సమావేశమయ్యారని.. పిటిషనర్లు ఆయనను కలిసి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చని ధర్మాసనానికి తెలిపారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించడానికి ఈసీ సిద్ధంగా ఉందన్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించడానికి సిద్ధంగా ఉందన్న ఈసీ వాదనను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం.. 10 రోజుల్లోగా పోల్ ప్యానెల్ ముందు తమ అభిప్రాయాలను తెలియజేయాలని పిటిషనర్లకు సూచించింది. అనంతరం ఈ పిటిషన్ల తదుపరి విచారణను జూలై 28కి వాయిదా వేసింది.

## రాజ్యాంగం, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు లోబడే నడుచుకుంటాం

ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపింది. ఇందుకోసం యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈసీ సాంకేతిక నిపుణుల మధ్య త్వరలోనే చర్చలు ప్రారంభం అవుతాయని ఓ ప్రకటనలో పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు సుఖ్‌బిర్ సింగ్ సందు, వివేక్ జోషీలు మంగళవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేచర్ కార్యదర్శి (న్యాయ మంత్రిత్వశాఖ), ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ కార్యదర్శి, యూఐడీఏఐ సీఈవోతో పాటు ఈసీ సాంకేతిక నిపుణులతో సమావేశమై చర్చించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం.. భారతీయ పౌరులకు మాత్రమే ఓటు హక్కు ఉంటుంది. అయితే, ఆధార్ కేవలం వ్యక్తి గుర్తింపును మాత్రమే నిర్ధారించగలిగే పత్రం. అందువల్ల ఓటర్ల గుర్తింపు కార్డుని ఆధార్‌తో అనుసంధానించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం–1950లోని సెక్షన్లు 23(4), 23(5), 23(6) నిబంధనలు, 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా చేయాలని ఈ భేటీలో నిర్ణయించారు.

# మళ్లీ దద్దరిల్లిన గాజా



భయానక పరిస్థితులు నెలకొన్నాయని, పిల్లల ఐసీయూలు నిండిపోయాయని క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వైద్యులు చెబుతున్నారు. రఫాలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది ప్రాణాలు కోల్పోగా.. ఇందులో 12 మంది మహిళలు, చిన్నారులే ఉన్నట్లు యూరోపియన్ ఆసుపత్రి వెల్లడించింది. అటు ఖాన్ యూనిస్‌లోనూ క్షతగాత్రులతో అనేక అంబులెన్సులు ఆసుపత్రులకు క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది. గాజాలో ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో ఇప్పటివరకు 48వేల మంది పాలస్తీనీయన్లు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో సగం మంది మహిళలు, చిన్నారులే ఉన్నట్లు గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. అయితే, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో గతంలో దాదాపు 90శాతం మంది పాలస్తీనీయన్లు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లగా.. ఇటీవల కాల్పుల విరమణతో అనేక మంది తిరిగి తమ స్వస్థలాలకు వచ్చారు. ఈ క్రమంలోనే నెతన్యాహు సేనలు భీకర దాడులు మొదలుపెట్టడంతో వారిలో మళ్లీ భయాందోళనలు నెలకొన్నాయి.

## దాడుల గురించి ఇజ్రాయెల్ మాకు ముందే చెప్పింది

**గాజా దాడులపై వైట్‌హౌస్ ప్రకటన**

**న్యూయార్క్(జనంసాక్షి):**ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. గాజాపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించడంతో కనీసం 200 మంది వరకు మృతి చెందారని తెలుస్తోంది. అయితే ఈ భీకర దాడులకు ముందు నెతన్యాహు ప్రభుత్వం అమెరికా ప్రభుత్వాన్ని సంప్రదించింది. ఈ విషయాన్ని తాజాగా యూఎస్ అధ్యక్ష భవనం వైట్‌హౌస్ వెల్లడించింది."దాడుల గురించి ట్రంప్ యంత్రాంగాన్ని, వైట్‌హౌస్‌ను ఇజ్రాయెల్ సంప్రదించింది. ఇజ్రాయెల్‌తో పాటు అమెరికాను భయభ్రాంతులకు గురిచేయాలని చూసే హమాస్, హూతీలు, ఇరాన్ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇప్పటికే ఇదే విషయాన్ని ట్రంప్ స్పష్టం చేశారు" అని వైట్‌హౌస్ మీడియా కార్యదర్శి కరోలిన్ లివిట్ వెల్లడించారు. ఓవైపు ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపుపై చర్చలకు సిద్ధమవుతుండగా.. గాజాపై టెల్‌అవీవ్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఏకపక్షంగా ఉల్లంఘించిందని, బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని ఈ ఘటనపై హమాస్ ఆగ్రహం వ్యక్తంచేసింది.కొద్దిరోజుల క్రితం హమాస్‌కు ట్రంప్ హెచ్చరిక జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆ సంస్థ చెరలో ఉన్న మిగిలిన బందీలను విడుదల చేయకుంటే గాజాను మరింత నాశనం చేస్తానని బెదిరించారు. "మీ వద్ద బందీలుగా ఉన్న వారందరినీ వెంటనే విడుదల చేయాలి. మరణించిన వారి మృతదేహాలను తిరిగివ్వాలి. లేకుంటే తగిన ఫలితాన్ని అనుభవిస్తారు. అందుకు ఇజ్రాయెల్‌కు కావాల్సిన ప్రతిదాన్ని పంపుతాను. నేను చెప్పినట్లు చేయకపోతే హమాస్‌కు చెందిన ఒక్క వ్యక్తి కూడా సురక్షితంగా ఉండడు. మీ చెరలో బందీలుగా ఉండి ఇటీవల విడుదలైన వారిని నేను కలిశాను. ఇదే మీకు చివరి హెచ్చరిక. గాజా ప్రజల కోసం అందమైన భవిష్యత్తు వేచి చూస్తోంది. మీరు ఆ ప్రాంతాన్ని విడిచిపెట్టండి" అని ట్రంప్ హెచ్చరించారు.అయితే ఆ హెచ్చరికలను హమాస్ పట్టించుకోలేదు. కాల్పుల విరమణ ఒప్పందం నుంచి ట్రంప్, నెతన్యాహు వెనక్కి తగ్గేందుకు ప్రయత్నిస్తు న్నారని ఆరోపించింది. రెండవ దశపై చర్చలు జరపాలని డిమాండ్ చేసింది. తాము విడుదల చేస్తోన్న బందీలకు బదులుగా ఎక్కువ సంఖ్యలో పాలస్తీనా ఖైదీలను విడుదల చేయాలంది. ఈ నేపథ్యంలో తాజా దాడులు చోటుచేసుకున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపునకు హమాస్ అంగీకరించని కారణంగానే దాడులకు ఆదేశించినట్లు నెతన్యాహు తెలిపారు.

# ఉపాధిహామీని నీరుగారుస్తున్నారు

అని తెలిపారు. బడ్జెట్ కేటాయింపుల్లో రూ. 86,000 కోట్లు స్తబ్దుగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పథకం బహుళ సవాళ్లను ఎదుర్కొంటోందని చెప్పారు. వేతన చెల్లింపుల్లో నిరంతరం జాప్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అలాగే ప్రస్తుతం చెల్లిస్తున్న నగదు కూడా సరిపోదని.. దాన్ని రూ.400 కనీస వేతనంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సకాలంలో వేతనం ఇవ్వకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని సభ దృష్టికి సోనియా తీసుకొచ్చారు. ఇక పథకాన్ని మరింత విస్తరించడానికి తగినంతగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని కేంద్రాన్ని కోరారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు

ఆయనపై ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు ఎల్బీనగర్ పోలీసులు. క్రైమ్ నంబర్ 254/2025, ఎస్సీ/ఎస్టీ యాక్ట్ 1989 కింద కేసు నమోదు చేశారు. కాగా, ఈ వివాదం ప్రోటోకాల్ దగ్గర మొదలైంది. మార్చి 12న మన్సూరాబాద్ డివిజన్‌లో సుధీర్ రెడ్డి పలు డెవలప్‌మెంట్ వర్క్స్‌కు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులకు మన్సూరాబాద్ బీజేపీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తిరిగి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే చేసిన అనంతరం అవే పనులకు మళ్లీ కార్పొరేటర్ శంకుస్థాపన చేయడంపై బీఆర్ఎస్ కార్యకర్తలు సీరియస్ అయ్యారు. ఆ పనులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత అదే డివిజన్‌లో మరోచోట ఇలాగే శంకుస్థాపన చేసేందుకు ప్రయత్నించగా.. బీఆర్ఎస్ నేత జక్కిడి రఘువీర్ రెడ్డి నిరసన తెలిపారు. వాళ్లను అరెస్ట్ చేసిన పోలీసులు.. అబ్దుల్లాపూర్ మెట్ పీఎస్‌కు తరలించారు.

**మేడిగడ్డపై డ్రోన్ ఎగరవేత కేసు**

# తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు

**హైదరాబాద్(జనంసాక్షి):**కేటీఆర్ హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజీపై అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారంటూ కేటీఆర్‌పై మహాదేవ్‌పూర్ పీఎస్‌లో కేసు నమోదైంది. తనపై నమోదైన ఈ కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతమని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. బ్యారేజీపై డ్రోన్ ఎగురవేయడం వల్ల మేడిగడ్డ బ్యారేజీ భద్రతకే ప్రమాదం ఏర్పడుతుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెప్పారు.మేడిగడ్డ బ్యారేజీని నిషిద్ధ ప్రాంతంగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే నోటిఫై చేసిందని కేటీఆర్ తరఫు న్యాయవాది అన్నారు. నిషిద్ధ ప్రాంతంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నోటిఫికేషన్ వెలువడలేదని న్యాయవాది తెలిపారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ప్రకారం కేవలం జరిమానాతో సరిపెట్టవచ్చని కేటీఆర్ న్యాయవాది చెప్పారు. రాజకీయ కక్ష్యల కారణంగానే పోలీసులు మరోసారి సెక్షన్లను మార్చారని కేటీఆర్ న్యాయవాది వివరించారు. పోలీసులు మార్చిన సెక్షన్లు ఈ కేసుకు సరిపోవని కేటీఆర్ న్యాయవాది చెప్పారు. సాక్షియులు ఇచ్చిన వాంగ్మూలాలన్నీ ఒకే విధంగా ఉన్నాయని కేటీఆర్ న్యాయవాది తెలిపారు. అయితే హైకోర్టు ఈ తీర్పును రిజర్వు చేసింది.

# బాలికను అపహరించి వ్యభిచార రొంపిలోకే దింపేయత్నం

- ముఠాను అరెస్టు చేసిన పోలీసులు



వరంగల్ ప్రతినిధి, మార్చి 18(జనంసాక్షి) : వరంగల్ నగరంలోని ఓ మైనర్ బాలికను అపహరించి అత్యాచారానికి పాల్పడిన అనంతరం వ్యభిచారం చేయించేందుకు యత్నిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠా అరెస్టు చేసి. ఇందులో ఒక మైనర్ బాలికతో సహా ఒక మహిళ, నలుగురు వ్యక్తులను మీల్స్‌కాలనీ పోలీసులు అరెస్టు చేసారు. మంగళవారం సిపి సన్ ప్రీత్ సింగ్, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా ఏసిపి నందిరాం నాయక్ తెలిపిన వివరాల ప్రకారం అరెస్ట్ సభ్యుల నుండి పోలీసులు ఒక కిలో ఎనిమిది వందల గ్రాముల గంజాయితో పాటు ఒక కారు, 75వేల రూపాయల నగదు, నాలుగు సెల్ ఫోన్లతో పాటు ప్రధాన నిందితురాలి ఇంటి వద్ద భారీ స్థాయిలో కండోమ్ ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి. ముస్కు లత, ల్యాదేళ్ళ గ్రామం, దామెర మండలం, వరంగల్ జిల్లా, మైనర్ బాలిక, . వరంగల్ శంభుని పేటకు చెందిన అబ్దుల్ అఫ్నాన్, షేక్‌సైలాని బాబా, మహ్మద్ అల్తాఫ్, మీర్జా ఫైజ్ బేగ్ ఆలియాస్ వదూద్ లను పోలీసులు అరెస్టు చేసారు. ఈ నెల 11వ తేదిన మైనర్ బాలిక కనిపించడం లేదని వచ్చిన ఫిర్యాదుపై మీల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి సదరు బాలికను ములుగు క్రాస్ రోడ్డు వద్ద గుర్తించి బాలికనకు పోలీసుల సంరక్షణలో తీసుకొని విచారించగా తనను కొంత మంది వ్యక్తులు అపహరించి, గంజాయి తాగించిన అనంతరం అత్యాచారానికి పాల్పడినట్లుగా సదరు బాలిక పోలీసులకు వెల్లడించడంతో అప్రమత్తమైన పోలీసులు పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు సెంట్రల్ డిసిపి షేక్ సలీమా పర్యవేక్షణలో వరంగల్ ఏసిపి అధ్వర్యంలో మూడు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసిన నిందితులను పట్టుకొని విచారించగా ఈ వ్యవహరంలో ప్రధాన నిందితురాల్కెన ముస్కు లత, ల్యాదేళ్ళ గ్రామంలో వ్యభిచార వృత్తిని కొనసాగిస్తూ, తల్లిదండ్రులు మరణించడంతో మరో మైనర్ నిందితురాలికి తన ఇంటిలోనే ఆశ్రయం కల్పించింది. ప్రధాన నిందితురాలు వ్యభిచార వృత్తి కొనసాగిస్తుండంతో తన వృత్తిలో అవసరమైన కొత్త మహిళలు లేదా బాలికలను తీసుకొచ్చి ఈ వ్యభిచారం నిర్వహించడం ద్వారా పెద్ద మొత్తం డబ్బు వస్తాయని దానిలో నీకు కొంత డబ్బు ఇస్తానని మైనర్ నిందితురాలకు తెలపడంతో, దీనికి సిద్దపడిన మైనర్ నిందితురాలు తన స్నేహితరాలితో పరిచయమై బాధిత బాలికను లక్ష్యంగా చేసుకొని నిందితురాలు ఇన్‌స్టాగ్రాం ద్వారా బాధిత బాలికతో పరిచయం పెంచుకోవడమే కాకుండా బాలిక స్కూల్ వెళ్లే సమయంలో నిందితురాలు బాధిత బాలికను కలవడంతోపాటు కొన్ని మైనర్ నిందితురాలి ప్రియుడైన నిందితుడు అబ్దుల్ అఫ్నాన్‌తో కలిసి బాలికను తీసుకవెళ్లి మద్యం, గంజాయిని త్రాగటం అలవాటు చేసారు. నిందితురాలిపై మరింత నమ్మకం కలిగేందుకు బాలికకు షాపింగ్ మాల్స్‌కు తీసుకవెళ్ళి బట్టలను ఇప్పించడంతో వీరిపై నమ్మకం కలగడంతో సదరు బాధిత బాలిక వీరిని నమ్మి ఈ నెల 11వ తేదిన మైనర్ బాలికను నిందితురాలు తన ప్రియుడుతో మరో ఇద్దరు నిందితుల్కెన షేక్‌సైలాని బాబా, మహ్మద్ అల్తాఫ్‌లతో కలిసి కారులో బయలుదేరి గంజాయి విక్రయాలు చేసే మీర్జా ఫైజ్ బేగ్ వద్ద గంజాయిని కొనుగోలు చేసి నర్సంపేట శివారు ప్రాంతంలో నిందితుల్లో ఒకడ్కెన షేక్‌సైలాని బాబాకు చెందిన ఓ పురాతన ఇంటిలో బాధిత బాలికను తీసుకవెళ్లి గంజాయి తాగించి షేక్ సైలాని బాబా బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం బాలికను నువ్వు రేపటి నుండి మేము చెప్పినట్లుగా వినాలి లేకుంటే నువ్వు గంజాయి తాగుతుండగా, అత్యాచారం చేసేది సెల్‌ఫోన్లో చిత్రీకరించామని (వాస్తవంగా వీడియా తీయలేదు).ఈ వీడియోను బయట పెడటామని బెదిరించి సదరు మైనర్ బాలికను ములుగు క్రాస్ రోడ్డు వదిలి అక్కడి నుండి పారిపోయారని నిందితులు పోలీసుల ఎదుట అంగీకరించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా,వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మీల్స్ కాలనీ ఇన్స్‌స్పెక్టర్ వెంకటరత్నం,ఎస్.ఐలు శ్రీకాంత్, సురేష్‌లతో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# రంగారెడ్డి జిల్లాలో రైతుల అరిగోసలు

- కలెక్టరేట్‌కు కాళ్లు అరిగేలా తిరిగిన పరిష్కారం కానీ సమస్యలు
- ఏండ్లుగా పరిష్కారం కానీ భూసమస్య
- ప్రజావాణిలో పోలీసుల అత్యుత్సాహం
- మా బాధలు వినడం లేదు పట్టించుకోవడం లేదంటూ బాధితుల ఆవేదన
- ప్రజా ప్రతినిదుల రెఫరెన్స్ ఉన్న పక్కకు నెట్టేస్తున్న వైనం



రంగారెడ్డి/ షాద్‌నగర్ (జనంసాక్షి) : రంగారెడ్డి జిల్లాలో భూ సమస్యలతో రైతులు హరిగోసలు పడుతున్నారు అసలే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రామాలకు సుమారు వందల కిలోమీటర్ల దూరంగా ఎక్కడో అడవిలో ఏర్పాటు చేశారని గత ప్రభుత్వంపై ఎన్నో విమర్శలు వచ్చాయి ఒక రైతు తన భూ సమస్యతో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయనికి వెళ్లాలంటే వెళ్లలేని దుస్థితి నెలకొంది ఎలాగో అరిగోసలు పడుతూ కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లిన ఆ రైతుకు అక్కడ నిరాషనే ఎదురవుతుంది ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో గంటల తరబడి నిలబడిన రైతులకు భూ సమస్యలు పరిష్కారం కావడం లేదనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి అదనపు కలెక్టర్ల సీసీ లు పోలీసులతో రైతులను బాధితులను పక్కకు నెట్టించేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మా బాధలు వినడం లేదు పట్టించుకోవడం లేదంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు న్యాయంగా ఉన్న భూ సమస్యను రంగారెడ్డి జిల్లాలో ఉన్న వివిధ ప్రజాప్రతినిధులు రెఫరెన్స్ అని రాసి పంపించిన ఆ రెఫరెన్స్ ను పక్కకు పెట్టి రైతులను పోలీసులతో పక్కకు నెట్టించేస్తున్నారనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదర్ గూడెం మండలం కాసులాబాదు గ్రామానికి చెందిన రామచంద్రం మల్లయ్య కు సంబంధించిన 27 గుంటల చొప్పున భూమి సీలింగ్ గా పడింది ధరణి అందుబాటులోకి వచ్చిన తర్వాత సర్వేనెంబర్ 84/అ టు 385 /ఆ3 లోని పట్టా భూమిని అధికారులు సీలింగ్ భూమిగా వెబ్ సైట్లలో నమోదు చేశారు తప్పు చేసినప్పటికీ 2022 మే 28 ధరణి వెబ్ సైట్లలో దరఖాస్తు చేసుకున్నారు ఈ ల్యాండ్ స్టేటస్ ను సవరించాల్సిన అధికారులు మూడేళ్లుగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు మా చెల్లి పెళ్లికి భూమి విక్రయిద్దాం అంటే ధరణి దరఖాస్తు రిజెక్ట్ గాని అప్రూవల్ గాని కాకపోవడంతో కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నట్లు బాధితులు తెలిపారు ఇక కొందుర్గు మండలం ఆగిరాల గ్రామ పరిధిలోని రెవెన్యూ సర్వేనెంబర్ 307 లో ఎకరం వ్యవసాయ సాగుభూమి ఉంది ఈ భూమి పట్టాగా కాకుండా ఇండ్లు అని తప్పుగా పడింది ధరణి వెబ్ సైట్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి ఇలాగే పడింది అందుకు సంబంధించిన పహానీలు పాసుపుస్తకాలు అన్ని ధ్రువీకరణ పత్రలకు ధరణిలో దరఖాస్తు చేసుకున్నారు ఏడు నెలల నుంచి కాలయాపన చేస్తూ అధికారులు ముప్పు తిప్పలు పెడుతున్నారని ముస్తప్ప ఖాన్ తెలిపారు రైతు ఇప్పటికే అనేకమార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఒకరోజు అదనపు కలెక్టర్ మధ్యాహ్నం ఒకటి గంటకు తన గది దగ్గర నిలబడితే రాత్రి 8 గంటల వరకు కలుస్తానని చెప్పి నీకు చెప్తే అర్థం కాదా అని రైతుపైనే సీరియస్ అయినట్లు రైతు ముస్తఫా తెలిపారు ఇక ఇప్పటికే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పదివేలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి నెలలుగా ఏళ్లుగా అధికారుల వద్ద ఫైళ్ళు పెట్టుకొని పరిష్కరించకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని ప్రచారం జరుగుతుంది గత ప్రభుత్వంలో ఏదో ఒకటి సాకు చెప్పి తప్పించుకున్నారని దుష్ప్రచారం ఉంది ఇప్పుడు కూడా అదే పద్ధతి అధికారులు పాటిస్తున్నారని కలెక్టర్‌కు అన్ని ఆప్షన్ల బాధ్యతను అప్పగించడంతో పని భారం పడుతుందని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆప్షన్లను తీసుకొచ్చి అంశాల వారీగా విభజించారు అయినప్పటికీ ఆర్డీఓ తాహాశీల్దార్ స్థాయిలో పనులకు పరిష్కారం దొరుకుతున్నప్పటికీ అదనపు కలెక్టర్ వద్ద కుప్పలు కుప్పలుగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి ఏదో ఒక సమస్య ఉందని అధికారులు సమాధానం చెప్పి తప్పించుకుంటున్నారు సామాన్యుడి సమస్యలు పట్టించుకునే అధికారులు కనిపించడం లేదని స్పష్టంగా కనిపిస్తున్నది కలెక్టర్ అందరిని కలవడం బాధితుల బాధలు వినడానికి సమయం ఉండకపోవచ్చు అదేవిధంగా అదనపు కలెక్టర్ ను కలిసి బాధితులు బాధ చెప్పుకోవడానికి సమయం ఇవ్వడం లేదనే ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి సమస్యలను సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడితే క్షేత్రస్థాయిలోని అధికారుల మాటలతో ఏకీభవించి అదే సమాధానం చెబుతూ వెనుతిరిగి పంపిస్తున్నారు కొంతమంది జిల్లా అధికారులు అక్రమాలకు పాల్పడే సిబ్బందిని కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తుంది దీంతో ఉన్నతస్థాయి అధికారులు జిల్లా అధికారుల మాటలకు సంతృప్తి చెంది వదిలేస్తున్నారు రెవెన్యూ శాఖ అధికారులు మండల స్థాయిలో కొంతమంది అధికారులు సరైన సమాధానం చెప్పకపోవడం రిపోర్టు పంచనామా చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి..

# జోగులాంబ ఆలయ అభివృద్ధిపై సమీక్ష

- చిన్నారెడ్డి, అజయ్ కల్లం భేటీ

హైదరాబాద్, మార్చి 18 (జనంసాక్షి) : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రఖ్యాత జోగులాంబ ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ అజయ్ కల్లం సమీక్ష నిర్వహించారు. మంగళవారం ప్రజా భవన్ లో జరిగిన ఈ భేటీలో జోగులాంబ ఆలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన ప్రణాళికపై చిన్నారెడ్డి, అజయ్ కల్లం చర్చించారు. కొన్నేళ్ల క్రితం ఎండోమెంట్స్ కమిషనర్ గా విధులు నిర్వహించిన సందర్భంగా అజయ్ కల్లం జోగులాంబ ఆలయాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చి అభివృద్ధి పనులు చేపట్టారు. జోగులాంబ ఆలయ అభివృద్ధిలో ఉన్న అనుభవాన్ని అజయ్ కల్లం పంచుకున్నారు. జోగులాంబ ఆలయ అభివృద్ధి కోసం దేవాధాయ, ధర్మాధాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ సహా ఆలయ కమిటీతో ఇప్పటికే రెండు సార్లు



సమీక్షా సమావేశాన్ని నిర్భహించినట్లు చిన్నారెడ్డి తెలిపారు. వచ్చే 20 వ తేదీన మరోమారు సమావేశాన్ని నిర్వహించి జోగులాంబ ఆలయ అభివృద్ధి పనులపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు చిన్నారెడ్డి వివరించారు. సత్వరమే చేపట్టాల్సిన పనుల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని చిన్నారెడ్డి పేర్కొన్నారు. తక్షణ పనులలో భాగంగా ఆలయ ప్రాంగణంలో లైటింగ్, పార్కింగ్, ఆలయ చరిత్రతో ప్రచార బోర్డులు పెట్టాలని, అందుకు బస్సు స్టాండ్స్, రైల్వే స్టేషన్స్, ముఖ్య ప్రదేశాలను ఎంపిక చేయాలని కమిటీకి ఆదేశించినట్లు చిన్నారెడ్డి తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా బోటింగ్, టూరిజం అభివృద్ధి, అతిథి గృహాల నిర్మాణాలు, ఎవెన్యూ ప్లాంటేషన్, ఆర్చిల ఏర్పాటు వంటి పనులు చేపట్టనున్నట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ భేటీలో వ్యవసాయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రాఘవ రెడ్డి, రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీడ్స్ గ్రోవర్స్ సంఘం అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీలో విధించిన ఆంక్షలు ఎత్తివేయాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

హైదరాబాద్, మార్చి 18 (జనంసాక్షి) : ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలను నిషేధిస్తూ వైస్‌ఛాన్సలర్ జారీ చేసిన సర్క్యులర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలని విద్యార్థులు చేస్తున్న ఆందోళనలకు మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ దేశంలోనే ప్రతిష్టాత్మకమైందిగా పేరుతెచ్చుకుందని, అనేక ఉద్యమాలకు నిలయంగా ఉందని, అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల్లో అన్యాయం జరిగిందన్న అంశాలపై నిరసనలు తెలిపి ప్రజలను చైతన్యం చేసే కేంద్రంగా వున్న చరిత్ర కల్గిన యూనివర్సిటీగా ఉందని తెలిపారు. నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, విద్యార్థుల వాక్ స్వాతంత్ర్యాన్ని, స్వేచ్ఛను హరించే విధంగా వున్న ఈ అప్రజాస్వామిక సర్క్యులర్‌ను తక్షణమే ఉపసంహరించాలని, యూనివర్సిటీలో ప్రశాంత వాతావరణాన్ని కల్పించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.

## తాగునీటి సరఫరాలో సంక్షోభం లేదు

**శాసనమండలిలో మంత్రి సీతక్క వెల్లడి**

హైదరాబాద్, మార్చి18 (జనంసాక్షి) : ప్రస్తుతం తాగునీటి సరఫరాలో ఎలాంటి సంక్షోభం లేదని మంత్రి సీతక్క తెలిపారు. నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడితే ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. మంగళవారం శాసన మండలిలో ఆమె మాట్లాడారు. భూగర్భ జలవనరులను కూడా సిద్ధంగా ఉంచామని, నీటి సరఫరాను అనునిత్యం పరిశీలిస్తున్నామని, నీటి సమస్యలపై ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ కూడా ఏర్పాటు- చేశామని వివరించారు. వేసవిలో నిరంతరం తాగునీటి కోసం రిజర్వాయర్ల నుంచి నీటిని సరఫరా చేస్తామని, నీటి సరఫరా అవసరాలకు 2024 జనవరి నుంచి ఇప్పటివరకు రూ.298 కోట్లు- మంజూరు చేశామన్నారు. 34 భారీ తాగునీటి సరఫరా పథకాల కోసం రూ.745 కోట్లు- కేటాయించామని, గ్రామాల్లో నీటి అవసరాల కోసం రూ.175 కోట్లతో ప్రతిపాదనలు పంపామని సీతక్క ప్రకటించారు.

# నాకు ఎవరి సలహాలు అవసరం లేదు

- నేను సీనియర్‌ని.. నాకు ఎలా మాట్లాడాలో తెలుసు : దానం నాగేందర్

హైదరాబాద్, మార్చి18 (జనంసాక్షి) : తాను సీనియర్ ఎమ్మెల్యేని, తనకి ఏం మాట్లాడాలో తెలుసని అన్నారు. ఏం మాట్లాడాలో తనకి ఎవరు చెప్పాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. అనేక సందర్భాల్లో క్యాంపు ఆఫీస్‌కు స్థలం కావాలని విజ్ఞప్తి చేశానని.. తన విజ్ఞప్తి పక్కన పెట్టి వేరే వేరే ఆఫీస్‌కు శంకుస్థాపన చేశారని అన్నారు. అందుకే శిలాఫలకం కూలగొట్టినట్లు తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కాలనీలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. దీనిపై జీహెచ్ఎంసీ అధికారులు కానీ పోలీస్ అధికారులు కానీ పట్టించుకోవటం లేదని అన్నారు. సోషల్ మీడియాకు భయపడి వెంటనే రెస్పాండ్ అయ్యే అధికారులు ఎమ్మెల్యే ఫిర్యాదుకు స్పందించటం లేదని సభలో ఎమ్మెల్యే పేర్కొన్నారు. 'నాకు సంబంధించి.. నా క్యాంప్ ఆఫీసు గురించి గత పదిహేను నెలల నుంచి విజ్ఞప్తి చేస్తున్నాను. మేము అడిగిన క్యాంప్ ఆఫీసు గురించి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వద్ద సమాచారం లేదని తెలిపారు. ఇది ఆశ్చర్యకరమే. మా నియోజకవర్గం రోడ్ నెంబర్ 10లో ఈద్గా గ్రౌండ్ ఉందని.. ఆ గ్రౌండ్ ఒక సబ్‌స్టేషన్ గురించి ల్యాండ్ అలాట్‌మెంట్ ఇచ్చారని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు రంజాన్ నడుస్తోంది. ఈద్గా గ్రౌండ్‌లో నాకు క్యాంప్ ఆఫీసుకు స్థలం ఇవ్వమంటే ఐడెంటిఫై చేయలేకపోయారు. సబ్ స్టేషన్‌కు నా ప్రమేయం లేకుండానే శంకుస్థాపన చేశారన్నారు. నా రెగ్యులర్ స్టైల్‌లో శిలాఫలకాన్ని పలగొట్టాను' అని అన్నారు. 'నేను మంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాన చేసి ఈడబ్ల్యూఎస్ కాలనీ కట్టించానని, కానీ ఆ కాలనీలో ఓ వ్యక్తి.. కొందరికి డబ్బులు ఇచ్చి అక్కడి ఇళ్లను లాక్కున్నాడన్నారు. దాదాపు ఆరు ఫ్లోర్లతో ఇళ్లు కట్టాడని.. ఈ విషయంపై జోనల్ కమిషన్‌కు ఫిర్యాదు చేశాను. ఎమ్మార్వో, తహాశీల్దార్, డీసీకి విషయాన్ని తెలియజేశాను. అయినప్పటికీ యాక్షన్ తీసుకోలేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చాను.. ఇది నా బాధ్యత' అని దానం నాగేందర్ వెల్లడించారు.

# మంత్రి పదవి రేసులో నేనున్నా

- ఎమ్మెల్యే బాలు నాయక్

హైదరాబాద్, మార్చి18 (జనంసాక్షి) : మంత్రి పదవిపై దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ నోరు విప్పారు. తాను కూడా మంత్రి పదవికి పోటీలో ఉన్నానని బాలు నాయక్ పేర్కొన్నారు. అసెంబ్లీ లాబీలో బాలు నాయక్ మీడియాతో చిట్ చాట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఇప్పటి వరకు తమ సామాజిక వర్గానికి చోటు లభించలేదని తెలిపారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా కేబినెట్‌లో మా వాళ్లు లేరు అనే అసంతృప్తితో తమ సామాజికవర్గం వారు ఉన్నారన్నారు. కేసీఆర్ హయంలో మా సామాజిక వర్గానికి కేబినెట్‌లో స్థానం లభించిందని అన్నారు. తమ సామాజిక వర్గానికి కేసీఆర్ ఎక్కడా అన్యాయం చేయలేదు.. అయినా కాంగ్రెస్ పార్టీకి లంబాడీలు ఓట్లు వేశారని బాలు నాయక్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇప్పటి వరకు లంబాడీలకు మంత్రి పదవి దక్కలేదన్నారు. అధిష్టానం, సీఎం రేవంత్ మంత్రి పదవి విషయంలో సానుకూలంగా ఉన్నారని,మా సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. మైదాన ప్రాంతాలకు చెందిన ఏ గిరిజన నాయకుడికీ మంత్రి పదవి దక్కలేదని బాలు నాయక్ తెలిపారు.

## హబీబ్‌నగర్ కానిస్టేబుల్ కిరణ్ గౌడ్‌పై కేసు

హైదరాబాద్, మార్చి18 (జనంసాక్షి) : నిజ జీవితంలో ఓ కానిస్టేబుల్ బెట్టింగ్ యాప్స్ కారణంగా ఇబ్బందుల్లో పడ్డాడు. ఇప్పుడు ఉద్యోగం కూడా పోయే పరిస్థితి వచ్చింది. హబీబ్‌నగర్ పీఎస్‌లో పనిచేస్తున్న కిరణ్ గౌడ్ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేశాడు. అది కూడా యూనిఫామ్ వేసుకుని మరీ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేశాడు. అంతటితో ఆగకుండా టెలిగ్రామ్ ఛానల్‌లో బెట్టింగ్ యాప్స్ టిప్స్ కూడా చెప్పటం మొదలెట్టాడు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసింది. కిరణ్ గౌడ్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.తెలంగాణ పోలీసు శాఖ బెట్టింగ్ యాప్స్‌పై ఉక్కుపాదం మోపుతోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన సోషల్ మీడియా ఇన్స్‌ఫ్యూఎన్సర్లపై కేసులు నమోదు చేస్తోంది. తాజాగా 11 మంది ఫేమస్ సెలెబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి. హర్షసాయి, యాంకర్ శ్యామల, విష్ణుప్రియ, సుప్రీత,హర్ష సాయి, రీతూ చౌదరి, టేస్టీ తేజలపై పోలీసు కేసు నమోదైంది. వీరందరిపై ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారో తెలియరావాల్సి ఉంది. బెట్టింగ్ యాప్స్ విషయంలో సజ్జనార్ చాలా సీరియస్‌గా ఉన్నారు. ట్విటర్ ద్వారా అందరి గుట్టు- బయటపెడుతూ ఉన్నారు. కొద్ది రోజుల క్రితం హర్షసాయికి సంబంధించిన ఓ వీడియోను తన అకౌంట్లో పెట్టారు. హర్షసాయిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

# కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు అన్యాయం

- నాటి నుంచి నేటి వరకు మారని కాంగ్రెస్ తీరు
- బీసీ బిల్లుపై కాంగ్రెస్ పార్టీని ఎండగంటిన ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్,మార్చి18(ఆర్ఎన్ఎ): బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ఎమ్మెల్సీ కవిత ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే బీసీలకు ఈ దేశంలో అన్యాయం జరిగిందని ఆమె మండిపడ్డారు. కాలేల్కర్ కమిటీ నివేదికను పక్కన పడేసింది కాంగ్రెస్ పార్టీ, మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ అని కవిత గుర్తు చేశారు. బీపీ మండల్ కమిషన్ నివేదికను ఇందిరాగాంధీ 10 ఏళ్ల పాటు అమలు చేయలేదన్నారు.. వి.పి సింగ్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1990లో అమలు చేశారని తెలిపారు. అప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడు బీసీల గురించి ఆలోచన చేయలేదని పేర్కొన్నారు. పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా ప్రసంగం చేశారని గుర్తుచేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛిన్నం అవుతుందని రాజీవ్ గాంధీ వాదించారని తెలిపారు. రూ. 4300 కోట్లతో 2011లో అప్పటి యూపీఏ ప్రభుత్వం చేయించింది కానీ ఆ నివేదికను ఇప్పటివరకు బయట పెట్టలేదని ప్రశ్నించారు. ఆ నివేదిక గురించి రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఎందుకు మాట్లాడలేదు? అని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. 'బీసీ వర్గీకరణ కోసం మోదీ ప్రభుత్వం వేసిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదు..? బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అసలు ఈ 42 శాతం అన్న లెక్కకు కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాతిపదికన వచ్చిందో సమాధానం చెప్పాలి. ఏ కారణం చేత 42 శాతమని నిర్ణయానికి వచ్చారు ఎందుకు చెప్పడం లేదు..? అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల పాటు కాలయాపన చేసి తమ పోరాటాలతో ప్రభుత్వం డెడికేటెడ్ కమిషనన్‌ను నియమించింది. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేయడం లేదు..? నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలి అని కవిత డిమాండ్ చేశారు. కులాల వారీగా, గ్రామాల వారిగా బీసీ జనాభాను ప్రభుత్వం ఎందుకు ప్రకటించడం లేదు..? బీసీ లెక్కలు తప్పు చెప్పడం వల్ల భవిష్యత్తు తరాలకు ఇబ్బంది అవుతుంది. మనంతల మనమే 50 శాతం జనాభాను అవకాశాలకు ఇన్ని సంవత్సరాల పాటు దూరం పెట్టడం బాధాకరం. బిసి, ఎస్సీ, ఎస్టి, మహిళలకు అవకాశాలు దక్కితేనే సంపూర్ణ స్వరాజ్యం సాధ్యమవుతుంది. ఎంతోమంది పోరాట వీరులు, త్యాగధనులు ఉన్నటువంటి బీసీ వర్గాలకు అందాల్సిన అవకాశాలు ఇంకా అందలేదు. ఉద్యోగ అవకాశాల్లో జాతీయస్థాయిలో 27 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఇప్పటికీ కూడా 23 శాతం ఎప్పుడు భర్తీ కాలేదు. యూపీఎస్సీలో 27 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఉన్నా కూడా ఎప్పుడూ 8 శాతం అవకాశాలు కూడా దక్కలేదు. బీసీ వర్గాలు ఆర్థిక అసమానతలు కూడా ఎదుర్కొంటున్నారు. దేశంలో 50 శాతం జనాభా ఉన్న బీసీల వద్ద కేవలం 15 శాతం మాత్రమే సంపద ఉంది ఈ అసమానతలను సరి చేయాల్సిన అవసరం ఉంది' అని కవిత అన్నారు. భిన్న వృత్తుల సమూహారమైన బీసీ వర్గాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలి. కుల వృత్తుల వారు సంప్రదాయ ఆదాయ వనరులను కోల్పోయారన్నారు. అయినప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఆర్థిక సాధికారత కల్పించడానికి కృషి చేయకపోవడం బాధాకరమని తెలిపారు. బీసీలకు, మహిళలకు రాజ్యాంగ రక్షణ లేకపోవడం వల్ల విస్మరణకు గురవుతున్నారు. ఆర్థిక స్వతంత్రం, అధికారం, ఆత్మగౌరవం కోసం బీసీలంతా పోరాటం చేస్తున్నారన్నారు. అనేక బీసీ కులాలు దుర్భరమైన పరిస్థితులు అనుభవిస్తుండడం ఆందోళనకరమని అన్నారు. సంచార జాతుల వారి పిల్లలకు విద్య విషయంలో ఎంతో ఆవేదన కలుగుతుందని కవిత అన్నారు.

## హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు కోటి జరిమానా

హైదరాబాద్, మార్చి18 (జనంసాక్షి) : తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సంచలన తీర్పు వెల్లడించారు. హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధిస్తూ సంచలన తీర్పునిచ్చారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన కేసు ఒకటి హైకోర్టు వద్ద పెండింగ్‌లో ఉంది. అయితే ఆ విషయాన్ని దాచిన పిటిషనర్ మరో బెంచ్ వద్ద కొత్త పిటిషన్ వేసి ఆర్డర్ తీసుకున్నాడు. ఈ విషయం ధర్మాసనం దృష్టికి రావడంతో జస్టిస్ నగేశ్ ఆగ్రహించారు. ఉన్నత న్యాయస్థానాన్నే తప్పుదోవ పట్టించడంపై మండిపడ్డారు. ఓ పిటిషన్ పెండింగ్‌లో ఉండగా మరో బెంచ్ వద్ద రిట్ పిటిషన్ ఎలా వేస్తారంటూ ధ్వజమెత్తారు. ఈ మేరకు పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధించారు. కాగా, ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడే వారికి ఈ తీర్పు ఓ చెంపపెట్టు లాంటిదని పలువురు చర్చించుకుంటున్నారు. మరోవైపు జస్టిస్ నగేశ్ ఇచ్చిన తీర్పు ఇప్పుడు సంచలనంగా మారింది.



# విజృంభిస్తున్న విద్యార్థుల ఉద్యమం

## అణచి వేస్తుతున్న ఉస్మానియా యాజమాన్యం

ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) చారిత్రకంగా వ్యతిరేకతకు, ధిక్కార ఉద్యమాలకు పుట్టినిల్లు. అయితే, ఇటీవల యూనివర్సిటీ అధికారులు క్యాంపస్‌లో నిరసనలు, ప్రదర్శనలు, నినాదాలను నిషేధిస్తూ జారీ చేసిన సర్క్యులర్ విద్యార్థి సంఘాల తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. వీరు ఈ చర్యను తమ రాజ్యాంగపరమైన హక్కును అణచివేయడానికి చేసిన ప్రయత్నంగా భావిస్తున్నారు.

ఆసక్తికరంగా, ఈ సర్క్యులర్‌కు ప్రతిస్పందనగా, విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మెయిన్ లైబ్రరీ నుండి ఆర్ట్స్ కాలేజీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో నిరసన ప్రదర్శన నిర్వహించిన అనంతరం, లా కాలేజీ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించేందుకు ప్రయత్నించారు. అయితే, పోలీసులు అడ్డుకోవడంతో విద్యార్థులకు, పోలీసుల మధ్య తీవ్ర తోపులాటలు చోటుచేసుకున్నాయి.

విద్యార్థి నాయకులు యూనివర్సిటీ అధికారుల ఈ నిర్ణయాన్ని ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యగా భావిస్తున్నారు. విద్యార్థులను అణచివేయడం నియంతృత్వ పాలకుల లక్షణమని, ఇది యూనివర్సిటీని విమర్శానాత్మక ఆలోచనలను, వారి సమస్యల చర్చల కోసం ఉండాల్సిన ప్రదేశంగా కాకుండా, స్వేచ్ఛాయుత వ్యక్తీకరణ లేకుండా చేసే ప్రయత్నంగా భావిస్తున్నారు.

ఈ సందర్భంలో పోలీసుల పాత్ర కూడా వివాదాస్పదంగా మారింది. క్యాంపస్ పూర్తిగా పోలీసుల ఆధీనంలోకి వెళ్లిపోయింది. అధికార భవనాల గేట్ల వద్ద కఠిన భద్రత ఏర్పాటు చేయడం ద్వారా క్యాంపస్‌ను ఒక విధంగా పోలీసు బలగాలు రణక్షేత్రంగా మార్చేశారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో యూనివర్శిటీ ఒక పోలీసు క్యాంపుగా మారిన సందర్భాలను విద్యార్థులు గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి కూడా అప్పుడు జరిగిన వాటితో పోల్చితే భిన్నంగా లేదని చెబుతున్నారు.

ప్రభుత్వ వైఖరి కూడా విద్యార్థుల ఆందోళనకు మరింత మద్దతునిచ్చేలా మారుతోంది. విద్యార్థులను అరెస్టు చేయడం, క్యాంపస్‌లో ఆంక్షలు విధించడం వంటి చర్యలను వివిధ రాజకీయ పార్టీల నాయకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇది పూర్తిగా ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని, విద్యార్థుల స్వేచ్ఛను అణచివేసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని వారు ఆరోపిస్తున్నారు.

ఉస్మానియా యూనివర్శిటీ చరిత్రను పరిశీలిస్తే, సామాజిక, రాజకీయ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిందని స్పష్టమవుతుంది. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, ఆపై వేర్పాటు ఉద్యమంలోనూ విద్యార్థులు ఉద్యమ స్ఫూర్తిని ప్రదర్శించారు. అయితే, ఇప్పుడు యూనివర్శిటీని నిరసనలు లేని, ప్రశ్నించలేని వాతావరణంగా మార్చేందుకు ప్రయత్నించడం విద్యార్థి ఉద్యమాలను అణచివేయడానికి తీసుకుంటున్న వ్యూహంగా భావించాలి.

ఈ తరహా చర్యల వల్ల విద్యార్థులపై భయానక వాతావరణం ఏర్పడి, విమర్శనాత్మక ఆలోచనను అణిచివేసే ప్రమాదం ఉంది. విద్యార్థులు ఉద్యమించాల్సిన అవసరాన్ని మరింత బలపరిచే ఈ చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థ మీదే ముప్పుగా మారుతాయి. విద్యార్థుల హక్కులను అణచివేయడం ద్వారా ప్రభుత్వం తాను నియంతృత్వ విధానాలను అమలు చేస్తోందని స్పష్టమవుతోంది.

సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం, యూనివర్శిటీ అధికారులు విద్యార్థులతో సంభాషించి, వారి డిమాండ్లను అర్థం చేసుకోవాలి. అణచివేత మార్గాన్ని వదిలిపెట్టి, సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లాలి. విద్యార్థుల హక్కులను పరిరక్షించే చర్యలు తీసుకోకపోతే, ఉస్మానియా యూనివర్శిటీ మరో కీలక విద్యార్థి ఉద్యమానికి కేంద్రంగా మారే అవకాశం ఉంది.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.


### బుద్ధిజీవి

మొక్కనాటి
పాదుతీసి నీరుపోసిన
పంచసప్తతి దాటిన
పూలుపూసింది కానీ
కాయలు కాయలేదు
కాయలు కాసింది కానీ
పండ్లు కాలేదు
పండ్లయ్యాయి కాని
ఫలాలు అందరికి అందడంలేదు...
మరో మొక్కనాటాలా
మార్పు ఎరువులువేయాలా
పుష్టికి సమష్టి కృషి చేయాలా
కొమ్మలకు శస్త్రచికిత్స చేయాలా
సందిగ్ధంలో దేశ విద్యార్థి
సమోహం
రావాలి ఓ గొప్ప సూర్యతేజో నేత
విశ్వమంతా ఆకలి చావులు లేని
నేల
ఆ నేలకై సమశాంతి బుద్ధిజీవి
రావాలి

రేడియమ్
9291527757

# అందరి చూపు బీహార్ వైపు!

ఈ ఏడాది చివరన బీహార్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగను న్నాయి. ఈ ఎన్నికల్లో ఎలాగైనా ఈసారి విజయం సాధించాలని కాంగ్రెస్ పార్టీతో సహా ఆర్జెడి అటు బిజెపి భావిస్తున్నాయి. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జేడీయు తో బిజెపి ఈసారి పొత్తు పెట్టుకుంటుంది. అయితే ఏ మేరకు ఈసారి తమ కంటే మెజార్టీ తక్కువ ఉన్న జెడియుకు తిరిగి సీఎం పదవి ఇస్తుందా? లేదా? అనేది కొంత అనుమానంగానే ఉంది. ఇదే నేపథ్యంలో ఈ సంవత్సరం చివరి వరకు వేచి ఉండే కన్నా త్వరలోనే అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాలని నితీష్ కుమార్ భావిస్తున్నట్లు కూడా ప్రచారం జరుగుతుంది.




**కనహయ్య కుమార్‌కు పగ్గాలు.**

అయితే కాంగ్రెస్ పార్టీ ఇటీవలనే అక్కడ యువ నాయకుడు కన్నయ్య కుమార్‌కు అక్కడి బాధ్యతలు అప్ప చెప్పినట్టు తెలుస్తున్నది. ఆయన ఆధ్వర్యంలో ప్రస్తుతం నాలుగైదు రోజుల క్రితం పలాయన్ రోకో రోజ్గారిదేవ్ (వలసలు ఆపండి. ఉద్యోగాలు ఇవ్వండి) అనే నినాదంతో ఒక యాత్రను పంపించారు. ఈ యాత్రలో కాంగ్రెస్ సీనియర్ నాయకు డు పార్లమెంట్లో విపక్ష నేత రాహుల్ గాంధీ కూడా రెండు మూడు సార్లు హాజరై మాట్లాడే అవకాశం ఉంది. మొత్తానికి ఈ యాత్రకు బీహార్ లో అద్భుతమైన రెస్పాన్స్ వస్తున్నది చాలామంది యువకులు ఇందులో కలుస్తున్నారు. భాగస్వాములు అవుతున్నారు. ఇప్పటికే మూడు నాలుగు సార్లు ఇటీవల బీహార్ కు రాహుల్ గాంధీ వచ్చి వెళ్లారు. ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కూడా బీహార్ పై కేంద్రీకరించారు. అక్కడి నాయకులు కార్యకర్తలతో ఎప్పటికప్పుడు ఢిల్లీ నాయకులు ఇంటరాక్ట్ అవుతున్నారు. ఇదిలా ఉండగా బీహార్లో 10 లక్షల ఉద్యోగాలు నినాదంతో గతంలో ఆర్జెడి నేత తేజస్వి యాదవ్ రంగంలో దిగారు. ఆయన ప్రచారానికి భారీగా రెస్పాన్స్ కూడా వచ్చింది. నితీష్ కుమార్ మంత్రివర్గంలో కొంతకాలం ఉపముఖ్యమంత్రిగా ఉన్న తేజశ్రీ యాదవ్ కాలంలో రెండు లక్షలకు పైగా ఉద్యోగాలను కల్పించడం జరిగిందని చెబుతారు.

**తేజస్వి కృషి ఫలిస్తుందా?**

తేజస్వి యాదవ్ కూడా ఈసారి ఆర్జెడిని అధికారంలోకి తీసుకురావా లని నిర్విరామంగా కృషి చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇండియా కూటమిలో ఉన్న కాంగ్రెస్ ఆర్ జె డి సిపిఐ సిపిఎం ఇతర పార్టీలు ఈసారి కూటమిగా పోటీ చేస్తాయా? లేక విడివిడిగా పోటీలో ఉంటాయా అనేది ఇంకా తేలలేదు. పొత్తుల్లో మహారాష్ట్రలో జాప్యం కారణంగా ఇండియా కూటమి అసెంబ్లీ ఎన్నికలలో భారీగా నష్టపో వడం జరిగింది. ఒకవేళ నిజంగా కూటమిగా పోటీ చేయాలని భావిస్తే వెంటనే సమావేశమై ఇండియా కూటమి పోటీకి సిద్ధం కావాలి లేని పక్షంలో పరిస్థితి ఎవరికి అనుకూలంగా ఉంటుందో చెప్పలేము బిజెపి కూడా ఈసారి బీహార్‌లో ఎలాగైనా అధికారంలోకి రావాలని తమకు సంబంధించిన ముఖ్యమంత్రినే ఈసారి ఇండియా కూటమి నుంచి ఎంపిక చేసుకునే విధంగా మెజార్టీ సీట్లు సాధించాలని మహారాష్ట్ర పాలసీని అవల oబించాలని భావిస్తున్నట్లు ఇప్పటికే లీకులు బయటకు వస్తున్నాయి. మహారాష్ట్రలో షిండే స్థానంలో పడినవీస్ను బిజెపి ముఖ్యమంత్రి చేసింది అక్కడ ఇంకా ఆ అసంతృప్తి కొనసాగుతూనే ఉంది.

**నితీష్ మళ్ళీ గోడ దూకుతారా?**

బిజెపి మాత్రం తన మిత్రులను ఇలాగే చేస్తుందనే అభిప్రాయం బీహార్ లో ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు లేకపోలేదు. ఇదంతా ఒక ఎత్తైతే రేపు నితీష్ కుమార్ ఎన్నికల దగ్గర పడుతున్న సమయంలో ఇండియా కూటమి తోని కూడా పొత్తుకు సిద్ధమైన అయితాడు బీహార్లో ప్రస్తుతం టూకిగా ఇదే పరిస్థితి ఉంది. ప్రస్తుతం గత అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే బిజెపికి 24.5% ఆర్ జెడి కి 23% ఓట్లు వచ్చిన దాఖలాలు ఉన్నాయి. కాంగ్రెస్కు ఏడు నుంచి ఎనిమిది శాతం ఓట్లు మాత్రమే ఉన్నాయి బీహార్లో ముస్లిం ఓటర్లు 17. 15% యాదవులు 14.27% ఉంటారు. నిజానికి వీరు ఎటువైపు ఉంటే వారికి అధికారం సిద్ధించినట్లే అవుతుంది ఎందుకంటే ఈ ఇద్దరు కలిస్తే 32% ఓట్లు అవుతాయి 30% కన్నా ఎక్కువ ఓట్లు వచ్చిన రాజకీయ పార్టీ ఇక్కడ లేదు.

**బీహార్లో పేదరికం ఎక్కువ**

బీహార్ రాష్ట్రంలో పేదరికం నిరుద్యోగం ఎక్కువ ప్రతి రెండో వ్యక్తి రాష్ట్రంలో పేదోడే 51 శాతం పేదరికం ఇక్కడ కనిపిస్తుంది దేశం లోనే మొట్టమొదటిసారి కులగణను బీహార్ రాష్ట్రం పూర్తి చేసింది.

**తెలంగాణ సిఎంకు మార్కులు**

అలాగే తెలంగాణలో కూడా ఇటీవల కులగణను పూర్తి చేశారు బీసీ లకు 42% రిజర్వేషన్ ఇస్తూ బిల్లును కూడా రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేయడం జరిగింది. ఇది తెలంగాణలో చారిత్రాత్మకమే ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సాధించిన ఘనకార్యంగానే పేర్కొనవచ్చు. విషయంపై విపక్షాల విమర్శలు ఉన్నప్పటికీ సిఎం రేవంత్ రెడ్డికి మాత్రం ఈ విషయంలో ప్రజల మార్కులు పడ్డాయి. అనక తప్పదు.

**ఉపాధి కోసం లక్షల మంది వలసలు.**

ఇక బీహార్ విషయానికి వచ్చినప్పుడు ఉపాధి లేక లక్షల మంది బీహార్ నుంచి ఇతర రాష్ట్రాలకు పని కోసం వలసలు వెళ్లిన పరిస్థితి ఉన్నది దేశంలోని ఏ రాష్ట్రంలో చూసినా బీహా ర్ మజ్దూర్లు మనకు కనిపిస్తారు. బీహార్లో మద్య నిషేధం ఒకవై పు అమల్లో ఉన్నప్పటికీ కల్తీ మద్యం వల్ల మరణిస్తున్న వారి సంఖ్య కూడా ఎక్కువగానే కనిపిస్తుంది. రాష్ట్రంలో ఎవరు పరిపాలి oచిన బిహారీల జీవితాలు మాత్రం బాగుపడ్డ దాఖలాలు లేవు. ఉద్యో గాలు లేక చదువులు చదివి కూడా ప్రయోజనం లేని పరిస్థితి ఉంది.

**అభివృద్ధి అంతంత మాత్రమే!**

గ్రామీణ ప్రాంతం పట్టణ ప్రాంతంలో అభివృద్ధి అంతంత మాత్రమే ఎన్నికలు వచ్చినప్పుడు ఆయా రాజకీయ పార్టీల వాగ్దానాలు ప్రమాణాలు గ్యారెంటీలు ఉండనే ఉంటాయి అని వాటి అమలు లో మాత్రం చిత్తశుద్ధి లేదు అనేది వాస్తవం ఈనాటి బీహార్ పరిస్థితిని చూస్తే, నేల మీద నిజాన్ని గమనిస్తే మనకు స్పష్టంగా కనిపిస్తుంది. ఏది ఏమైనా మళ్లీ త్వరలో ఈ ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం రకరకాల హామీల మూటలను పట్టుకుని రాజకీయ పార్టీలు ఓట్ల కోసం బీహార్ పట్టణాలకు గ్రామాలకు వస్తున్నాయి. వారు ఏం చేస్తారు?, అనే దాని కన్నా ముఖ్యంగా ఏం చేశారు? ఇప్పటిదాకా బీహార్ రాష్ట్రంలో పేదరికం రూపుమాపడానికి ఏం చేశారు? ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు. ఎంతమందికి పక్కా సౌకర్యాలు కల్పించారు, ఎన్ని ఫ్యాక్టరీలు తీసుకొచ్చారు. ఎక్కడెక్కడ కొత్త ఉద్యోగాలను సృష్టించారు. అని ప్రశ్నించండి వైద్య, ఆరోగ్య సౌకర్యాలను, సేవలను ఏ మేరకు మెరుగుపరిచారు. విద్యకు సంబంధించి ఎన్ని మంచి కళాశాలలను, యూనివర్సిటీలను తీసుకువచ్చారు, ఇవన్నీ ప్రశ్నలు గుప్పించి నిలదీయాల్సినటువంటి సమయం ఆసన్నమైంది! చలో ప్రశ్నిద్దాం!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

# ఘనమైన రేయి షబే ఖద్ర్ ఏమిటో మీకు తెలుసా..?

రమజాన్ నెల పరమ పవిత్రమైనది. అత్యంత శుభప్రదమైనదని మనందరికీ తెలుసు. అయితే ఈ నెల చివరి పది రోజులకు మరో ప్రత్యేకత కూడా ఉంది. అదేమిటంటే, ఈ నెల చివరి దశకంలో వేయి నెలలకన్నా విలువైన ఒక మహా రాత్రి ఉంది. "ఏతెకాఫ్" అనే ప్రత్యేక ఆరాధన కూడా ఈ చివరి పది రోజుల్లోనే ఆచరిస్తారు. 'ఈ ఘనమైన రాత్రిని' గురించి దైవం అల్ ఖద్ర్ సూరాలో ప్రత్యేకంగా ప్రస్తావించాడు. "మేము దీని (ఖుర్‌ఆన్)ని ఘనమైన రాత్రియందు అవతరింపజేశాము. ఆ ఘనమైన రాత్రి ఏమిటో మీకు తెలుసా? ఆ ఘనమైన రాత్రి వెయ్యి నెలలకంటే కూడా ఎంతో శ్రేష్టమైనది. ఆ రాత్రి ఆత్మ, దైవదూతలు తమ ప్రభువు అనుమతితో ప్రతి ఆజ్ఞను తీసుకుని అవతరిస్తారు. ఆ రాత్రి అంతా తెల్లవారే వరకు పూర్తిగా శాంతిశ్రేయాలే అవతరిస్తూ ఉంటాయి. (సూరా అల్ ఖద్ర్)

"పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించిన నెల రమజాన్ నెల. మానవు లందరి కీ (ఆ గ్రంథం) మార్గదర్శకం, రుజుమార్గం చూపే, సత్యాసత్యాలను వేరుపరచే స్పష్టమైన ఉపదేశాలు అందులో ఉన్నాయి." (2: 185) మరొక చోట ఇలా సెలవీయబడింది: కనుక ఇక నుండి రమజాన్ నెలను పొందే వ్యక్తి ఆ నెల అంతా విధిగా ఉపవాసం ఉండాలి.


మానవ జాతికి రుజుమార్గం చూపి, వారి ఇహపర లోక సాఫల్యానికి దిక్సూచిగా నిలిచే మహత్తర మార్గదర్శిని రమజాన్ నెలలో, ప్రత్యేకించి చివరిభాగంలోని 'లైలతుల్ ఖద్ర్'లో అవతరించింది కాబట్టే ఈ రాత్రికి ఇంతటి ప్రాముఖ్యత, విశిష్టత ఏర్పడింది. ఈ ఒక్క రాత్రి చేసే ఆరాధన వెయ్యి నెలలకన్నా ఎక్కువగా చేసిన ఆరాధన లతో సమానమంటే దీని ప్రాశస్త్యాన్ని అర్థం చేసుకోవచ్చు. అందుకే రమజాన్ చివరి రాత్రుల్లో ఆరాధనలు అధికంగా చెయ్యాలి. ఇందులోనే శుభరాత్రి ఉంది. కనుక దాన్ని అన్వేషించాలని ప్రవక్త మహనీయులు ఉపదేశించారు. అయితే ఆ శుభరాత్రి ఫలానా రాత్రి అని స్పష్టంగా నిర్ధారించబడలేదు. రమజాన్ 27వ తేదీ రాత్రి షబె ఖద్ర్ కావడానికి ఎక్కువ అవకాశాలున్నాయని సూత్ర ప్రాయంగా తెలుస్తోంది. దాన్ని ఖచ్చితంగా ఎలా సొంతం చేసుకో వచ్చే ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం స్పష్టంగా వివరించారు. రమజాన్ చివరి పది రోజుల్లోని బేసిరాత్రుల్లో, అంటే, 21, 23, 25, 27, 29 రాత్రుల్లో షబెఖద్ర్ ను అన్వేషించమని ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఉపదేశించారు. ఎవరైతే నిష్కల్మషమైన విశ్వాసం తో, పరలోక ప్రతిఫలాపేక్షతో 'షబెఖద్ర్' గడుపుతారో వారి పూర్వ పాపాలన్నీ మన్నించబడతాయి. ముఖ్యంగా ఖురాన్ తో సంబంధాన్ని పెంచుకోవాలి. ఎందుకంటే, మానవ మనుగడ కోసం దైవం ఈ ప్రపంచంలో చేసిన ఏర్పాట్లన్నీ ఒక ఎత్తయితే, పవిత్ర ఖురాన్ అవత రణ మరో ఎత్తు. మానవులకు జీవితంలోని అన్ని రంగాల్లో మార్గద ర్శకం చేసింది ఖురాన్. సామాజిక, సాంస్కృతిక, కౌటుంబిక, ఆర్థిక, ఆధ్యాత్మిక, రాజకీయ తదితర సమస్త రంగాల్లో మానవుడు ఎలాంటి జీవన విధానాన్ని అవలంబించాలి, ఎలాంటి వైఖరిని కలిగి ఉండాలో వివరంగా తెలియజేసింది. మానవుడు పుట్టింది మొదలు మరణించే వరకు సంభవించే వివిధ దశల్లో మార్గం చూపింది. ప్రపంచంలో మానవ జీవితం ఎలా ఉండాలి? ఎలా సంపాదించాలి, ఎలా వ్యయ పరచాలి? కుటుంబం, సమాజం, బంధుమిత్రులతో ఎలా మసలుకో వాలి? సమాజంలో ఒక మనిషికి మరో మనిషిపై తారసిల్లే బాధ్యత లేమిటి? హక్కులేమిటి? వ్యాపార లావాదేవీలు, ఉద్యోగ బాధ్యతలు ఎలా నిర్వహించాలి? రాజకీయాలు, పాలనా వ్యవహారాల్లో పాటించ వలసిన సూత్రాలేమిటి? కట్టుబడాల్సిన విలువలేమిటి? పరస్పర మానవ సంబంధాలు పటిష్టంగా, అర్థవంతంగా, సామరస్య పూర్వ కంగా మనగలగాలంటే ఏం చేయాలి? ఇత్యాది విషయాలన్నీ పవిత్ర ఖురాన్ చర్చించింది. అందుకని ఈ పవిత్ర నెలలో దీన్ని అధ్యయనం చేయడానికి, అర్థం చేసుకోడానికి, దాని ప్రకారం ఆచరించడానికి, సర్వ సామాన్యం చెయ్యడానికి శక్తివంచనలేని ప్రయత్నం చేయాలి. చివరి బేసిరాత్రుల్లో "షబెఖద్ర్"ను అన్వేషించాలి. వీలున్నవారు "ఏతికాఫ్" పాటించాలి. ఫిత్రాలు కూడా ఈ చివరి రోజుల్లోనే చెల్లిం చడం శుభప్రదం. ప్రవక్త మహనీయులు "షబెఖద్ర్" కోసం ప్రత్యేకం గా ఉపదేశించిన దుఆ 'అల్లాహుమ్మ ఇన్నక అఫువ్వున్ తుహిబ్బుల్ అఫ్ వ్ఫపు అన్నీ' పఠిస్తూ ఉండాలి. అల్లాహ్ మనందరికీ రమజాన్ శుభాలను సమృద్ధిగా పొందే భాగ్యం ప్రసాదించాలని కోరుకుందాం.

ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్
అధ్యక్షులు మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్
ఉమ్మడి కరీంనగర్ జిల్లా

# అడవిలో ఆదివాసీల ఉనికి లేకుండా చేస్తున్న ఆపరేషన్ "కగార్"

1 జనవరి 2024 నుండి ప్రారంభమైన ఆపరేషన్ కగార్ (అంతిమ యుద్ధం) హత్యాకాండ 3 సెప్టెంబర్ 2024 న జరిగిన బైరంగూడ, బస్తర్ ఎన్కౌంటర్ లో 9 మందిని హత్యచేసింది. అందులో వరంగల్ జిల్లా కాజీపేట దగ్గరలో ఉన్న టేకులగూడ గ్రామానికి చెందిన యేసోబు (రణదీర్) ను కూడా హత్యచేశారు. అతనికి ముగ్గురు ఆడపిల్లలు ఒక మగ పిల్లవాడు ఉన్నారు. సుమారు 35 ఏళ్ళ సుదీర్ఘ విప్లవ జీవితంలో కుటుంబం వైపు చూడకుండా ప్రజల కోసం నిరంతరంగా పోరాడుతున్నవాన్ని ఈ ఎన్కౌంటర్లో హత్య చేశారు. అతని అంత్యక్రియలు నిన్న టేకులగూడలో వేలాదిమంది ప్రజల మధ్యన చాలా విజయవంతంగా జరిగింది. అతని అంత్యక్రియలకు వెళదామ నుకుంటున్న సమయంలోనే బద్రాచలం బార్డర్, కరకగూడెంలో మరొక ఎన్ కౌంటర్ జరిగింది. ఇందులో ఆరుగురు మావోయిస్టులు మరణించారు. ఒకవైపు అంత్యక్రియలు జరుగుతుండగానే మరొక ఆరుగురిని అతికిరాతకం గా ఎన్కౌంటర్ పేరుతో చంపడాన్ని పౌరహక్కుల సంఘం తీవ్రంగా ఖండిస్తుంది. అధికారం ఉన్నదని ఆయుధాలు ఉన్నాయని చట్టాన్ని గుప్పిట్లో పెట్టుకొని ఎంతటి మారణహోమాన్నైనా సృష్టించగలనని ధైర్యంతో ప్రభుత్వా లు కగార్ హత్యాకాండని కొనసాగిస్తున్నాయి. ఇటువంటి హత్యా కాండలు ప్రజాస్వామ్యంలో ఎక్కువ కాలం ఉండవు. ఎందుకంటే ప్రజలు ప్రజాస్వామ్య బద్ధంగా పరిపాలించబడాలనుకుంటున్నారు. ప్రజాస్వామ్యం నాలుగు కాలాల పాటు ఉండాలనుకుంటున్నారు. కానీ ప్రభుత్వాలు తాము ప్రజాస్వామికంగా పరిపాలన చేయని స్థితిలో పూర్తిగా సైన్యంపై, పోలీసులపై, మాఫియాలపై, ప్రైవేటు సాయుధ గ్యాంగులపై ఆధారపడి ప్రశ్నిస్తున్నా, పోరాడుతున్న ప్రజలపై కాని ఉద్యమకారులపై కాని తీవ్ర అణచివేతను కొనసాగిస్తున్నది. అది 2005 సాల్వాజుడుంతో ప్రారంభమై నేడు 2025 కగార్‌తో ఇంకా కొనసాగుతుంది. దీన్ని చివరి యుద్ధంగా ప్రభుత్వం ప్రచారం చేస్తుంది. కాని ప్రజలకు ఆకలి, సమస్యలు తీరనంత కాలం ఎంతటి నిర్బంధాన్ని అమలు చేసినా పోరాటాలు ఆందోళనలు ఉంటాయి అన్న నగ్న సత్యాన్ని ప్రజలు మరచిపోకుంటే బాగుండునని పౌరహక్కుల సంఘం మరొకసారి గుర్తు చేస్తుంది. ఇప్పటికే ఉన్న అన్ని పాలక వర్గాలకు వామపక్ష ఉద్యమాలన్ని కూడా ప్రజల వైపు ఉండి ప్రాణత్యాగాలు చేస్తూ ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించడంలో ముందు భాగంలో ఉన్నాయని పార్లమెంటరీ ప్రభుత్వాలే ప్రజలకు చాలా దూరంగా ఉన్నాయని మెజారిటి ప్రజానీకం విశ్వసిస్తున్నది. కగార్ హత్యాకాండలో ఇప్పటికే 453 మంది హత్యగావించబ డ్డారు. ఒక్క ఎన్‌కౌంటర్‌పైకూడా ఏ హక్కుల సంఘాన్ని నిజనిర్ధారణ చేయనీయని పరిస్థితిని ప్రభుత్వాలు కల్పించాయి. అది ఎన్‌కౌంటరా? ప్రభుత్వ హత్యా కాండా? ఏదో స్పష్టంగా తెలియాలంటే ప్రభుత్వం ఖచ్చితంగా నిజనిర్ధారణకు అనుమతినివ్వాలి. లేకపోతే అది ఖచ్చితంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న దారుణ మారణకాండలే అని ప్రజలుగా మనం గుర్తించాలి.

అటవీ సంరక్షణ చట్టం 1980, వన్యప్రాణులు సంరక్షణ చట్టం 1972, షెడ్యులు తెగలు మరియు ఇతర అటవీహక్కులు (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం 2006, పంచాయతిరాజ్ ఎక్స్‌టెన్షన్ చట్టం (పెసా) చట్టం 1996, అన్నీ కూడా అటవీ వనరులపై ఆదివాసుల హక్కులను గుర్తిస్తున్నాయి. అడవికి చిరునామా ఆదివాసిగా ప్రకటిస్తుంది. భుయాన్ కమిటి నేతృత్వంలోనే పేసా చట్టం ఉనికిలోకి వచ్చింది. దాన్ని బస్తర్ జిల్లాలో అప్పటి జిల్లా కలెక్టర్ బిడి శర్మ అమలు చేయడానికి చాలా కృషి చేశాడు. పేసా చట్టం ఆదివాసీ గ్రామ సభలకు ఇచ్చిన బాధ్యత, విలువ, ప్రాముఖ్యత, అధికారం మరేదానికి ఇవ్వలేదు. పేసా చట్టం ఇచ్చిన గ్రామ సభ అధికార నేపథ్యం లో మహారాష్ట్ర రాష్ట్రం గడ్చిరోలి జిల్లాలోని అడవీ ప్రాంతంలో లాయిడ్స్ కంపెనీ ఏర్పాటుకు వ్యతిరేకం గా 74 గ్రామ సభ వ్యతిరేక తీర్మాణాలను గడ్చిరోలి కలెక్టర్‌కు అందజేసి, ఆ లాయిడ్స్ కంపెనీ ఏర్పా టు పనులు ముందుకు సాగుతున్న నేపథ్యంలో పోరాటం కాస్తా హింసారూపం తీసుకుంది. అందులో భాగంగా 300 వాహనాలు దగ్ధం కాబడ్డాయి. దీనితో పోరాటాన్ని హింసా రూపంగా ప్రచారం చేస్తూ, గడ్చిరోడి వ్యాప్తంగా పోలీసు క్యాంపులతో నింపేసారు. అంటే గ్రామ సభ తీర్మాణాలకు కూడా విలువలేని స్థితి ఏర్పడింది. 1997లో వచ్చిన సమతా స్వచ్ఛంద సంస్థ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కూడా ప్రభుత్వానే అదివాసేతరుడుగానే గుర్తించింది. ప్రభుత్వానికి కూడా అడవిపై హక్కు లేదని ఆ తీర్పులో స్పష్టం చేసింది. నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న ఆదివాసీ చట్టాల సవరణలతో అడవినే, ఆదివాసిలకు, పర్యావరణకు ప్రయోజనకారిగా కాకుండా బహుళజాతి కంపెనీలకు, పెట్టుబడిదారుల వాణిజ్య అవసరాల కోసం మాత్రమే వాడుకొని విధ్వంసం చేసే ప్రక్రియ మొదలుకాబోతుంది.



అటవీ ప్రాంతంలో పెట్టుబడిదారులు అడవీ భూమి కావాలని కోరితే వారికి అడవీ భూమిని అప్పగించడానికి అటవీ సంరక్షణ నియామాలు 1980, 2003 లను ఉల్లంఘిస్తూ నియమాలు ఏర్పాటు చేయడం జరిగింది. 1) అడ్వైజరీ కమిటీ, 2) ప్రాజెక్టు స్క్రీనింగ్ కమిటి, 3) ప్రాంతీయ అధికారులు ఇచ్చే కమిటి (రీజ్‌నల్ ఎమ్‌పవర్డ్ కమిటి) బహుళజాతి కంపెనీలకు, స్వదేశీ కంపెనీలకు ఆదివాసీ ప్రాంతాల్లోని అటవీ భూమికోసం -ఆదివాసేతర వ్యక్తి భూమి కోసం అడ్వైజరీ కమిటీలకు కంపెనీకి ప్రతిపాదన పంపితే కమిటీ పరిశీలిస్తుంది. మైనింగ్‌కు కావాల్సిన భూమిని నాన్ మైనింగ్ కు సంబంధించిన భూమిని 5 నుండి 40 హెక్టార్ల వరకు నాన్ మైనింగ్ కొరకు భూమి అయితే 60 రోజుల్లోను, మైనింగ్ కొరకు భూమి అయితే 75 రోజుల్లోను సమీక్షించాలి. 120 రోజుల్లో నాన్ మైనింగ్ భూమిని అనుమతి మంజూరుచేయాలి. మైనింగ్ కొరకు భూమి అయితే 150 రోజుల్లో అనుమతి మంజూరు ఇవ్వాలి. ప్రాంతీయ అధికారము కలిగిన కమిటీ రోడ్లు, హైవేలు, రైల్వే లైన్సు, ప్రాజెక్టులు ఇతరత్రా ఫారెస్టు భూమి ప్రాంతీయ కమిటీ అనుమతులు ఇస్తుంది. అడవులు పై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీలు ఇతర ప్రజల ప్రమేయం లేకుండానే అటవీ అధికారులు, రాజకీయ నాయకుల ప్రమేయంతో అనుమతి ప్రక్రియ పూర్తవుతుంది. అనుమతుల జారీ సులభతరం చేయడానికి అడ్వైజరీ కమిటి, స్క్రీనింగ్ కమిటీలను కేంద్రప్రభుత్వం పరిశీలిస్తుంది. రాష్ట్రస్థాయి అధికారుల సిఫార్సులతోనే అటవీ భూమి విస్తీర్ణం ఆధారంగా అనుమతులు లభిస్తాయి. అటవీ భూములను వేరే ప్రయోజనాల కు వినియోగించాలంటే అటవీ సంరక్షణ చట్టం, అటవీ హక్కుల గుర్తింపు చట్టం, షెడ్యూల్ ప్రాంతాల్లో పంచాయితీ నియమాల విస్తరణ చట్టం గ్రామసభల రాజ్యాంగ హక్కు లను నిరాకరించడమే. అటవీ భూమిని అటవేతర భూమిగా మార్చడం, అడవులను నరికివేయడం సహజ సిద్ధమైన వృక్షసంపదను తొలగించడం, తగల పెట్టడం కూకటివేళ్లతో పెకిలించడం, ఎటువంటి మినహాయింపులు లేకుండా వన్యప్రాణుల సంక్షణ చట్టం ఉల్లంఘించడం, ఆది వాసీలను అడవి నుండి గెంటివేయడం, 5వ షెడ్యూల్, 6వ షెడ్యూల్ కల్పించిన హక్కులు రాజ్యాంగాన్ని చట్టాలను ఉల్లంఘించి బడా కార్పొరేట్లకు, వ్యక్తిగత ఆస్థిగా వారికి ఆధీనం చేయడం కోసం ఈ నూతన అటవీ సంరక్షణ నియమాన్ని తీసుకురావడం జరుగుతుంది.

ఒక వైపు మైదాన ప్రాంతాల్లో శక్తికి మించిన ప్రాజెక్టుల నిర్వహణను కొనసాగిస్తూ, వేలాది ఎకరాల అడవీ భూమిని విధ్వంసం చేస్తున్నారు. పర్యావరణ అనుమతులు లేకపోయినా గ్రీన్ ట్రిబ్యునల్ ఆక్షేపణలు ఉన్నప్పటికి మల్లన్న సాగర్ లాంటి పర్యావరణ విధ్వంస ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా వస్తున్నాయి. అందులో భాగమే ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న జలప్రళయాలు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 40 కోట్ల ఆదివాసీలు ఉన్నారు. వారి వారి దేశాల్లో వారి వారి హక్కులకు ఏ మాత్రం భరోసా లేని స్థితి ఉంది. ముఖ్యంగా ఆదివాసి ప్రాంతాల్లోనే ముడి వనరులు భూగర్భంలో నిక్షిప్తమై ఉన్న సత్యాన్ని మనం మరవకూడదు. దేశవ్యాప్తంగా ఉన్న పదకొండు కోట్ల అరవై లక్షల ఆదివాసీల ఉనికికి ప్రమాదమనే విషయాన్ని ప్రభుత్వాలు పరిగణలోకి తీసుకొని ఈ 2022లో అటవీ సంరక్షణ నియమాలను వెనక్కు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది కూడా కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన నూతన రైతాంగ చట్టాల్లాంటివే. దేశవ్యాప్తంగా అడవుల విస్తీర్ణం 21.7%. నిజానికి మనదేశంలో అడవి విస్తీర్ణం 33.3% ఉండవలెను. మన దేశంలో ఉన్నటువంటి అడవుల విస్తీర్ణం తగ్గటంవలన కాలాల్లో మార్పులు, వాతావరణంలో మార్పులు, దేశవ్యాప్తంగా ఆందోళనలు కలిగిస్తున్నాయి. అడవులు నాశనం చేయటం వలన వాతావరణంలో విడుదల య్యే బొగ్గుపులుసు వాయువు, ఇతర వాయువుల పరిమాణం విపరీతం పెడగడం వలన ఆక్సిజన్ శాతం భూ ఉష్ణోగ్రతుల విపరీతంగా పెరుగుతున్నా యి. భూ తాపం పెరగడం వలన ఋతుపవనాల దిశ, దశ మారి అనావృష్టి ఏర్పడి, తీవ్ర ఆహార సమస్య ఏర్పడుతుందని సముద్రనీటిమట్టాలు పెరగటం పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఆర్టికల్ 48(ఎ) పర్యావరణ పరిరక్షణ గురించి వివరిస్తుంది. ప్రభుత్వం పర్యావరణాన్ని పరిరక్షించడం, అడవులను అభివృద్ధిపరచడానికి, వన్యప్రాణులను సంరక్షించడానికి చర్యలు తీసుకోవడం దాని బాధ్యతగా చెబుతుంది. నూతన అటవీ సంరక్షణ నియమాలు 2022, గతంలో ఉన్న అటవీ చట్టాలు, రాజ్యాంగ హక్కులు, స్వపరిపాలన కోసం 5వ షెడ్యూలు, 6వ షెడ్యూలు, పేసా చట్టం, గ్రామ సభల అధికారాలు, ఆదివాసీల అభివృద్ధి సంస్కృతీ సాంప్రదాయాలు వారి మనుగడకు పూర్తి విరుద్ధంగా ఉండే ఈ నూతన నియమాలను రద్దుచేయాలి. ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలిసిపోవడం, అడవిని ఆస్వాధించడం, అడవే వారి జీవితానికి పరమావధిగా భావిస్తూ, ఆదివాసీలు అడవితో మమేకం అవుతారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా అడవీ ప్రాంతంలో సిలింగేర్ కు చెందిన వేలాది ఆదివాసీలు పదిహేను నెలలుగా ఎండలో, వానలో తమ నిర్విధిక శాంతియుత ధర్నాను నేటికీ కొనసాగిస్తూనే ఉన్నారు. ప్రజలు చర్చలకు సిద్ధం అవుతుంటే, ప్రభుత్వం తూటాలతో సమాధానాలు చెబుతున్నాయి. అందులో భాగంగానే ఐదుగురిని హత్య చేసింది కూడా. ఇలాంటి స్థితిలో ఈ నియమాలు అమలైతే పెట్టుబడిదారులంరూ అడవిని చింపిన విస్తరిగా పంచుకునే అవకాశం ఉంటుంది. అడవిలో ఆదివాసీలకు చిరునామానే లేకుండా పోతుంది. స్వతహాగా తానే ఆదివాసీగా ఉన్న మన రాష్ట్రపతి ద్రౌపతి ముర్మె ఈ సవరణల విషయంలో జోక్యం చేసుకొని ఆది వాసీ హక్కులను కాపాడాల్సిన అవసరం ప్రధానంగా ఉంది. ఆదివాసీ ప్రజానీకం, ప్రజాస్వామికవాదులు భావితరాల భవిష్యత్తును కాపాడతారని, బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన అప్రజాస్వామిక నియమాలు రద్దయ్యే వరకు మనమందరం కలిసి ఉద్యమిద్దాం. ఒక వైపు ఆదివాసీ హక్కుల చట్టాలను అమలు చేయకుండా అమలు కోసం ఉద్యమిస్తున్న మూలవాసీ బచావో మంచ్ లాంటి ప్రజాస్వామిక సంఘాలను అప్రజాస్వామికంగా నిషేదించడమే కాక, వారి వైపు నుండి ఎటువంటి ఆందోళన లేకుండా వాళ్లనే మావోయిస్టుల పేరుతో జరుపుతున్న మారణకాండే "ఆపరేషన్ కగార్"గా ప్రజలందరికి అర్థమవుతున్నది. ఒక వైపు ఆదివాసీ చట్టాలు అమలు కావు, అమలు కోసం ఆందోళన చేస్తే మావోయిస్టు పేరుతో ఎన్‌కౌంటర్ హత్యలు, దీన్ని మనం వ్యతిరేకించ డంలో ముందుకు రావాల్సిందిగా పౌరహక్కుల సంఘంగా పిలుపునిస్తున్నాం.



ఎన్. నారాయణ రావు
ప్రధాన కార్యదర్శి
పౌరహక్కుల సంఘం

# జర్నలిస్టులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- విజయవంతంగా సాగిన ఉచిత మెగా వైద్య శిబిరం
- దాదాపు 250 మందికి పైగా పాల్గొన్న జర్నలిస్టులు

**వనపర్తి బ్యూరో, మార్చి 18 (జనంసాక్షి) :** సమాజంలోని సమస్యలను వెలికితీయడంతో పాటు జర్నలిస్టులు తమ ఆరోగ్యంపై, శ్రద్ధ కలిగి ఉండాలని, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో చిట్యాల గ్రామ శివారులోని దేశినేని శ్యామలమ్మ ఫంక్షన్ హాల్లో మెడికవర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ వారి సహకారంతో, జిల్లాలోని జర్నలిస్టులకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ఎన్నో సమస్యల్ని వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారం దిశగా చొరవ చూపుతారని చెప్పారు. మన దేశంలో ఎంతోమంది గొప్ప జర్నలిస్టులు ఉన్నారని, పెద్ద పెద్ద కుంభకోణాలను బయట పెట్టడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు.





**జర్నలిస్టుల సంక్షేమం కోసమే టియుడబ్ల్యూజే (ఐజేయు)**

టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జర్నలిస్టుల సంక్షేమం కోసం నిత్యం పాటుపడుతుందని టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. యూనియన్ ఏర్పడి 70 సంవత్సరాలు అవుతుందని, ఉమ్మడి జిల్లాలో 40 సంవత్సరాలుగా జర్నలిస్టుల కోసం అనేక కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహిస్తున్న ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పి సీతారాం, వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, సీనియర్ జర్నలిస్టు మల్యాల బాలస్వామి ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు యూనియన్ తరపున జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా డిపిఆర్ఓ సీతారాంను, జిల్లా వైద్యశాఖ అధికారి శ్రీనివాసులును, మెడికవర్ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ దయా వాస్పనిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమ నిర్వహణను ముందుండి నడిపించిన జర్నలిస్టులు బొడ్డుపల్లి లక్ష్మణ్, మన్యం, గంధం దినేష్, కుమార్, తైలం అరుణ్ రాజ్ లను కలెక్టర్ శాలువాతో సత్కరించారు.వనపర్తి ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరావు, ప్రజా ప్రతిభ దినపత్రిక ప్రతినిధి కే రవిశంకర్ గౌడ్,సీనియర్ జర్నలిస్టులు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ శ్రీనివాసరావు,జగత్ పల్లిరాజు, కొండన్న, పొర్ల రెడ్డి, పోలిశెట్టి బాలకృష్ణ, విజయ్, రవికాంత్, మన్యం, పెద్దమందడి మండల జర్నలిస్టులు ఈశ్వర్, వెంకట్ గౌడ్, యాదిరెడ్డి, శేఖర్, నాగర్‌కర్నూల్ జిల్లా నుండి చిక్కిరాల పట్టాభి, నాగయ్య, మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ రామచంద్రరావు, డాక్టర్ పరిమల, తాసిల్దార్ రమేష్ రెడ్డి, అన్ని మండలాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# 300 క్వింటా రేషన్ బియ్యం పట్టివేత



**తూప్రాన్, మార్చి 18 (జనం సాక్షి) :** అక్రమంగా వాహనంలో తరలిసిస్తున్న 300 క్వింటాలు రేషన్ బియ్యం లారీ వాహనాన్ని కున్నట్లు చేసినట్లు జిల్లా విజిలెన్స్ అధికారులు తెలిపారు. మేడ్చల్ వైపు నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రానికి అక్రమంగా (పిడిఎస్) రేషన్ రైస్ బియ్యం పక్కదోవ పట్టిస్తున్నరన్న పక్క సమాచారంతో సివిల్ సప్లై అధికారులతో కలిసి మనోహరాబాద్ మండలం కూచారం చౌరస్తా వద్ద వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 300 క్వింటళ్ల రేషన్ బియ్యం ఉన్నాయాని గుర్తించి పట్టుకొని విచారించగా మేడ్చల్ వైపు నుండి మధ్యప్రదేశ్ రాష్ట్రానికి రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు చెప్పారని మెదక్ జిల్లా సివిల్ సప్లై అధికారులు తెలిపారు. పట్టుకున్న పిడిఎస్ రేషన్ బియ్యాన్ని తూప్రాన్ గోడౌన్ కు తరలించి వాహనాన్ని మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ తరలించి డ్రైవర్, యజమాని లపై కేసు నమోదు చేసి చేసినట్లు తెలిపారు వాహనాన్ని సీజ్ చేసి పిడి ఎఫ్ బియ్యాన్ని తూప్రాన్ లోని గోదాంకు తలలించినట్లు ఎస్సై సుభాష్ గౌడ్ మండల అధికారి అర్ ఐ దీక్షిత్ తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి



**సదాశివపేట, మార్చి 18 (జనం సాక్షి) :** గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వె చేస్తుందని సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధి వెంకటాపూర్ గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సిడిసి చైర్మన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచడానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, మండల ఉపాధ్యక్షుడు దస్తూరి విట్టల్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దుర్గం బోయిని కృష్ణ, గ్రామ మాజీ ఎంపిటిసి ఒగ్గు శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యుడు ఖలీల్, గ్రామ అధ్యక్షుడు అశోక్, మండల నాయకులు ఆశి రెడ్డి,ప్రభు,చింటూ గౌడ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అటవీ గ్రామాల్లో మెరిసిన విద్య కుసుమం

- చదువుకు వన్నె తెచ్చిన ఆదర్శ విద్యార్థి
- గారే పెల్లి గ్రామానికి ముంబై నగరంలో గుర్తింపు

**కాటారం, మార్చి 18 (జనం సాక్షి) :** కాటారం మండలం పరిధిలోని గారేపల్లి గ్రామానికి చెందిన సుంకరి శ్రీధర్ పూణేలోని ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్లో ప్రిన్సిపల్‌గా పని చేస్తూ బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్నారు. గ్రామానికి చెందిన సుంకరి రాధమ్మ మల్లయ్య దంపతులకు చెందిన కుమారుడు స్థానిక ఆదర్శ పాఠశాలలో పదో తరగతి వరకు తెలుగు మీడియం అభ్యసించి ఇంటర్ డిగ్రీ చదువును హనుమకొండలో చదివి పూర్తి చేశారు. తన విద్యను అభివృద్ధి పరుస్తూ నాలుగు భాషల్లో ప్రావీణ్యత సంపాదించారు ప్రావీణ్యత కలిగి ఉండడం వలన పూణే నగరంలో పాఠశాలలో ప్రధానోపాధ్యాయినిగా అవకాశం వచ్చింది.



మహారాష్ట్ర రాజధాని ముంబై నగరంలో ప్రముఖ ఐపీఎస్ అధికారి పుదుచ్చేరి మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ కిరణ్ బేడి ప్రముఖ అంతర్జాతీయ బ్యాట్మెంటన్ క్రీడాకారుని ఒలంపిక్ గోల్డ్ మెడలిస్ట్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పుట్టిన పల్లె ప్రాంతం వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంత వాసులు చాలామంది అభినందనలు తెలుపుతూ ఇలాంటి విద్యావ్యవస్థలో ఈ ప్రాంత వాసులు వెలుగొందాలని, గ్రామానికి చెందిన తోట జనార్ధన్, చీమల రాజు, పసుల రాజు కొట్టే ప్రభాకర్, మున్వర్, రవికుమార్ తన తోటి మిత్రులు పాఠశాలకు చెందిన తోటి సహోదరులు అభినందనలు తెలిపారు.

## మనస్థాపంతో నిప్పంటించుకొని మహిళ ఆత్మహత్య

**బిజినేపల్లి, మార్చి 18 (జనం సాక్షి) :** కొంతకాలంగా తీవ్ర మనస్థాపంతో బాధపడుతున్న బత్తుల లక్ష్మమ్మ (45) అనే మహిళ నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం బిజినేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన మృతురాలు



బత్తుల లక్ష్మమ్మ భర్త రామాంజనేయులు రెండేళ్ళ క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. భర్త చనిపోవడంతో మానసికంగా కృంగిన మృతురాలు తీవ్ర మనస్థానికి లోనైంది. దీంతో ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఒంటికి నిప్పంటించుకొని అత్మహత్య యత్నం చేసింది. చుట్టు పక్కల వారు గమనించి మంటలు అర్పిన అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామ చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాని నాగర్ కర్నూల్ జిల్లా అసుపత్రికి తరలించారు. మృతురాలికి ఇద్దరు కుమారులు పరమేష్, రవిలు ఉన్నారు. పెద్ద కొడుకు పరమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యం

**చంపాపేట్, మార్చి 18 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డితోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అభివృద్ధి సాధ్యమని ప్రజాపాలన రాబోయే తరాలకు గుర్తింపు చరిత్రగా నిలుస్తుందని సీనియర్ కాంగ్రెస్ లీడర్ మాజీ ఎంపీ మాజీ మంత్రి ధారావత్ రవీంద్ర నాయక్ అన్నారు. మంగళవారం యాకుత్ పురా నియోజకవర్గం సైదాబాద్ మండలం ఐ ఎస్ ఎస్ సదన్ డివిజన్ వినయ్ నగర్ భారత్ గోర్ బంజారా సేవా సమితి కార్యాలయంలో నాయక్ మాట్లాడారు. విద్య, ఉద్యోగ అవకాశాలు స్థానిక సంస్థలల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి దేశంలోనే గొప్ప చారిత్రాత్మక బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింప చేయించిన డైనమిక్ చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అభినందనలు అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజాపాలన ద్వారా జనాభాలో సగం జనభాకన్న ఎక్కువగనున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం చరిత్రలో చరిత్రలోనే గుర్తింపు నిలిచిపోయారన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అభినందనీయం అన్నారు. గతంలో ఎస్సీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం అమలు చేయని పనిని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం అధికారికంగా సుప్రీంకోర్టు డైరెక్ట్ ను వెంటనే పాటించి వర్గీకరణకు కావలసిన చట్టాన్ని అమలు చేసి దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని ఆకాంక్షించారు. రాజ్యాంగంలో 50 శాతం రిజర్వేషన్లు మించకూడదనే లిమిటేషన్ ఉన్నను కేంద్ర ప్రభుత్వ పెద్దలు గత పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని



ముందుగానే ఈ డబ్ల్యూసి రిజర్వేషన్లను నేరుగా పార్లమెంట్ అమెండ్మెంట్ ద్వారా కల్పించిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం, మంద కృష్ణమాదిగ ఎంఆర్‌పిఎస్ నాయకుణ్ణి మభ్యపెట్టి, వీపు నిమిరి వర్గీకరణ విషయాన్ని గాలికి వదిలేసిన విషయాన్ని గుర్తు చేశారన్నారు. ఏది ఏమైనా మాట తప్పని,మడమ తిప్పని యంగ్ అండ్ డైనమిక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీని కాంగ్రెస్ హైకమాండ్ తనపై పెట్టిన బాధ్యతను నెరవేర్చి రాబోయ్యే కాలంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలో మాదిరిగానే దేశమంతటా పటిష్టంగా ఉండాలంటే రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిను పటిష్ఠమైన కార్యా చరణతో,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వాన కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో సంస్కారం అలవర్చుకోవాలి

- ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్



**సదాశివపేట, మార్చి 18 (జనం సాక్షి) :** ప్రతి విద్యార్థి చదువుతో పాటు సంస్కారం అలవర్చుకోవాలని ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం స్థానిక బసవసేవదన్ ఫంక్షన్ హాల్ లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఈనెల 21న జరగనున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు గుర్తింపు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి కృషి ఫలితమే అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం

- నాగర్‌కర్నూల్ జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షుడు దారమోని గణేష్

**కల్వకుర్తి, మార్చి 18 (జనం సాక్షి) :** కల్వకుర్తి పట్టణలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చేస్తామని కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకటించి దానిని నీరుగార్చే ప్రయత్నం చేసినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పైన అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ బతుకమ్మ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సారథ్యంలో ప్రతి జిల్లాలోనూ వివిధ కుల సంఘాల ప్రతినిధులను కలుపుకొని చేసిన ఉద్యమ ఫలితమే నిన్నటి తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆమోదం తెల్పడమని తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా జాగృతి అధ్యక్షులు గణేష్ అన్నారు.ఆనాడు మలిదశ ఉద్యమంలో బతుకమ్మని నెత్తిన పెట్టుకొని ఊరూరా తిరుగుతూ బతుకమ్మని ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేస్తూ తెలంగాణ ఉద్యమంలో నారీ శక్తిని, మహిళలను ఏకం చేసి తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కల్వకుంట్ల కవితక్క కృషి ఏ విధంగా అయితే ఉందో తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లులో కూడా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క కృషి ఎంతో ఉంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో బీసీ కుల సంఘాల నాయకులతోని బీసీ వాదులతోనే కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేసి అసెంబ్లీలో బీసీల మూడు బిల్లులు పెట్టాల్సిందేనని పోరాటం చేసి విద్య కోసం ఒక బిల్లు, ఉద్యోగం కోసం ఒక బిల్లు, రాజకీయం కోసం ఒక బిల్లుగా మూడు వేరువేరుగా మూడు బిల్లులని 42 % శాతంగా పెట్టాలని ఉద్యమం చేసిన కవితక్క ఉద్యమ ఫలితమే ఈరోజు అసెంబ్లీలో



వేరువేరుగా బీసీ బిల్లు రావడం విద్య ,ఉద్యోగం, రాజకీయం మూడు బిల్లులు ఆమోదం పొందడం అనేది తెలంగాణ జాగృతి నాగర్కర్నూల్ జిల్లా పక్షాన జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల పైన కూడా తెలంగాణ జాగృతి ప్రజాక్షేత్రంలో బడుగు బలహీన వర్గాల తరపున ఎప్పటికప్పుడు నూతన వరవడితో ఉద్యమాలను తెలంగాణ జాగృతి ద్వారా చేపడతామని తెలుపుతూ కల్వకుంట్ల కవితక్క సారథ్యంలో ముందుకు వెళ్తామని జిల్లా అధ్యక్షులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు అల్లుడు కృష్ణ, శ్రీశైలం,సాదిక్, రమేష్,జంజీర్ పాషా,పురుషోత్తం,బాబా, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్స్‌కు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు పోరాటం



**తాండూరు, మార్చి 18 (జనంసాక్షి) :** తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆశ వర్కర్ సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే ప్రభుత్వము ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు చేపట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ మాట్లాడుతా అన్నారు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాండూర్ మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఫిబ్రవరి 9న జూలై 30న డిసెంబర్ 10న ఆరోగ్యశాఖ కమిషనర్ ఆఫీస్ ముందు ఆశాలు ధర్నా చేసిన సందర్భంగా నాటి కమిషనర్ ఆశా వర్కర్లకు 50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చుల కింద 50,000 ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని అన్నారు. ఇచ్చిన హామీల నేటి వరకు అమలు చేయలేదని అన్నారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినప్పటి నుండి నేటి వరకు దశల వారీగా అధికార యంత్రాంగం ఎమ్మెల్యేలకు మంత్రులకు విజ్ఞప్తులు చేసిన ఆశ వర్కర్ల గోడు పట్టించుకోలేదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల కు కనీసం ఆదివారం పండుగల సందర్భంగా సెలవులు కూడా ఇవ్వడం లేదని అన్నారు. కావున ప్రభుత్వం ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 నిర్ణయించి ఇచ్చిన ఇతర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాండూర్ ఎంఆర్ఓ కు అందజేశారు. సమస్యల పరిష్కారం కోసం బుధవారం జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమానికి ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు రేణుక, అనిత ,అరుణ, రమాదేవి, ఆశ వర్కర్స్ మంగమ్మ, యాదమ్మ, అనంతమ్మ ,రాములమ్మ, అరుణ,తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు పలికే అవకాశం చారిత్రాత్మకం


- అదృష్టం కలిగించిన నియోజకవర్గ వాసులకు రుణపడి ఉంటా
- బీసీ వర్గాలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి
- మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి
- ధన్యవాదాలు తెలిపిన మక్తల్ కాంగ్రెస్ నేతలు

**మక్తల్, మార్చి 18 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్న బీసీ రిజర్వేషన్ బిల్లు కు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదముద్ర పలకడం, అదే సమయంలో తాను శాసనసభలో ఎమ్మెల్యేగా ఉండి బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలిపే అవకాశం కలగడం అదృష్టమని, ఇలాంటి అవకాశాన్ని తనకు కలిగించిన మక్తల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా తాను రుణపడి ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి, అన్ని పార్టీలతో మంతనాలు జరిపి రిజర్వేషన్ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపేలా చొరవ చూపిన మంత్రులు, ఇతర నాయకులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. విద్యా, ఉద్యోగరంగం తో పాటు రాజకీయంగా, ఇతర అన్ని అంశాల్లో బీసీ రిజర్వేషన్ అందుబాటులోకి వస్తే ఎంతో ఉన్నతి చెందుతారని తెలిపారు.



కేంద్రంలో బిజెపి ప్రభుత్వంతో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదముద్ర వేయించి ఫలాలను అందించేలా కృషి చేయాలని అన్ని పార్టీల నేతలను కోరారు. ఇటు మక్తల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్ విలేకరుల సమావేశం నిర్వహించి, బీసీ రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోద ముద్ర వేయడం చారిత్రాత్మకమని కొనియాడారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రిజర్వేషన్ బీసీలకు ఎంత అవసరమో వాటి ప్రాముఖ్యతను వివరించారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ కోసం ఎమ్మెల్యే గళ మెత్తి అందరికీ ఆదర్శంగా నిలిచారని, అవసరమైతే రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్రంతో ఎంతటి పోరాటానికైనా తాను సిద్ధమని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చెయ్యడానికైనా సిద్ధమని ప్రకటించడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కులగణన సర్వేను విజయవంతంగా నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేయించారని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో బీసీ వర్గాలు అన్ని రంగాల్లో వెనుకబడ్డారని రిజర్వేషన్ అమల్లోకి వస్తే అన్ని రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకొని మరింతగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాసులు, మందుల నరేందర్, శంషుద్దీన్, చిన్న నర్సిములు, కావలి తాయప్ప, గుంతలి శివ కుమార్, కావలి ఆంజనేయులు, వాకిటి శ్యామ్, వాకిటి హనుమంతు, పంచలింగాల నగేష్, కల్లూరి గోవర్ధన్, గుంతల రవి, వాకిటి భాస్కర్, బ్యాగరి సురేష్, శేఖర్, నరసింహ, చెన్నయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## 14 నెలలోనే కోటి 75 లక్షల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

**చిన్నశంకరంపేట, మార్చి 18 (జనం సాక్షి) :** మంగళవారం చిన్న శంకరంపేటలోని రాదే శ్యామ్ ఫంక్షన్ హాల్ లో 52 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ కింద రూ.52,06,032 రూపాయలచెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ, 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ సమన్యాయంగా సీఎం ఫండ్ కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన 14 నెలలోనే ముఖ్యమంత్రి రేవంత రెడ్డిని మెదక్ జిల్లాకు తీసుకొచ్చి వనదుర్గ దేవాలయానికి, మెదక్ చర్చికి తీసుకొచ్చి అభివృద్ధి పనులు కోసం నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అలాగే ఏడాది పాలనలో 24 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ చేశామని ?7,000 కోట్ల రూపాయలతో రైతు భరోసా ప్రభుత్వం చేసిందని తెలిపారు. అలాగే మెదక్ నియోజకవర్గం లో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే చిన్న శంకరంపేట రోడ్ల అభివృద్ధికి 17 వేల కోట్ల రూపాయలతో రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సాన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, ఆవుల గోపాల్ రెడ్డి, మోహన్ నాయక్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, గడీల సుధాకర్, అంజా గౌడ్, జీవన్, తాసిల్దార్ అబ్దుల్ మన్నన్ పాల్గొన్నారు.

## జిల్లాలో వేగంగా జరుగుతోన్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియ

- 25 శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- మార్చి 31లోగా రుసుము చెల్లించి ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 18 (జనం సాక్షి) :** జిల్లాలో లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్న వారు రుసుము చెల్లించి.. రాయితీని పొందుతూ.. ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు చొరవ చూపుతున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. అనధికార లే అవుట్ ప్లాట్లు, అనధికార లే అవుట్ లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020 సంవత్సరంలో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025 లోగా క్రమబద్ధీకరించి రుసుము చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ సందర్భంగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో మునిసిపల్ కార్యాలయాల్లో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా 22,000 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించడానికి సిద్ధంగా ఉన్నాయని, హౌస్ ఓనర్స్ కి




మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీనిస్తూ, వెంటవెంటనే భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్ లు జారీ చేయడం జరుగుతోందని వివరించారు. ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. మిగిలిన దరఖాస్తుదారులు కూడా నిర్ణీత గడువు లోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. ఎల్ఆర్ఎస్ అమలులో పలు వెసులుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎస్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి ఏదేని సలహాలు కొరకు మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని, దరఖాస్తుదారులందరికి ఫోన్ కాల్ చేసి రాయితీని వినియోగించుకునేలా మునిసిపల్ సిబ్బంది ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎంపిడిఓలు ఎల్ఆర్ఎస్ పై దరఖాస్తుదారులకు ఫోన్ కాల్ చేసి ఈ నెల 31లోపు.. 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. సంబంధిత సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ సేవలను పొందవచ్చునని, మార్చి 31 లోపు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నారు. సందేహాల నివృత్తికి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయకేంద్రం నంబర్ 9154293341, .అలాగే రామాయంపేట పురపాలక సహాయ కేంద్రం నంబర్ 9963290800లలో సంప్రదించవచ్చని తెలియజేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 18 (జనం సాక్షి) :** జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.మంగళ వారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కలెక్టర్ హౌసింగ్, డి ఆర్ డి ఏ, విద్యాశాఖ, ఆరోగ్య, పీఆర్, డీపీ వో, మున్సి పల్ శాఖల అధికారులతో ఆయా శాఖల ప్రగతి పనులపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో సొంత స్థలాలు ఉన్న 859 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, వాటిలో ఇంత వరకు ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయని అడిగారు. స్పందించిన హౌసింగ్ పీడీ శంకర్ ఇప్పటి వరకు 165 గ్రౌండింగ్ అయ్యాయని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో రాష్ట్రవ్యాప్తంగా మన జిల్లా 6 వ స్థానంలో ఉందని తెలిపారు. మిగతా ఇండ్ల నిర్మాణాలను కూడా త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పరంగా సెర్ఫ్ కు సంబంధించి మహిళలకు సోలార్ పవర్ ప్లాంట్లు, బస్సులు, న్యూ ఎంటర్ ప్రైజెస్ ఎంత వరకు వచ్చాయని కలెక్టర్ డిఆర్డిఓ మొగులప్ప ను అడిగి తెలుసుకున్నారు.అయితే బ్యాంక్ లింకేజీలో రాష్ట్రంలో మన జిల్లా ర్యాంకు 32 వ స్థానంలో ఉండట%శీ%పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పనితీరు సరిగ్గా లేని ఏపి ఏం లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిఆర్డిఓ ను ఆదేశించారు.2025-26 సంవత్సరానికి విద్యార్థులకు పంపిణీ చేసే స్కూల్ యూనిఫాంల కుట్టే ప్రక్రియ పై ఆమె చర్చించారు. 2024-25 లో జరిగిన పొరపాట్లు,లోటు పాట్లు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డిఆర్డిఎ, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ఒక్కో విద్యార్థికి రెండు జతల యూనిఫామ్‌లు గడువులోపు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన రోడ్లు పంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాల వివరాలను కలెక్టర్ పిఆర్ ఈ ఈ హీర్యా నాయక్ ను అడిగి, వెంటనే మిగిలిన పనులను పూర్తి చేయాలన్నారు. పదో తరగతి పరీక్ష ఏర్పాట్లు, బాబుజి జాతర పనులు, ఆస్తి పన్ను, ఎల్ఆర్ఎస్, ఈజీఎస్ పనుల గురించి శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. గడువులోపు పనులన్నీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమీక్షలో స్థానిక సంస్థల అదనప కలెక్టర్ సంచిత్ గ్యాంగ్ వార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డిఈ వో గోవిందరాజులు, జి సి డి ఓ నర్మదా, డిపిఓ సుధాకర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ భోగేశ్వరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటలకు సరిపడా విద్యుత్ రైతులకు అందించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో, మార్చి 18 (జనంసాక్షి) :** జిల్లాలో యాసంగి పంటలు ఎండిపోకుండా ఉండేందుకు రైతులకు సరిపడా విద్యుత్ సరఫరా అందించడమే కాకుండా, అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం తాండ పరిధిలో ఇటీవల ఎండిపోయిన వ్యవసాయ పొలాలను పరిశీలించారు. మొత్తం ఎన్ని ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని జిల్లా వ్యవసాయ అధికారిని ఆరా తీయగా, 36 మంది రైతులకు చెందిన 45 ఎకరాల వరకు పంట ఎండిపోయినట్లు చెప్పారు. స్థానిక రైతులు మాట్లాడుతూ తామంతా బోరు బావుల పైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నామని, విద్యుత్ సరఫరాలో సమస్యల కారణంగా పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని తమను ఆదుకోవాలని కలెక్టర్ కు విన్నవించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగిలో పంట వేసిన రైతుల పంటలు ఎండిపోకుండా బోరు బావుల ద్వారా నీరు అందించేందుకు సరిపడా విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ శాఖ ఎస్ఈ ని ఆదేశించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని తప్పనిసరిగా పంటకు నీరు అందించేందుకు సరిపడా విద్యుత్ సరఫరా చేయించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా కొత్తగా విద్యుత్ స్తంభాలు వేయించేందుకు అటవీ శాఖ నుంచి అభ్యంతరం ఉన్న నేపథ్యంలో, దానికి సంబంధించిన పూర్తి వివరాలు నివేదిక పంపాలని, దాని అనుగుణంగా కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించి సంబంధిత ప్రాంతంలో రైతులందరికీ విద్యుత్ సౌకర్యం కల్పించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.



### ఉపాధి హామీ పనుల పరిశీలన

వనపర్తి మండల పరిధిలోని తిరుమలయ్య గట్టు ప్రాంతంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను అది అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలతో ఏ పనులు చేపిస్తున్నారని కలెక్టర్ ఆరా తీయగా, నీటి గుంతలు తీయించే పనులు చేయిస్తున్నట్లు డిఆర్డిఓ బదులిచ్చారు.ఉపాధి హామీ పనులు కొనసాగుతున్న పని ప్రదేశంలో చలువ నీడ, తాగునీటి ఏర్పాట్లు ఉన్నాయా అని ప్రశ్నించి తనిఖీ చేశారు. ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని డిఆర్డిఓకు సూచించారు. కూలీలతో మాట్లాడుతూ ఎన్ని గంటల వరకు పనిచేస్తున్నారని ప్రశ్నించగా, 12 గంటల వరకు పనిచేస్తున్నామని బదులిచ్చారు.డి ఆర్డిఓ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్, విద్యుత్ శాఖ సూపరింటెంట్ ఇంజనీర్ రాజశేఖర్, డిఈ శ్రీనివాసులు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర వ్యవసాయ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- జిల్లా విద్యాధికారి గోవింద రాజు



**కృష్ణ, మార్చి 18 (జనం సాక్షి) :** మండలం ముడుమాల్ గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి నిజాముద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నారాయణ పేట జిల్లాలో ఉన్న నిలువు రాళ్ళు ఏవిధంగానైతే ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయే , అదేవిధంగా విద్యార్థులు కూడా పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి కృష్ణ మండలాన్ని జిల్లాలో మొదటి స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం పాఠశాలకు అన్ని సౌకర్యాలు కల్పించి పేద విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తునందున, విద్యార్థులంతా చక్కగా బడికి హాజరై చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో సైక్లింగ్, జిల్లా స్థాయిలో సైన్స్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మేడల్స్ అందజేసి అభినందించారు. అదేవిధంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి ఆనందించారు. ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా యంఈఓ అథితులను శాలువ, మెమెంటోలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏయంఓ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్, యాదయ్యశెట్టి, సురేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పి. నింగమ్మ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, పీఆర్టియూ జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్ రెడ్డి, రిటైర్డ్ జీహెచ్యం రాఘవేంద్ర రావు, ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్, ఈరన్న, శ్రీనివాస్ రావు, బిటియం ఫౌండేషన్ సభ్యులు వెంకట్ గౌడ్, యండి సోఫీ, చెన్నయ్ గౌడ్, ఉపాధ్యాయులు కుర్మన్న, మాధవి, గాయత్రి, శ్రీనివాస్, రమేష్, తిమ్మప్ప, మీనా, కలిమొద్దిన్, నరేందర్, అజయ్, భారతి, రవికుమార్, ఆస్మా నిషాత్, జ్యోతి, పద్మావతమ్మ, గ్రామ ప్రజలు,విద్యార్థుల తల్లిదండ్రులు, నృత్య కళాకారులు, మధ్యాహ్న భోజన సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నిమ్జ్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలి



- నిమ్జ్ పూర్తయితే జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- కలెక్టరేట్‌లో రెవిన్యూ,నిమ్జ్ ప్రత్యేక అధికారితో కలెక్టర్ సమీక్ష

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 18 (జనం సాక్షి) :** జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ ఏర్పాటు కోసం అవసరమైన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో నిమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, జహీరాబాద్ ఆర్డీవో, తహసిల్దార్‌లతో కలెక్టర్ నిమ్జ్ భూసేకరణపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ ఏర్పాటుతో మారుమూల ప్రాంతాలైన జహీరాబాద్ నియోజకవర్గాల రూపురేఖలు మారిపోతాయి అన్నారు. నిమ్జ్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నిమ్జ్ ఏర్పాటుకు భూములు ఇచ్చిన వారికి నష్టపరిహారం అందించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై ఆయా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకు ఆయా మండలాలలో గ్రామాల వారీగా చేసిన భూసేకరణ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎంత సేకరణ చేయాల్సి ఉంది అన్న వివరాలను కలెక్టర్ ఆయా మండలాల రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాలలో ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు వేగవంతంగా చేసి నిమ్జ్ ప్రాజెక్టు సకాలంలో ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఆర్డిఓ రామ్ రెడ్డి, తహసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులు వారం రోజులలో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, మార్చి 18 (జనం సాక్షి) :** జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు.మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉపాధి హామీ పనుల క్రింద చేపట్టిన సి.సి రోడ్లు నిర్మాణపు పనుల పురోగతిపై మండలాల వారిగా ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులలో పూర్తి నాణ్యత, పారదర్శకత పాటించడంతో పాటు, ప్రతి పనికి సంబంధించిన వివరాలను అందుబాటులో ఉంచాలని అన్నారు. మండలాల వారీగా పూర్తయిన పనుల జాబితా ఎఫ్‌టిఓ జనరేషన్, పెండింగ్‌లో ఉన్నవి, పురోగతిలో ఉన్న పనులను నిర్దేశిత సమయంలో ఎంబి రికార్డింగ్, ఎఫ్‌టిఓ జనరేషన్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పనిలో మెటీరియల్, లేబర్,మిషన్ వినియోగం వివరాలు స్పష్టంగా ఉండాలని,రోజువారీ పనుల నివేదికను సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అన్ని పనులకు సంబంధించిన ఎం బి రికార్డింగ్ పూర్తయ్యాక వెంటనే ఆన్‌లైన్ ద్వారా అప్లోడ్ చేయాలనీ అన్నారు. స్వయంగా ఫీల్డ్ విజిట్ నిర్వహించి పనుల నాణ్యతను పరిశీలిస్తానని, నిబంధనల ప్రకారం పనులు జరుగుతున్నాయా లేదా అన్నది పర్యవేక్షిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, పంచాయతీ రాజ్ ఈ.ఈ దామోదర్ రావు, డి.ఈలు,ఎ.ఈలు, తదితరులు పాల్గొన్నారు.

## వెట్టిచాకిరి చేస్తున్నా కనీస వేతనం అమలు చేయరా..

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 18 (జనం సాక్షి) :** అంగన్వాడీలు వెట్టిచాకిరి చేస్తున్న కనీస వేతనం అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు.మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రం లో మున్సిపల్ పార్క్ దగ్గర రెండో రోజు కొనసాగిన అంగన్వాడీల వంట వరకు కార్యక్రమం కు ఆయన హాజరై మద్దతుగా మాట్లాడారు.పసిపిల్లలకు గర్భిణి బాలింతలకు ఎన్నో సేవలందిస్తున్న అంగన్వాడీలకు కనీస అవసరాలు తీర్చే విధంగా ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు.పీఎం శ్రీ,నూతన విద్యా విధానం మోడల్ కేంద్రాలంటూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని దీనిని అంగన్వాడీలు ఐక్యంగా ఎదురుకోవాలని పిలుపునిచ్చారు.నూతన విద్యా విధానంతో పేదలకు విద్య దూరమవుతుందని కార్పొరేట్ శక్తులకు వ్యాపారంగా మారుతుందని విద్యలో కాసాయికరణ పెరిగి మతోన్మాద విధానా నెలవుగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రాటివిటీ అమలు చేయాలని పర్మినెంట్ చేయాలని కోర్టులు తీర్పులు ఇచ్చినప్పటికిని వాటిని అమలు చేసేందుకు ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం దారుణమని విమర్శించారు. పెరుగుతున్న ధరలు కనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం 18000 కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయంలో అంగన్వాడి పోరాటాల పైన తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించిన గుర్రాలతో తొక్కించిన తమ పోరాటాన్ని అంగన్వాడీలు వదలలేదని తమ కోరికలను సాధించుకున్నారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరి 13 నెలలు గడుస్తున్న అంగన్వాడికి ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం అంగన్వాడీలను మోసం చేయడమేనని విమర్శించారు.మినీ అంగన్‌వాడీ టీచర్ల 10 బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు.మంత్రి సీతక్క హామీ మేరకు అంగన్వాడి టీచర్ కు పదవీ విరమణ బెనిఫిట్ రెండు లక్షల రూపాయలు హెల్పర్కు లక్ష రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.అంతకుముందు సిఐటియు నాయకులు అంగన్వాడి యూనియన్ నాయకులు వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామారెడ్డి ,జిల్లా కార్యదర్శి బాల్ రామ్ , అంగన్వాడి యూనియన్ నాయకులు పుష్ప రాధమ్మ నారాయణమ్మ ప్రసంగించారు.బడ్జెట్ సమావేశంలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు 18 వేలు కనీసవేతనం నిర్ణయించి అమలుచేయాలని, ఆన్‌లైన్ పనులతో మనసిక ఒతిడి పెరుగుతున్నదన్నారు.ఆరోగ్య సమస్యలు ఎక్కువవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ధర్నా శిభిరం దగ్గరకు వచ్చిన తహాశీల్దార అమరేందర్ కృష్ణకు వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రం అందజేసారు. కళావతి, చంద్రకళ, రమాదేవి సత్యమ్మ, బుగ్గమ్మ, విజయలక్ష్మి, పద్మ, తదితరులతోపాటు 800 మంది అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్‌ల జోలికి వెళ్లొద్దు

- ఎస్పీ యోగేష్ గౌతం



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 18 (జనం సాక్షి) :** యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమ్ యాప్‌ల జోలికి వెళ్లోదని నారాయణపేట జిల్లా ఎస్పి.యోగేష్ గౌతం అన్నారు. బెట్టింగ్‌లకు అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్సలలో బెట్టింగ్‌కి పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ నేటి సమా జంలో సాంకేతిక పరిజ్ఞానం,సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగింది, ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు అన్నారు. మోసపూ రిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారు,ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారనిఅన్నారు.తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందు పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాల బారిన పడుతున్నారు, బెట్టింగ్ యాప్ లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయ టకు రావడం ఇబ్బంది అవు తుందన్నారు, యాప్ నిర్వా హకుల నుండి బెదిరింపులు వస్తాయి అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థు లు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌కి బానిసలుగా మరి అప్పులపాలై ప్రాణాలకు మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టు కుంటున్నారన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫు న్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని అన్నారు.వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు.అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్‌కి పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లు ఆయా యాప్ నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది ఫెక్ లింక్స్‌తో వ్యక్తిగత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈఅక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, ఇటు వంటి కార్యకలాపాలపై వెంట నే డయల్ 100 కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు.జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్ , ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# తాగునీటి సమస్య లేకుండా చూడండి

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి)

జిల్లాలో త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలక్టరేట్ సమావేశ మందిరంలో క్రిటికల్ హ్యాబిటేషన్ లపై జిల్లా సంబంధిత అధికారులతో కలిసి సమావేశం నిర్వహించి పలు విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను పటిష్టం చేయాలని, లీకేజీలను వెంటనే సరిచేయాలని బోర్లు, పంపుల మరమ్మతులు చేయాలని, నీటి వనరులను గుర్తించాలని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను వేగ వంతం చేసి, నీటి సరఫరాలో గల లోపాలను సరిదిద్దాలన్నారు. అదేవిధంగా లీకేజీలు, మరమ్మతులు ఏవైనా ఉంటే వాటిని గుర్తించి వెంటనే వాటిని సరి చేయాలన్నారు. బోర్లు, పంపుల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా నీటి వనరులు బోరు బావులను గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. నీటిని సంరక్షించే అవసరం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పించాలన్నారు. అత్యవసర సమయాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసే విధంగా చూడాలన్నారు. వీటిపై ఎప్పటికప్పుడు నీటి సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించాలాన్నారు.




సకాలంలో గ్రామాలు, మున్సిపాలిటీల్లో నీటి సమస్యను గుర్తించి వెంటనే నివేదికలు అందించాలని పేర్కొన్నారు. నీటి లీకేజీ లను ఎప్పటికప్పుడు నియంత్రించేల పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న త్రాగు నీటి పంపులు, బోరు బావుల మరమ్మత్తు పనులు ఎప్పటికప్పుడు పరిష్కరించి అదిలాబాద్ రూరల్, ఉట్నూర్, నార్నూర్, ఇంద్రవెల్లి, గాదిగూడ, సిరికొండ, బజార్ హత్నూరు లలోని క్రిటికల్ హాబిటేశన్ లలో నీటిఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పంప్ హౌస్, బోర్ వెల్స్, బావులు, మిషన్ భగీరథ పైప్ లైన్ లికేజీలను వెంటవెంటనే గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 18 (జనం సాక్షి)



ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలలో భాగంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 38 కేంద్రాలలో 8423 మంది విద్యార్థులకు గాను 8243 మంది విద్యార్థులు హాజరు కాగా, 180 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. ఇందులో 7140 మంది విద్యార్థులు జనరల్ అభ్యర్థులకు గాను 6999 మంది హాజరు అయ్యారని, 141 మంది గైర్ హాజరు అయ్యారని, వొకేషనల్ కోర్సులో 1283 మందికి గాను 1244 మంది హాజరు కాగా 38 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారని తెలిపారు. మంగళవారం జరిగిన పరీక్షలలో ఏ విద్యార్థి కూడా మాల్ ప్రాక్టీసు క్రింద బుక్ చేయబడలేదని తెలిపారు.

## నేషనల్ మార్ట్‌లో చోరీ



ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి)

ఆదిలాబాద్ జిల్లా మావల మండలంలోని టీచర్స్ కాలని ఏరియాలో ఓ ఫంక్షన్ హాల్ పక్కనే ఉన్న నేషనల్ మార్ట్ లో మంగళవారం అర్ధరాత్రి సమయంలో దొంగలు దొంగ తనానికి పాల్పడ్డారు. ఉదయం యదావిధిగా మార్ట్ తెరవడానికి వచ్చిన షాపు సిబ్బంది దొంగతనం జరిగిన దృశ్యాన్ని చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే డీఎస్పీ జీవన్ రెడ్డి, సీఐ ఫనిదర్ చోరీ జరిగిన ప్రాంతానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. మార్టు లోపల అమర్చిన సీసీ కెమెరాలను ఒక్కొకటిగా పరిశీలించారు. ఈ సంధర్బంగా పోలీసులు మాట్లాడుతూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.




## రౌడీ షీటర్లపై నిరంతర నిఘా పెట్టండి

ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి)

: రౌడీ షీటర్లు ఓపెన్ చేసిన వారిపై నిరంతర నిఘా పెట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. అక్రమ రవాణాలను పూర్తిగా అడ్డుకట్ట వేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం బేలా మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో పరిశీలించిన జిల్లా ఎస్పీకి మొదటగా ఎస్సై దివ్యభారతి సిబ్బందితో కలిసి జిల్లా పలికారు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఒక మొక్కను నాటారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనా పరిశీలించిన కేసులో వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారుల ఫిర్యాదులపై పక్కాగా దర్యాప్తు జరిపి తగిన న్యాయం త్వరగా చేకూరే విధంగా కృషి చేయాలి. పోలీస్ స్టేషన్ మహారాష్ట్ర తో సరిహద్దు కలిగిన ఉన్నందున అశాంతిని కార్యకలాపాలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించాలి. మండల కేంద్రంలో ప్రజలు సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలి. అక్రమంగా రవాణా జరిగే వాటిని పూర్తిగా అడ్డుకట్ట వేయాలి. పోలీస్ స్టేషన్లో సిబ్బంది ప్రతి ఒక్కరికి అన్ని రకాల విధులను కేటాయిస్తూ నిష్ణాతులను చేయాలని సూచించారు. రౌడీ షీటర్లు ఓపెన్ చేసి వారిని నిరంతరం పరిశీలిస్తూ ఉండాలి. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు కే ఫణిధర్, డి సాయినాథ్, ఎస్సైలు దివ్యభారతి, ముజాహిద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వన్ నేషన్ , వన్ ఎలక్షన్‌తో దేశానికి ఎంతో మేలు

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ బొంతల కళ్యాణ్ చంద్ర**

కరీంనగర్ బ్యూరో, మార్చి 18 (జనంసాక్షి) :



వన్ నేషన్ , వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల) ఎన్నికల నిర్వహణ తో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు చేపట్టడం వల్ల దేశానికి లాభమే తప్ప నష్టం లేదని, పైగా ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వన్ నేషన్ , వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కార్యక్రమం మహాత్మా నగర్ లోని శ్రీ తపాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. జమిలి ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చులు తగ్గించి, అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కమిటీ పేర్కొందన్నారు. కమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని, అనంతరం 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచన ఉంద న్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బోనాల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను త్వరగా పూర్తి చేయాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల ప్రతినిధి మార్చి 18 (జనంసాక్షి)



: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో చేపట్టిన మెటీరియల్ కంపోనెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్, డిప్యూటీ ఈ.ఈ.లు, ఎ.ఈ.ఈ.లతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద 43 కోట్ల రూపాయల వ్యయంతో మెటీరియల్ కంపోనెంట్ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఇప్పటి వరకు 22 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో సి.సి. రోడ్లు, గ్రామపం చాయతీ కార్యాలయ భవనాలు, అంగన్వాడీ కేంద్ర భవనాలు, పాఠశాలల ప్రహారీగోడలు, పశువుల పాకలు, మేకల షెడ్లు, ఇంకుడు గుంతలు, నర్సరీలు తదితర పనులు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 2 వేల 50 పనులు మంజూరు కాగా ఇప్పటి వరకు 1 వేయి 617 పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగతా పనులను ఈ నెల 20వ తేదీ లోగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ రామ్మోహన్‌రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లాంగ్ వాల్ ప్రాజెక్టు ప్రతిపాదన విరమించుకోవాలి.



బెల్లంపల్లి, మార్చి 18, (జనంసాక్షి)

శాంతి ఖని గని లాంగ్ వాల్ ప్రాజెక్టు ప్రతిపాదన విరమించుకోవాలని శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట సమితి నాయకులు సింగరేణి సీఎండీ బలరాం నాయక్ కు వినతిపత్రాన్ని అందజేశారు. శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు ద్వారా ప్రభావిత గ్రామలైన బట్వాన్ పల్లి, పెర్కపల్లి, అకెనపల్లి, లింగాపూర్, తాళ్ల గురిజాల గ్రామాల్లో భూగర్భ నీటి వనరులు తీవ్రంగా పడిపోయి, ప్రభావిత గ్రామాల ప్రజల ప్రధాన జీవనాధారమైన వ్యవసాయానికి సాగునీరు అందక ప్రభావిత గ్రామాలు జీవనాధారం కోల్పోయి గ్రామాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నందున, వెంటనే శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు శాశ్వతంగా రద్దు చేసి ప్రభావిత గ్రామాలను రక్షించాలని వినతిపత్రంలో వివరించారు. దీనికి సింగరేణి సీఎండీ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రామగోని అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సింగతి రవి, గౌరవ అధ్యక్షుడు గోమాస శ్రీనివాస్, సభ్యుడు సింగతి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచండి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ బ్యూరో, మార్చి 18(జనం సాక్షి)

జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచాలనీ జిల్లా కలెక్టర్ అధికారులతో అన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,ఏపీఓలతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎన్ఆర్ఈజీఎస్ ) పనుల్లో వేగం పెంచి కూలీల సంఖ్య వంద శాతం హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, మార్చి 31 లోపు జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా జరుగుతున్న పనులు కాలువ పూడికతీత, చెక్ డ్యాం నిర్మాణం, ఇంకుడు గుంతలు, తదితర అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సాల్ టోప్పో, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఎంపీడీవోలు ఏపీ ఓలు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## పనులు అసంపూర్తిగానే మిగిలాయి

**సమస్యలపై అసెంబ్లీలో పాలకుర్తి ఎమ్మెల్యే ప్రసంగం**

పాలకుర్తి, మార్చి 18 (జనంసాక్షి)



పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మంగళవారం అసెంబ్లీలో ప్రసంగించారు. పాలకుర్తి మండలంలోని గత ప్రభుత్వం చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన పనులు అసంపూర్తిగానే మిగిలాయని వెల్లడించారు. నియోజకవర్గ కేంద్రమైన పాలకురిలో గత నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన బస్ స్టాండ్ లో సౌకర్యాలు లేమితో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం బస్టాండ్ మరమ్మత్తు కోసం నిధులు మంజూరుచేసి అభివృద్ధి పనులు చేపట్టాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. పెద్దవంగర మండలం కొత్తగా ఏర్పడి తొమ్మిదేండ్లు గడిచిన ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాలకు స్వంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని వాటిని నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని సభ దృష్టికి తీసుకువచ్చారు.

## సుద్దరేవుల ఆన కట్టకు గండి

**వృధాగా పోతున్న సాగునీరు**

**ఇబ్బందులు పడుతున్న రైతన్నలు**





చెన్నారావుపేట, మార్చి 18 (జనం సాక్షి):

మండలంలోని పాపయ్యపేట గ్రామ శివారులో ఉన్న సుద్దరే వుల ఆనకట్టకు గండి పడి సాగునీరు వృధాగా పోతున్న సంఘటన మంగళవారం వెలు గులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... గ్రామ శివారులోని సుద్దరేవుల ఆనకట్ట కింద పాపయ్యపేట గ్రామానికి చెందిన రైతుల వ్యవసాయ భూములు సుమారు 400 ఎకరాలకు పై చిలుకు ఉన్నాయి. రైతులు ఆనకట్ట దాటి వెళ్లి తమ వ్యవసాయ భూముల్లో వరి పంటలను సాగు చేశారు. ఈ భూముల వద్దకు వెళ్లాలంటే ఆనకట్ట దాటి వెళ్లాల్సి ఉంది. రైతులు ఆనకట్టలోని నీటిలో నుండి దాటి వెళ్లాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారు. గత కొద్దిరోజుల క్రితం పైపులు వేసి వాటి పై నుండి మట్టిని పోసి రైతులు వెళ్లేందుకు కట్టలాగా దారిని ఏర్పాటు చేశారు. ఆనకట్ట వరద ఉధృతికి కట్ట తెగి గండి పడింది. దీంతో సాగు నీరంతా వృధాగా పోతుందని ఆయకట్టు రైతులు ఆవేదన చెందుతున్నారు. అంతేకాక తమ పంట పొలాల వద్దకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సాగునీరు వృధాగా పోకుండా గండిని పూడ్చివేసి వ్యవసాయ భూముల వద్దకు రాకపోకలు సాగే విధంగా చూడాలని కోరుతున్నారు.

## స్మశానవాటికలో డంప్ యార్డు తొలగింపుకు మంత్రి పొంగులేటి కి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి వినతి

అల్వాల్, మార్చి 18(జనంసాక్షి):



మచ్చ బొల్లారం హిందూ స్మశానవాటికలో అక్రమం గా ఏర్పాటు చేసిన డంప్ యార్డును తొలగించాలని కోరుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. చాలా కాలంగా స్థానిక ప్రజలు ఈ డంప్ యార్డు వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయనే ఆందోళనతో వారు జేఏసీ ఏర్పాటుచేసి బల్దియాపై పోరాటం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి డంప్ యార్డును సందర్శించి పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్నారు. అధికారులతో సమావేశమైన ఆయన, హిందూ స్మశాన వాటిక నుంచి డంప్ యార్డును తొలగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కానీ, సమస్యకు పరిష్కారం దొరక కపోవడంతో స్వయంగా ప్రజలతో కలిసి చెత్తలో కూర్చొని ధర్నా నిర్వహించారు.

ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఆయన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అలాగే, తుర్కపల్లిలో ఆర్‌యుబి నిర్మాణం కోసం ఐదు గుంటల ప్రభుత్వ స్థలాన్ని రైల్వే శాఖకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## 10వ తరగతి విద్యార్థిని అదృశ్యం

జవహర్ నగర్, మార్చి 18: ( జనంసాక్షి )



జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 19 ఏళ్ల యువతి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై తల్లి పలపర్తి నయోమి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాల ప్రకారం, పలపర్తి సోఫియా (19), జెడ్పీహెచ్ఎస్, దమ్మాయిగూడలో 10వ తరగతి చదువుతోంది. మార్చి 17న ఉదయం 8:00 గంటలకు, తన హాల్ టికెట్ తీసుకోవడానికి పాఠశాలకు వెళు తున్నట్లు ఇంట్లో తెలిపింది. ఆమె అన్నయ్య స్కూల్ వరకు వదిలివచ్చిన తరువాత, తండ్రి మధ్యాహ్నం 12:30 గంటలకు ఆమెను తీసుకురావడానికి వెళ్లగా, ఆమె స్కూల్‌కు రాలేదని తెలిసింది. కుటుంబసభ్యులు అన్ని తెలిసిన ప్రాంతాల్లో వెతికినా, ఎలాంటి సమాచారం లభించలేదు. తల్లి నయోమి తెలిపిన వివరాల ప్రకారం, సోఫియాకు మానసిక స్థిరత్వం తక్కువగా ఉండేదని, అలాగే ఇంటికి ఎదురుగా నివసించే శ్రీ అవినాష్ తరచుగా ఆమెతో మాట్లాడుతూ ఉండేవాడని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, ఆమె కూతురి అదృశ్యంపై అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల కొరడా..

- కొందరికి నోటీసులు, మరికొందరి పనిముట్లు స్వాధీనం
- తూతూ మంత్రంగా పనులు నిలిపివేత
- టౌన్ ప్లానింగ్ అధికారులపై నిర్మాణదారులు ఆగ్రహం
- పనిముట్లను ఎనిసార్లు తీసుకెళ్తారంటు ప్రశ్నించిన నిర్మాణాదారులు
- టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలతో 111
- జీవోలో అక్రమ నిర్మాణాలు



**శంషాబాద్, మార్చి 18 (జనంసాక్షి) :** శంషాబాద్ మున్సిపాలిటీ 111 జీవో పరిధిలో అక్రమ నిర్మాణాలపై కొరడా జులిపించిన మున్సిపల్ అధికారులు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాయల్ విల్లా, మధురానగర్, బృందావన కాలనీ, రాళ్లగూడ, ఊటుపల్లి, తదితర ప్రాంతాల్లో 111 జీవో కు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలతో నిర్మాణాలు జోరు అందుకున్నాయి. పలువురు ఫిర్యాదుల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు రాయల విల్లాలో అక్రమ నిర్మాణాలపై కొరడా జులుపించారు. నిర్మాణదారులు టౌన్ ప్లానింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు పనిముట్లు తసుకెళ్తారు. మళ్లీ మీరే తెచ్చి ఇస్తారు. ఏంటిది పరిస్థితి, 111 జీవోని సాకుగా చూపి తమ నిర్మాణాలను ఆపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతా తమే చూసుకుంటామని చెప్పినా టౌన్ ప్లానింగ్ అధికారులు, మరి ఇప్పుడు నిర్మాణంలో ఉన్న ఇంటి పనిని ఎన్నిసార్లు నిలుపుదల చేస్తారని టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నించారు. తూతు మంత్రంగా పనులను నిలిపివేశారు. ఇంటి నంబర్ల కోసం మున్సిపల్ అధికారులు లక్షల్లో వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. రాయలవిల్లాలో నిర్మాణాలు చేపడుతున్న యజమానులకు టౌన్ ప్లానింగ్ అధికారులు కొందరికి నోటీసులు జారీ చేశారు. మరికొందరి పనిముట్లను తీసుకెళ్లారు. 111 జీవో పరిధిలో అందరికీ ఒకే న్యాయాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు అమలు పరచడం లేదని నిర్మాణదారులు వాపోయారు. ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇచ్చిన వారి పనిముట్లను తీసుకెళ్లారు. మిగతా వారికి తూతూ మంత్రంగా నోటీసులను అందజేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని నిర్మాణదారులకు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఒకే తీరు ఒకే న్యాయాన్ని అమలు పరచడం లేదని నిర్మాణదారులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. 111 జీవోలో నిర్మాణాలపై శాశ్వత పరిష్కారం కల్పించాలన్నారు.

# సూర్యాపేట మార్కెట్ అభివృద్ధికి కృషి

- ఆర్యవైశ్యులకు అండగా నిలిచిన మాజీ మంత్రి ఆర్డీఆర్
- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 18 (జనంసాక్షి) :** సూర్యాపేట మార్కెట్ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య పొలిటికల్ కమిటి చైర్మన్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని ఘనంగా సన్మానించారు.జిల్లా కేంద్రంలోని రవి మహల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సన్మాన సభలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులతో మార్కెట్ కమిటీ చైర్మన్ గా తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. సూర్యాపేటలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ గా మీలా సత్యనారాయణను రెండు సార్లు నియమించారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆర్యవైశ్యుల వ్యాపారాలకు అండగా నిలిచారని అన్నారు.తమపై దుష్ప్రచారం చేస్తున్న వారిని నమ్మవద్దని అన్నారు. తాము ఆర్యవైశ్యులకు అనేక పదవులు ఇచ్చామని, ఆర్యవైశ్యుల వ్యాపారాలకు తాము అండగా ఉంటామన్నారు.గతంలో పబ్లిక్ క్లబ్ ను ఆదాయ మార్గంలో నడిపించామని, దుకాణాలు నిర్మాణం చేయడంతో పాటు ఇండోర్ స్టేడియం నిర్మాణం చేసి పబ్లిక్ క్లబ్ ఆదాయం పెంచామని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఎటువంటి సమస్యలు వచ్చిన వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉండాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో పార్టీ కార్యకర్తలను, నాయకులను కాపాడుకుంటూ వారికి అండగా కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్ లు ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ,ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్ ద్వారా మనిషి ప్రాణాలను కాపాడిన వైద్యుడికి సత్కారం



**దేవరకొండ, మార్చి 18 (జనంసాక్షి) :** దేవరకొండ పట్టణంలోని వినాయక హాస్పిటల్ కు చెందిన డాక్టర్ మద్ది విజయ్ కుమార్ (క్లినికల్ కార్డియాలజిస్ట్) కు మంగళవారం పట్టణ యువకులు పూలు,శాలువలతో ఘనంగా సత్కారించారు. సోమవారం గుండెపోటుతో కుప్పకూలిన వ్యక్తిని సిపిఆర్ చేసి ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడి ప్రముఖులచే ప్రశంసలు అందుకున్నారు. వ్యక్తిగత జీవితాలను సైతం ప్రక్కన పెట్టి నిత్యం రోగుల ఆరోగ్యం, ప్రాణాలే సర్వంగా భావించి నిస్వార్థ సేవలు చేస్తున్న ప్రాణదాతల సేవలు వెలకట్టలేనివని యువకులు కొనియాడారు. వాస్తవానికి దేవరకొండ పట్టణంలో వైద్య వృత్తి కత్తి మీద సాములా అయిందని, వెనుకబడిన గిరిజన ప్రాంతంలో ఇలాంటి గొప్ప డాక్టర్లు ఉండడం మనందరి అదృష్టంగా భావించాలని అన్నారు. సన్మాన కార్యక్రమంలో అజ్మీర్, అల్తాఫ్, ఇలియాస్, ఇంతియాస్, మహేష్ లు ఉన్నారు.

## దండం పెట్టి అడుగుతున్న నీళ్లు ఇవ్వండి



**హుజురాబాద్, మార్చి 18 (జనం సాక్షి) :** హుజురాబాద్ నియోజకవర్గం లోని చివరి ఆయకట్ట ఉన్న గ్రామాలకు సాగు కోసం నీళ్లు అందించాలని దండం పెట్టి అడుగుతున్నానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆయన హుజురాబాద్ నియోజకవర్గాన్ని ఉద్దేశించి మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలోని శ్రీరాములపల్లి, అంబాల, శనిగరం, గూనిపర్తి, మాదన్నపేట్, లక్ష్మీపూర్, గోపాల్ పూర్, తదితర గ్రామాల్లో నీళ్లు రాక వేలాది ఎకరాలు ఎండిపోతున్నాయని అన్నారు. చివరి ఆయకట్ట గ్రామాలకు వెంటనే నీళ్లు అందించాలని అనేకసార్లు ఇరిగేషన్ సి.ఈ, డీ. ఈ తో మాట్లాడిన ప్రయోజనం లేదని అన్నారు. దయచేసి డిబిఎం 21, 22, 23, 24 ద్వారా వెంటనే ఈ ప్రాంతాలకు నీళ్లు అందించాలని ఆయన అన్నారు. అదేవిధంగా డిబీఎం జమ్మికుంట మండలంలోని వావిలాల నగురం, నాగారం, తోపాటు ఇల్లంతకుంట మండలం బూజునూరు సీతంపేట పాతర్ల పెల్లి మరువను పెల్లి భోగం పాడుకు నీళ్లు అందడం లేదని, 29 ఎల్ ద్వారా వెంటనే ఈ గ్రామాలకు కూడా నీళ్లు అందించేలా చర్యలు చేపట్టాలని అన్నారు.

## శైలో బంకర్ సమస్యకు బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణం



**కల్లూరు, మార్చి 18 (జనం సాక్షి) :** సీతారామ ప్రాజెక్ట్ కాలువల్లో భూములు కోల్పోయిన యాతాలకుంట భూ నిర్వాసితులకు బిఆర్ఎస్ ప్రభుత్వం గత 5 ఏళ్లుగా బకాయి ఉందని, డిప్యూటి సీఎం బట్టి విక్రమార్క సహకారంతో రూ.15 కోట్లు పరిహారం వారికి అందించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి తెలిపారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ కు 36 డిస్ట్రిబ్యూటరి ఛానెల్స్ ఉన్నాయని మరో 758 ఎకరాల భూమి కాలువలకు అవసరం ఉందనీ తెలిపారు. అయితే గతంలో నిర్మించిన ఎన్ టి ఆర్ వరద కాలువకు సంభందించిన కట్టు కాలువలు, డిస్ట్రిబ్యూటరి కెనాల్స్, ఫీడర్ ఛానెల్స్ ఉన్నాయి, ఇప్పటికే ఎన్ టి ఆర్ కెనాల్ సహా గ్రీన్ ఫీల్డ్ హై వే, సీతారామ ప్రాజెక్ట్ లకు వ్యవసాయ భూములు కోల్పోయమని రైతులు బాధపడుతున్న దృష్ట్యా పాత ఎన్ టి ఆర్ కెనాల్ నే మరమ్మత్తులు చేసి వినియోగించుకుంటే కొత్తగా భూసేకరణ చేసే సమయం, ప్రభుత్వానికి సుమారు రూ.200 కోట్ల ఆర్థిక భారం తగ్గుతుందని, రైతులు కూడా భూమి కోల్పోకుండా సుమారు 38750 ఎకరాలకు సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు అందజేయవచ్చని, ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించాలని కోరారు.

# మాట ప్రకారం బీసీ బిల్లు

- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**భువనగిరి కలెక్టరేట్, మార్చి 18 (జనం సాక్షి) :** ఇచ్చిన మాట ప్రకారం బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన ఘనత తమ పార్టీదేనని, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు దేశంలో జన గణన చేశారు , ఎన్నడు లేని విధంగా శాస్త్రీయంగా కుల గణన చేసిన తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. పట్టుదలతో రాష్ట్ర ముఖ్యమంత్రి ,మంత్రులు పనిచేసి బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సాధించినట్లు వెల్లడించారు. ప్రజల ఆకాంక్ష కలుగును గా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతున్నట్లు స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన 42 శాతం బీసీ బిల్లును,రాష్ట్రంలోని బిజెపి కి చెందిన ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులు ప్రధానమంత్రి మోదీ అపాయింట్మెంట్ తీసుకొని, పార్లమెంటులో 2/3 వంతు మెజారిటీతో ఆమోదింప చేయడానికి కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో బడుగు బలహీన వర్గాల కోసం పాటు పడుతూ వారి అభివృద్ధిపై తమ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని వివరించారు.

## తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ చారిత్రక ముందడుగు



**చింతకాని, మార్చి 18 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ నేడు బిల్లు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి బిసి సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కి, ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి,మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి,పొంగులేటి శ్రీనివాసరెడ్డి రికి ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ హారిక నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భం ఆమె మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రతిపాదిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడం చరిత్రాత్మకమని బీసీలకు మద్దతుగా కాంగ్రెస్ ఉందని చెప్పడానికి రిజర్వేషన్ల పెంపే నిదర్శనమని ఇది రాష్ట్రంలో మరియు దేశవ్యాప్తంగా సామాజిక న్యాయాన్ని సాధించేందుకు పోరాటం చేస్తున్న అన్ని బీసీ సంఘాల సమిష్టి విజయమని బీసీల హక్కుల కోసం కృషి చేస్తున్న వారందరికీ ఇది గర్వకారణం అని అన్నారు. ఈ బిల్లు ద్వారా స్థానిక సంస్థలు, విద్యా మరియు ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కలగనుండటం ఒక చారిత్రక ముందడుగు అని, ఇది దేశవ్యాప్తంగా బీసీ సామాజిక న్యాయ ఉద్యమానికి బలాన్ని చేకూర్చే మైలురాయిగా నిలుస్తుంది ఆమె అన్నారు.

## అనాథలైన వృద్ధులపై మానవ మృగాల దాడి



**గద్వాల్ రూరల్, మార్చి 18 (జనంసాక్షి) :** గద్వాల మండలం చెనుగోనిపల్లి గ్రామం నందు వృద్దులపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు.అనాదులైన వృద్దులపై మానవమృగాలు దాడి చేయడంతో తీవ్రంగా గాయాలయ్యాయి. గాయపడిన వారిని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒకరికి కండ్లు కనపడవు. మరొక్కరికి మతిస్థిమితం లేదు.వయో వృద్దులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలంటూ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉపాధిహామీ, పంచాయతీరాజ్ పనులు వేగవంతం చేయాలి

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 18 (జనం సాక్షి) :** ఉపాధిహామీ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో గ్రామాలలో చేపట్టిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం జిల్లాలో గ్రామీణాభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో మినీ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఇప్పటికే ప్రారంభమైన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువు అయిన ఈ నెల 24లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాలలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్ల పనులను, ఈ గడువులోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎండిపోయిన పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

- నష్టపరిహారం అందించాలని రైతుల డిమాండ్



**పెన్‌పహాడ్, మార్చి 18 (జనం సాక్షి) :** ప్రజా సమస్యలపై 13 వయస్సుఏళ్ల నాటి నుండే ఉద్యమాలలో పాల్గొన్నానని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దుబ్బ తండ, మెగ్యా తండా గ్రామాలలోని ఎస్సారెస్పీ కాలువ కింద సాగుచేసి ఎండిపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వానికి రైతుల గోడు పట్టడం లేదని రైతుల ఉసురు తగులుతుందని అన్నారు అసెంబ్లీలో రుణమాఫీ రైతు భరోసా, ఆత్మీయ భరోసా ఎన్నికలకు ముందు ప్రకటించిన ఆరు గారంటీలతోపాటు 420 హామీలపై మాట్లాడినందుకే తనను సస్పెండ్ చేశారని సస్పెండ్ చేసినందుకు మాత్రను ప్రజా సమస్యలు తీరవని ప్రజా సమస్యలు పరిష్కరించే వరకు తన పోరాటం ఆగదని అన్నారు కెసిఆర్ ముఖ్యమంత్రిగా పాలనలు మండలంలోని చివరి భూముల వరకు కాళేశ్వరం జలాలను ఎస్సారెస్పీ కాలువల ద్వారా రెండు పంటలకు నీటిని అందించి అత్యధికగా సాగుబడి కిందకి తీసుకోవడం జరిగిందని పైనుంచి బి ఫాం తెచ్చుకొని పదవులు పొందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల సమస్యలు ఎలా తెలుస్తాయని తనలాగా ఈ ఎండిపోయిన పొలాలను రైతుల బాధలను స్వయంగా వచ్చి చూస్తే తప్ప తనకు అర్థం కాదని నోటికొచ్చిన మాట మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్,మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం,మాజీ జెడ్పీటీసీ జిడి భిక్షం,మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారామరెడ్డి, నాయకులు తూముల ఇంద్రసేనారావు, మిర్యాల వెంకటేశ్వర్లు, బిట్టు నాగేశ్వరరావు, కొండేటి సుధాకర్, షేక్ షరీఫుద్దీన్, నేమ్మాది నగేష్, భూక్యా సైదా నాయక్, జతు నాయక్, రాధాకృష్ణ, గోపి, సైదులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు దాచుకున్న సొమ్మునే ఇవ్వాలంటున్నాం

**పాలకుర్తి, మార్చి 18 (జనంసాక్షి) :** రాష్ట్రంలో ఉద్యోగులకు ఇవ్వాల్సిన డీఏ బకాయిలను, దాచుకున్న సొమ్మను మాత్రమే అడుగుతున్నా మని గొంతెమ్మ కోరికలు కావని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయనిక్కడ మాట్లాడుతూ అదికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినప్పటికి డీఏ బకాయిలు, పీఆర్సీ అమలు అడుగొద్దని అవి కావాలంటే నెల నెలా జీతాలివ్వ లేమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిం చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరింపబడనప్పటికీ ప్రభుత్వానికి సహకరిస్తున్నామని తెలిపారు.

# భరోసా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 18 (జనం సాక్షి) :** సంగారెడ్డి లోని భరోసా కేంద్రాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భరోసా కార్యాలయంలో కౌన్సిలింగ్ రూమ్, మెడికల్ రూమ్, లీగల్ సపోర్ట్ రూమ్, వీడియో కాన్ఫరెన్స్ రూమ్ రికార్డ్ లను తనిఖీ చేశారు. భరోసా కేంద్రం ప్రారంభమైన నాటి నుండి పోక్సో, అత్యాచార కేసులలో బాధిత మహిళలకు అందించిన సేవలను, నిర్వహించిన కౌన్సిలింగ్స్, భరోసా సిబ్బంది నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. పోక్సో, అత్యాచార, ఇతర మహిళా సంభందిత కేసులలో భాదితులను హక్కు చేర్చుకొని వారిలో ధైర్యాన్ని నింపాలని అన్నారు. భాదిత మహిళను వెన్నంటి ఉండి వారికి అందించవలసిన మెడికో లీగల్ సేవలను సత్వరమే అందేలా చూడాలని అన్నారు. అవసరమైన కేసులలో హోమ్-విజిట్ చేసి కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు. మహిళా సంభందిత నేరాల గురించి వివిధ స్కూల్స్, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర ఉమెన్ సేఫ్టీ అంశాల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. భరోసా సిబ్బంది పనితీరు బాగుందని, వారు అందించిన సేవలను అభినందిస్తూ.. డ్యూటిపరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురాలని సూచించారు. ఈ విజిటింగ్‌లో సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, భరోసా కో-ఆర్డినేటర్ దేవలక్ష్మి, భరోసా సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం నిరుద్యోగ యువతకు వరం




**భువనగిరి కలెక్టరేట్, మార్చి 18 (జనం సాక్షి) :** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాస్ పథకం వరం లాంటిదని బిసి సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మూతి శ్రీకాంత్ గౌడ్ వెల్లడించారు. యువత కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వినూత్న పథకం అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిరుద్యోగ యువత జీవితాలలో వెలుగులు నింపేందుకు, పథకాలు ప్రవేశపెట్టాలని చేస్తున్న కృషిలో భాగంగా "రాజీవ్ యువ వికాసం" ను అమల్లోకి తెచ్చిందని శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి పథకం ఎంతగానో దోహదపడుతుంది అని అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ల కు రుణం మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం గా అభివర్ణించారు. అందుకుగాను ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు అకౌంట్ నెంబర్, పాస్ ఫోటో,మొబైల్ నెంబర్, ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే అవకాశం చేసుకోవాలని సూచించారు. నిజమైన నిరుద్యోగులకు ఈ పథకం అందాలనే లక్ష్యంతో ప్రజల పథకంగా దీనిని ముఖ్యమంత్రి పేర్కొన్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలని ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. యువ వికాస పథకాన్ని ఉపయోగించుకుని యువత ఉపాధి కల్పించుకోవాలని శ్రీకాంత్ కోరారు.

# నిర్మాణాల పనుల ప్రక్రియ వేగవంతం చేయాలి



**భువనగిరి కలెక్టరేట్ ,మార్చ్ 18 (జనం సాక్షి) :** ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను, వేగవంతం చేయాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ ల కు,యమ్ పిఓలతో ఇందిరమ్మ ఇండ్లు, త్రాగు నీరు, పన్ను వసూళ్లు, ఎల్ఆర్ఎస్‌లపై అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలసి మండలాల వారిగా సమీక్షించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాలోని కుటుంబ వివరాలను పరిశీలించాలన్నారు. అర్హులైన నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించే విధంగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారందరూ గడువు లోగా తమ ప్లాట్లు రేగులరెట్కజ్ చేసుకోవాలన్నారు. ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రాయితీని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ శోభారాణి,రెవిన్యూ డివిజనల్ అధికారులు, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి డి.ఆర్.డి.వో నాగిరెడ్డి , హౌసింగ్ పీడీ విజయసింగ్, హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు టి. నాగేశ్వర రావు, ఎం. శ్రీ రాములు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విపణి

## ఐపీఓకు అమెజాన్..

### చర్చలు మొదలుపెట్టిన ఇ-కామర్స్ దిగ్గజం!





అమెరికాకు చెందిన ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ దేశీయంగా తొలి పబ్లిక్ ఇష్యూకు రావాలని యోచిస్తోంది.తన భారత్ యూనిట్‌ను స్టాక్ మార్కెట్లో లిస్ట్ చేయాలని చూస్తున్నట్లు సమాచారం. దీని కోసం చర్చలు ప్రారంభిం చిందని ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. జేపీ మోర్గాన్‌తో పాటు, భారతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకులతో అమెజాన్ చర్చలు ప్రారం భించిందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీనికోసం గత వారంలో 8-10 బ్యాంకులను ఆహ్వానించిందని సమాచారం.దేశీయ ఇ-కామర్స్ సంస్థలు మాత్రమే ఇన్వెంటరీ మోడల్‌ను కలిగిఉండడానికి భారత్ నిబంధనలు అనుమతిస్తాయి. అప్పుడు వేగంగా డెలివరీలను పూర్తి చేసేందుకు, షిప్పింగ్ ఖర్చుల్ని ఆదా చేసేందుకు వీలు పడుతుంది. విదేశీ సంస్థలు కొనుగోలుదారులు, విక్రేతల మధ్య మధ్యవర్తిగా పనిచేసే మార్కెట్‌ప్లేస్ మోడల్‌గా మాత్రమే వ్యవహరించాల్సి ఉంటుంది. ఐపీఓకు రావడం ద్వారా డేటా లోకలైజ్ చేయడంతో పాటు, ఇన్వెంటరీ మోడల్‌ను కూడా కలిగిఉండొచ్చన్నది అమెజాన్ ఆలోచనగా ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు ఇ-కామర్స్ మార్కెట్ వాటాలో ఫ్లిప్‌కార్ట్ కంటే అమెజాన్ కాస్త వెనకపడి ఉంది. ముఖ్యంగా మెట్రోయేతర నగరాలపై దృష్టిసారించడం ద్వారా ఫ్లిప్‌కార్ట్ కస్టమర్ల బేస్‌ను పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. అలాగే, 2025 చివరిలో లేదా 2026 ప్రారంభంలో ఐపీఓకు రానుంది.

## సూచీలు పైపైకి..

### భారీ లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ 22,800 పెరుగుదల



**ముంబయి(జనంసాక్షి):**దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు దేశీయంగా ఫైనాన్షియల్, మెటల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది.దీంతో వరుసగా రెండోరోజూ సూచీలు లాభపడ్డాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 1200 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 22,800 ఎగువన ముగిసింది. అన్ని రంగాల షేర్లు లాభాల్లో ముగిశాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌లో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్క సెషన్‌లో రూ.6.85 లక్షల కోట్లు పెరిగి రూ.400.03 లక్షల కోట్లకు చేరింది.సెన్సెక్స్ ఉదయం 74,608.66 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,169.95) లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,385.76 గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1131.31 పాయింట్లు లాభపడి 75,301.26 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 325.55 పాయింట్ల లాభంతో 22,834.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 27 బలపడి 86.54గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో జొమాటో, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టాలు చవిచూశాయి. అతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.11 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు ధర 3034 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.నిన్నటి అమెరికా మార్కెట్లతో పాటు, నేడు ఆసియా మార్కెట్లలో ర్యాలీ కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్లలోనూ అది ప్రతిబింబించింది. చైనా ఉద్దీపన చర్యల కారణంగా హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 2 శాతం మేర లాభంతో మూడేళ్ల గరిష్ఠానికి చేరింది.అమెరికాతో కొనసాగుతున్న వాణిజ్య యుద్ధాల నేపథ్యంలో చైనా తీసుకున్న ఉద్దీపన చర్యలకు దిగింది. వినియోగాన్ని పెంచేందుకు అక్కడి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీంతో ఆ దేశం నుంచి మెటల్‌కు డిమాండ్ పెరుగుతుందనే అంచనాలతో ఆ రంగ స్టాక్స్ లాభపడ్డాయి.వాణిజ్య యుద్ధభయాలతో చాలాకాలంగా మార్కెట్లు నష్టాల్లోనే ట్రేడయ్యాయి. వరుస నష్టాల నేపథ్యంలో చాలా కంపెనీల స్టాక్స్ ఆకర్షణీయంగా ఉన్నాయని విశ్లేషకులు తమ అభిప్రాయాలు వ్యక్తంచేయడం మార్కెట్‌కు కలిసొచ్చింది.భారత వాణిజ్యలోటు మూడున్నర ఏళ్ల కనిష్ఠానికి దిగడం మార్కెట్‌కు సెంటిమెంట్‌ను బలపరిచింది. 2025 ఆర్థిక సంవత్సరంలో క్యూ3లో జీడీపీ వృద్ధి 6.2 శాతంగా నమోదు కావడం, పారిశ్రామిక ఉత్పత్తి లో 5.1 శాతం పెరుగుదల, స్థూల పన్ను వసూళ్లలో 16 శాతం పెరుగుదల, రిటైల్ ద్రవ్యోల్బణం 3.6 శాతానికి తగ్గడం సానుకూల అంశాలు మార్కెట్ ర్యాలీకి కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.




## త్వరలో టాటాలోనూ ధర మోతే

2025, ఏప్రిల్ నుంచి ఎలక్ట్రిక్ వాహనాలతో సహా తన ప్రయాణీకుల వాహన ధరలను పెంచాలని యోచిస్తున్నట్లు టాటా మోటార్స్ మంగళవారం తెలిపింది. పెరుగుతున్న ఖర్చుల ప్రభావాన్ని పాక్షికంగా భర్తీ చేయడానికి ఈ ధరల సర్దుబాటు చేపట్టబోతున్నట్లు సంస్థ పేర్కొంది.మోడల్, వేరియంట్‌ను బట్టి పెంపు పరిధి మారుతుందని టాటా మోటార్స్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఏడాది జనవరి లోనే, కంపెనీ తన ప్రయాణీకుల వాహన పోర్ట్‌ఫోలియో ధరలను 3 శాతం వరకు పెంచింది. టాటా మోటార్స్ వివిధ రకాల ప్యాసింజర్ వాహనాలను విక్రయిస్తోంది. వాటిలో రూ.5 లక్షల నుంచి రూ.25.09 లక్షల ధరల (ఎక్స్-షోరూమ్ ఢిల్లీ) వరకు ఎలక్ట్రిక్ వాహనాలు కూడా ఉన్నాయి. టాటా మోటార్స్ తన వాణిజ్య వాహనాల శ్రేణి ధరలను సైతం వచ్చే నెల నుంచి 2 శాతం వరకు పెంచనున్నట్లు సోమవారం తెలిపింది. మారుతి సుజుకీ ఇండియా కూడా తన మొత్తం మోడల్ శ్రేణి ధరలను 4 శాతం వరకు పెంచాలని యోచిస్తున్నట్లు ఇప్పటికే తెలిపింది.




## స్టార్‌లింక్‌కు పన్ను పోటు




శాటిలైట్ ఇంటర్నెట్ సేవల కోసం అపర కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో దేశీయ అగ్రగామి టెలికాం సంస్థలు ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే.దీంతో మరికొద్ది రోజుల్లో భారత్‌లో స్టార్‌లింక్ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. అయితే, దీనికి అనుమతులిచ్చేం దుకు కేంద్రం కఠిన షరతులు విధించినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. తాజాగా 'పన్ను' సవాళ్లు కూడా ఎదురవుతున్నట్లు తెలుస్తోంది.భారత్‌లో స్టార్‌లింక్ సేవలకు స్పెక్ట్రమ్ పన్ను విధించే అవకాశాలున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది. ఈ పన్ను విధిస్తే దేశంలో శాట్‌కామ్ వెంచర్‌కు సర్వీస్ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. దేశీయ నెట్‌వర్క్ ప్రొవైడర్లయిన రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియాకు కొన్నేళ్ల క్రితమే ఈ స్పెక్ట్రమ్ పన్నును రద్దు చేసిన సంగతి తెలిసిందే.దేశంలో స్టార్‌లింక్ సేవల ద్వారా కంపెనీకి వచ్చే ఏజీఆర్ పై దాదాపు 3శాతం స్పెక్ట్రమ్ వినియోగ రుసుము విధించే అంశంపై కేంద్రం యోచిస్తున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. " వేలానికి బదులుగా శాటిలైట్ ఆపరేటర్లకు నేరుగా స్పెక్ట్రమ్‌ను కేటాయిస్తున్నందున.. ఈ వినియోగ ఛార్జీలు వర్తిస్తాయి. అంటే.. టెల్కోలు చెల్లించే 8శాతం లైసెన్సు ఫీజు మాత్రమే కాకుండా.. శాట్‌కామ్ ఆపరేటర్లు స్పెక్ట్రమ్ కోసం అదనపు ఛార్జీలు కట్టాల్సి ఉంటుంది. అది ఏజీఆర్‌పై 3శాతం కంటే ఎక్కువ కూడా ఉండొచ్చు. ఇందుకు సంబంధించిన తుది రేట్లపై చర్చలు జరుగుతున్నాయి" అని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.ప్రస్తుతం ఈ ఛార్జీలు, శాటిలైట్ స్పెక్ట్రమ్ కేటాయింపు కాలవ్యవధి వంటి అంశాలు ట్రాయ్ వద్ద చర్చల దశలో ఉన్నాయి. వీటి అనంతరం స్పెక్ట్రమ్ కేటాయింపు కోసం ట్రాయ్ తన ప్రతిపాదనలను టెలికాం విభాగానికి పంపుతుంది. అక్కడ పరిశీలన తర్వాత డిజిటల్ కమ్యూనికేషన్స్ కమిషన్‌కు పంపిస్తారు. డీసీసీ అనుమతులు పొందిన తర్వాత కేబినెట్ ఆమోదించాల్సి ఉంటుంది.

## సీనియర్ సిటిజన్‌లకు మెరుగైన వడ్డీ రేట్లు




బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు..రిస్క్‌కు దూరంగా ఉండేవారికి, ముఖ్యంగా సీని యర్ సిటిజన్లకు మెరుగైన పెట్టుబడి ఎంపికగా కొనసాగుతున్నాయి. సాధారణ డిపాజిటర్లతో పోలిస్తే సీనియర్ సిటిజన్లు 0.50% వరకు అదనపు వడ్డీ రేటును పొందొచ్చు. మార్కెట్ హెచ్చుతగ్గులతో సం బంధం లేకుండా సీనియర్ సిటిజన్లు తమ పెట్టుబడి మొత్తాన్ని రక్షించుకోవడానికి ఎఫ్‌డీ మీద అధిక ఆసక్తి చూపుతారు. డిపాజిట్‌పై రూ.5 లక్షల వరకు బీమా రక్షణ కూడా ఉంటుంది. రూ.5 లక్షలు దాటి డిపాజిట్ చేసేటప్పుడు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులతో పోలిస్తే, ప్రముఖ ప్రభుత్వ/ప్రవేట్ బ్యాంకులను ఆశ్రయించడం మంచిది.సీనియర్ సిటిజన్లకు వివిధ బ్యాంకులు ఆఫర్ చేసే వడ్డీ రేట్లు కింది పట్టికలో ఉన్నాయి.




## ఏకంగా తుపాకీతో ఆలయంలోకి ప్రవేశించిన మహిళ

### వైష్ణోదేవి ఆలయంలో భారీ భద్రతా వైఫల్యం..

జమ్మూలోని ప్రఖ్యాత ఆధ్యాత్మిక ప్రదేశం శ్రీ మాతా వైష్ణోదేవి ఆలయంలో భారీ భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. ఓ మహిళ భద్రతా తనిఖీలను దాటుకొని.. పిస్టోలుతో ఆలయంలోకి ప్రవేశించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మార్చి 15న ఓ మహిళ పిస్టోలుతో వైష్ణోదేవి ఆలయంలోకి ప్రవేశించింది. దీన్ని గమనించిన ఆలయ అధికారులు వెంటనే ఆమెను అదుపులోకి తీసుకొని ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆమెను ఢిల్లీ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న జ్యోతి గుప్తాగా గుర్తించారు. గడువు ముగిసిన లైసెన్స్డ్ గన్‌ను దేవాలయంలోకి తీసుకువచ్చినందుకు గాను ఆ మహిళపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆమె ఆలయం లోపలికి ప్రవేశించేవరకు భద్రతా సిబ్బంది ఎవరూ దానిని గుర్తించకపోవడంపై భక్తులు విమర్శలు వ్యక్తంచేస్తున్నారు.

## క్షేమంగా తిరిగి రా..

- **సునీతా విలియమ్స్ రాక కోసం ఎదురుచూపులు..**
- **పూర్వీకుల గ్రామంలో యజ్ఞం**




అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ ఎట్టకేలకు భూమికి తిరుగు పయనమయ్యారు.దీంతో సునీతా రాక కోసం భారత్‌లోని ఆమె పూర్వీకుల గ్రామం ఎదురుచూస్తోంది. ఆమె తిరిగి వచ్చిన క్షణాలను పండగలా చేసుకునేందుకు సన్నద్ధమవుతోంది.గుజరాత్‌లోని ఝులాసన్‌లో సునీతా విలియమ్స్ పూర్వీకులు ఉంటున్నారు. తన రాకపై ఆమె సోదరుడు దినేష్ రావల్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. "నా సోదరి సునీతా రాక కోసం మేమంతా ఎంతో ఎదురుచూస్తున్నాం. ఆమె తల్లి, సోదరి, సోదరుడుతో సహా భారత్‌లోని కుటుంబంలోని ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారు. ఆమె సురక్షితంగా పుడమికి చేరుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాం. మా సోదరి కోసం దేవాలయాలకు వెళ్లాం. ఇది మాకు చిరస్మరణీయమైన రోజు. దేశం గర్వించదగిన రోజు. సునీతా కోసం యజ్ఞం నిర్వహిస్తున్నాం" అని తెలిపారు.దాదాపు 9 నెలల పాటు అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్‌తో సహా మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ ఎట్టకేలకు భూమి మీదకు తిరిగి రానున్నారు. వ్యోమగాములను భూమ్మీదకు తీసుకొచ్చేందుకు అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్‌లోకి వీరు చేరుకున్నారు. అనంతరం ఈ వ్యోమనౌక అంతరిక్ష కేంద్రం నుంచి విడిపోయి పుడమికి తిరిగి బయల్దేరింది. స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ ఐఎస్ఎస్‌ను వీడే అన్‌డాకింగ్ దృశ్యాలను నాసా ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే సునీతా పూర్వీకుల గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

## జార్జ్ సోరస్ ట్రస్ట్ లబ్ధిదారుల సంస్థల్లో ఈడీ సోదాలు




అమెరికా ప్రముఖ వ్యాపారవేత్త జార్జ్ సోరోస్‌కు చెందిన ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ లబ్ధిదారుల సంస్థల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం సోదాలు నిర్వహిస్తున్నారు.విదేశీ మారక ఉల్లంఘనల నేపథ్యంలో బెంగళూరులో ఈ సోదాలు జరుగుతున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. ఓఎస్ఎఫ్‌కి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వస్తున్నాయని, ఈ నిధులను కొందరు లబ్ధిదారులు ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ మార్గదర్శకాలను ఉల్లంఘించి వినియోగించుకుంటున్నారనేది ప్రధాన ఆరోపణ. ఈనేపథ్యంలో ఈడీ అధికారులు లబ్ధిదారుల సంస్థల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలపై ఓఎస్ఎఫ్ ఇప్పటివరకు ఏ ప్రకటన చేయలేదు.పాక్ దురాక్రమణను చిన్న వివాదంగా మార్చేశారు... ఐరాసపై కేంద్ర మంత్రి మండిపాటు ప్రముఖ వ్యాపారవేత్త, వితరణశీలిగా పేరొందిన హంగేరియన్- అమెరికన్ జార్జ్ సోరోస్(92) ప్రపంచ కుబేరుల్లో ఒకరు. ఓపెన్ సొసైటీ ఫౌండేషన్స్ ద్వారా మానవ హక్కుల పరిరక్షణ కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. భారత్‌లో 1999 నుంచి దీని కార్యలాపాలు కొనసాగుతున్నాయి.

# జాతీయం అంతర్జాతీయం

## తప్పనిసరిగా తమిళ పేర్లు ఉండాల్సిందే

### పుదుచ్చేరి సీఎం




తమిళనాడు అధికారిక డీఎంకే పార్టీ, కేంద్రం మధ్య కొంతకాలంగా హిందీ భాష విషయంలో వివాదం కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో తమిళం మాట్లాడే ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్న కేంద్రపాలిత రాష్ట్రం పుదుచ్చేరి నుంచి కీలక ప్రకటన వెలువడింది. దుకాణాలు, వ్యాపార సముదా యాల సైన్‌బోర్డులపై పేర్లు తమిళంలో ఉండాల్సిందేనని సీఎం రంగస్వామి అన్నారు. ఈమేరకు సూచనలు చేస్తూ సర్క్యులర్ జారీ చేస్తామని చెప్పారు. పుదుచ్చేరి లో తమిళం, తెలుగు, మలయాళం, ఇంగ్లిష్, ఫ్రెంచ్ అధికారిక భాషలు. అయితే ఇక్కడ తమిళభాష మాట్లాడేవారి సంఖ్యే ఎక్కువ. ఇదిలా ఉంటే.. జాతీయ విద్యా విధానంలోని (ఎన్ఈపీ-2020) త్రిభాషా సూత్రంపై రాజకీయ దుమారం రేగుతోంది. కొత్త విధానంలో భాగంగా మూడు భాషలను విద్యార్థులు నేర్చుకోవాల్సిందేనని, అందులో రెండు భారతీయ భాషలు ఉండాలని కేంద్ర ప్రభుత్వం అంటుండగా.. హిందీని అందరిపై రుద్దడానికే కేంద్రం దీనిని తెరపైకి తెచ్చిందని కొన్ని రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఈ విషయంలో తమిళనాడు అగ్గిమీద గుగ్గిలమవుతోంది. ఈనేపథ్యంలో త్రిభాషా సూత్రంపై దేశవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. ఈక్రమంలోనే పుదుచ్చేరి నుంచి స్పందన వచ్చింది.ఇదిలాఉంటే.. కేంద్రం, తమిళనాడు డీఎంకే ప్రభుత్వాల మధ్య హిందీ గొడవ.. 'రూపీ' లోగో వివాదానికి దారి తీసిన సంగతి తెలిసిందే. ఆ రాష్ట్ర బడ్జెట్ లోగోలో ఇప్పటివరకు ఉన్న ? అనే లోగో స్థానంలో తమిళంలోని 'రూ' అనే తమిళ అక్షరాన్ని మార్చడమే ఇందుక్కారణం. భాష విషయంలో ఎంత దృఢంగా ఉన్నామో చెప్పడానికే ఈ మార్పు చేసినట్లు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ పేర్కొన్న సంగతి తెలిసిందే.

## పాక్ దురాక్రమణ కేవలం రెండు దేశాల వివాదం కాదు

సమితిని ఆశ్రయించాం. అప్పుడు వారు పాక్ దురాక్రమణను రెండు దేశాల వివాదంగా మార్చేశారు. అందులో పలు పాశ్చాత్య దేశాల పాత్ర ఉంది" అని ఆరోపణలు చేశారు. దాంతో భారత సార్వభౌమత్వాన్ని ప్రపంచం చూసే దృష్టిపై దీని ప్రభావం పడిందని మండిపడ్డారు. ప్రపంచ రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై చర్చించేందుకు 10వ 'రైసీనా డైలాగ్' సమావేశం ఢిల్లీలో జరుగుతోంది. ఇక్కడే మంత్రి స్పందించారు.కశ్మీర్ సమస్య విషయంలో తప్పుడు కథనాలు రూపొందించడంలో యూకే, కెనడా, బెల్జియం, ఆస్ట్రేలియా, యూఎస్ఏ కారణమని పరోక్షంగా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దాంతో భారత్ ఈ సమస్యను దౌత్యపరంగా పరిష్కరించుకోవడం క్లిష్టతరంగా మారిందన్నారు. అలాగే పాశ్చాత్య దేశాలు అనుసరించే ద్వంద్వ ప్రమాణాలను ఆయన ఎండగట్టారు. ఈసందర్భంగా భారత చరిత్రను అర్థం చేసుకోవాల్సిన ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. కశ్మీర్ సమస్యతో పాటు భారత స్వాతంత్ర్య పోరాటం.. అంతర్జాతీయ సంబంధాల విషయంలో తమ విధానాన్ని ప్రభావితం చేసిందన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా 1940ల్లో ప్రజాస్వామ్య దేశంగా ఉండాలని భారత్ నిర్ణయించుకుందని ఈసందర్భంగా గుర్తుచేశారు.

## రన్యారావు కేసులో కీలక విషయాలు వెలుగులోకి..

- వెల్లడించిన డీఆర్ఐ



దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తరలిస్తూ అరెస్టయిన కన్నడ నటి రన్యారావు కేసు అనేక మలుపులు తిరుగుతుంది.ఈ కేసును దర్యాప్తు చేస్తున్న డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు మరిన్ని కీలక విషయాలు వెల్లడించారు. రన్యారావు ముందుగా తనను ఇందులో బెదిరించి ఇరికించారని..తనకేమీ సంబంధం లేదని తప్పించుకోవడానికి ప్రయత్నించారని అన్నారు. అయితే దర్యాప్తులో భాగంగా ఈ అక్రమ రవాణాలో కొన్నేళ్లుగా ఆమె ప్రధాన పాత్ర పోషించినట్లు తెలుస్తోందని పేర్కొన్నారు.ఈ కేసులో మరో నిందితుడుగా ఉన్న హెూటల్ వ్యాపారి తరుణ్‌రాజ్ రన్యారావు స్నేహితులని అధికారులు పేర్కొన్నారు. వీరిరువురు 2023లో దుబాయ్‌లో విరా డైమండ్స్ ట్రేడింగ్ ఎల్ఎల్‌సీ అనే ట్రేడింగ్ కంపెనీని స్థాపించారని.. నాటి నుంచి వ్యాపార భాగస్వాములుగా కొనసాగుతూ దీనిని నిర్వహిస్తున్నారని అన్నారు. తన కుటుంబానికి ఉన్న పలుకుబడిని ఉపయోగించి ఆమె తన వ్యాపారాన్ని అంతర్జాతీయంగా విస్తరించినట్లు తెలిపారు. వీరికి బ్యాంకాక్, జెనీవాలోని ప్రముఖ బంగారు వ్యాపారవేత్తలతో సత్సంబంధాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. వారి నుంచి బంగారు కడ్డీలను కొనుగోలు చేసి..దుబాయ్ ఖాతాల ద్వారా విదేశీ కరెన్సీలో డబ్బు చెల్లించేరని తెలిపారు. మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి దుబాయ్‌లోని బ్యాంక్ ఖాతాల ద్వారా రన్యారావు చేసిన విదేశీ లావాదేవీలు, కస్టమ్స్ డిక్లరేషన్‌లను పరిశీలిస్తున్నట్లు డీఆర్ఐ అధికారులు వెల్లడించారు. బంగారాన్ని ఎలాంటి అవాంతరాలు లేకుండా తరలించే విషయంలో ఆమె సవతి తండ్రి సీనియర్ ఐపీఎస్ అధికారి కె.రామచంద్రరావు పాత్ర ఉన్నట్లు ఆరోపణలు రావడంతో ఆయనను విచారిస్తున్నట్లు పేర్కొన్నారు.

## మహారాష్ట్రలో ఉద్రిక్తతలు..

### పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధింపు

మహారాష్ట్రలోని శంభాజీ నగర్‌లోని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని డిమాండ్‌ల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. సోమవారం అర్ధరాత్రి నాగ్‌పుర్‌లోని పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో వీటిని అదుపు చేసేందుకు అధికార యంత్రాంగం ప్రయత్నిస్తుంది. నాగ్‌పుర్‌లోని పలు ప్రాంతాల్లో పోలీసులు కర్ఫ్యూ విధించారు. ఈమేరకు స్థానిక పోలీస్ కమిషనర్ రవీందర్‌కుమార్ సింగల్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.నాగ్‌పుర్ నగర పరిధిలోని కొత్వాలి, గణేశ్‌పేట్, లకడ్‌గంజ్, పచ్పావులి, శాంతినగర్, సక్కర్‌దర, నందన్‌వన్, ఇమామ్వాడ, యశోధర నగర్, కపిల్‌నగర్‌లలో కర్ఫ్యూ విధించారు. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని వెల్లడించారు. ఎవరైనా కర్ఫ్యూ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక, నాగ్‌పుర్‌లోని హంసపురి ప్రాంతంలో రెండు వర్గాల మధ్య అర్ధరాత్రి ఘర్షణలు జరిగాయి. కొందరు దుండగులు వాహనాలకు నిప్పంటించడంతో పాటు ఆ ప్రాంతంలోని నివాసాలు, షాపులను ధ్వంసం చేశారు. ఈ ఘటనల్లో దాదాపు 20 మంది గాయపడ్డారు. వారిలో 15 మంది పోలీసు సిబ్బంది ఉన్నారు. ఘర్షణకు కారకులైన 17 మందిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని తెలిపారు.సోమవారం మధ్యాహ్నం మహల్ ప్రాంతంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద బజరంగ్‌దళ్ కార్యకర్తలు నిర్వహించిన ప్రదర్శన అనంతరం సమస్య మొదలైంది. ఈ ప్రదర్శనలో ఓ వర్గానికి చెందిన మత గ్రంథాన్ని కాల్చారన్న వదంతులు వ్యాపించాయి. దీంతో మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సోమవారం మధ్యాహ్నానికల్లా కొత్వాలి, గణేశ్‌పేట్ ప్రాంతాల్లోనూ హింస చెలరేగింది. చిట్నిస్ పార్క్, శుక్రవారి తలావ్ ప్రాంతాల్లో అత్యధికంగా హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. సమస్యాత్మక గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జి చేశారు. మరోవైపు.. ఔరంగజేబు స్మారకం వద్ద భద్రతను అధికారులు కట్టుదిట్టం చేశారు. శంభాజీనగర్ జిల్లా ఖుల్దాబాద్‌లో ఉన్న సమాధి వద్దకు వెళ్లేవారు భద్రతా సిబ్బంది వద్ద రిజిస్టర్‌లో సంతకాలు చేయడంతోపాటు తమ గుర్తింపుపత్రాలను చూపించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

# పొన్నం కృషి ఫలితమే బీసీ రిజర్వేషన్ బిల్లు

**జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్.**

**కరీంనగర్ బ్యూరో, మార్చి 18 (జనంసాక్షి) :**



రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ లకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు శాసన సభ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం రోజు జిల్లా కాంగ్రెస్ , నగర కాంగ్రెస్, బీసీ సెల్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ వద్ద బాణాసంచా కాల్చి, స్థానిక ప్రజలకు, వాహనదారులకు మిఠాయిలు పంచి సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, రహ్మత్ హుస్సేన్ లతో పాటు పలువురు నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, నగర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ బోనాల శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఆమోదం పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఫలితమే అని పులి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో చేపట్టిన సంబరాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట కట్టుబడి ఉండే పార్టీఅని రాహుల్ గాంధీ జోడయాత్రలో భాగంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరంలోపే కుల గణన చేపట్టి బీసీ బిల్లుకి శాసనసభలో అసెంబ్లీ సాక్షిగా ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని దాని కృషి వెనక బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన విధానం అమోఘమని ప్రశంసించారు. ఇక మిగిలింది పార్లమెంటు బిల్లులో బిజెపి దాగుడుమూతలు మాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లుకి తక్షణమే ఈ సమావేశాల్లోనే అమలు చేయాలని లేకపోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ హౌస్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ , డిసిసి ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు శాయిరి దేవన్న, వరహాల చారి, పొతుగంటి శ్రీనివాస్, అధికార ప్రతినిధి మాచర్ల ప్రసాద్, నాయకులు వంగల విద్యాసాగర్, రామిడి తిరుపతిరెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, నాగుల సతీష్, రామిడీ రాజిరెడ్డి, లింగంపల్లి బాబు, ఎండి సలీముద్దీన్, మహమ్మద్ అహ్మద్ అలీ, నెల్లి నరేష్, మెతుకు కాంతయ్య, మల్లికార్జున రాజేందర్, నిహాల్ అహ్మద్, మాదాసు శ్రీనివాస్, ఆకుల నరసయ్య, మంద నాగేష్, రాచర్ల పద్మ, రోల్ల సతీష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, అజయ్, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

- **కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**
- **బాలికల రెసిడెన్షియల్ పాఠశాల తనిఖీ**

**బోధన్, మార్చి 18 ( జనంసాక్షి )**



ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా ప్రోత్సహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని కలెక్టర్ ఆరా తీశారు. మొత్తం 125 మందికి మంజూరు కాగా, వారిలో 25 మంది ఇళ్ల నిర్మాణాలను చేపట్టారని అధికారులు తెలిపారు. మిగితా లబ్ధిదారులు కూడా సత్వరమే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సభల ద్వారా అర్హులైన వారిని లబ్ధిదారులు గుర్తిస్తూ, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులు అందరూ సకాలంలో నిర్మాణ పనులు చేపట్టి ఇళ్లను నిర్మించు కునేలా తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ ఎడపల్లిలోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూంలను సందర్శించి బియ్యం, కూరగాయలు, పప్పు దినుసులు, వంట నూనె, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. కొత్త బియ్యం కావడం వల్ల వండిన అన్నం మెత్తగా అవుతోందని నిర్వాహకులు తెలుపగా, నాణ్యమైన బియ్యం కేటాయించేలా

చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కాగా, విద్యార్థినులకు మాంసాహారంతో కూడిన భోజనం అందించాల్సినపుడు చికెన్ కు బదులుగా మటన్ పెడుతున్నామని ప్రిన్సిపాల్ గంగాశంకర్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ వెంట ఎడపల్లి మండల తహశీల్దార్ దన్వాల్ నాయక్, ఎంపీడీవో శంకర్ నాయక్, కార్యదర్శి నగేష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గంగాశంకర్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# జీవవైవిధ్యం నేటి తక్షణావసరం



పర్యావరణ పరిరక్షణలో పిచ్చుకల పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**మార్చి 18 ( జనంసాక్షి )**

మంగళవారం ఉదయం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన ప్రపంచ పిచ్చుకల దినం 2025 కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై, మాట్లాడుతూ, పిచ్చుకలు పర్యావరణ మిత్రులని తెలిపారు. నేడు జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పర్యావరణ పరిరక్షణలో, జీవవైవిధ్యం కాపాడడంలో పిచ్చుకల పాత్ర కీలకమని, పిచ్చుకలు పర్యావరణానికి స్నేహితులుగా ఉపయోగపడుతూ మానవులకు ఎంతో మేలు చేస్తున్నాయని వారు తెలిపారు. కేవలం పిచ్చుకలనే కాదు మనతోపాటు ప్రకృతిలోని అన్ని జీవరాశులను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పెద్ద ప్రాణులు చిన్న ప్రాణులు అనే అంతరం లేకుండా అన్ని ప్రాణులను కాపాడుకోవడమే అసలైన మూల సూత్రంగా కార్యక్రమాలను చేపట్టుకోవాలని, దీనివలన విద్యార్థుల్లో ప్రతి ప్రాణిని కాపాడుకోవాలనే భావన పెంపొందుతుందని తెలిపారు. పిచ్చుకలు ఐకమత్యంగా ఉంటూ మనుషులకు గొప్ప సందేశాన్ని అందిస్తున్నాయని అన్నారు. పిచ్చుకల వంటి తదితర జీవులు లార్వాలను తిని జీవవైవిద్యానికి తోడ్పడుతూ ఆహార గొలుసు సమతుల్యంగా ఉండడానికి మూలం ఈ ప్రకృతిలోని చిన్న జీవులని వారన్నారు.

చిన్నప్పటినుండే విద్యార్థులకు పర్యావరణ స్పృహ కలిగించాలని ఉపాధ్యాయులను కోరారు.విద్యార్థులు తయారు చేసిన పోస్టర్, చిత్రలేఖనం ఆకట్టుకున్నాయని, అధిక సంఖ్యలో పిచ్చుక గూళ్ళ తయారీని చేసి వారిలో ఉన్న సృజనాత్మకతను బయటకు తీయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సహకరిం చిన పాఠశాల ఉపాధ్యా యులని అభినందిం చారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, మనిషి స్వార్థాన్ని తగ్గించుకోవాలని, చిన్న చిన్న ప్రాణులను సైతం కాపాడుకొని వాటి ద్వారా పర్యావరణ పరిరక్షణ చేసుకుంటూ దేశ సుస్థిరాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ప్రకృతిని కాపాడితే అది మనలను రక్షిస్తుందని వారు తెలిపారు. సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ, చిత్రలేఖనం, పోస్టర్ తయారీ, పిచ్చుక గూళ్ళ తయారీ పోటీలకు వివిధ పాఠశాలల నుండి 201 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ఈ కార్యక్రమం 10వ తరగతి పరీక్షల దృష్ట్యా మార్చి 20 కి బదులు మంగళవారం రోజున నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, గాజుల రవీందర్, కె.ఎస్. అనంతాచార్య, వంతడ్పుల ఆంజనేయులు, డాక్టర్ దివ్య పాల్గొన్నారు.



# కృత్యాధార పద్ధతి విద్యార్థులకు మేలు జరుగుతుంది

**ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్**

**వరంగల్ ఎంజీఎం, మార్చి 18(జనంసాక్షి):**



కృత్యాధార పద్ధతి విద్యార్థులకు బోధించడం వారికి మేలు జరుగుతుందని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు పి మధుసూదన్ అన్నారు. ట్రస్మా (వదుప్సా), సైన్స్ అకాడమీ, టెక్ మహేంద్ర ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు 4 రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. మంగళవారం నగరంలోని ఉర్సుగుట్ట వద్ద గల జేఎస్ఎం పాఠశాలలో ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ రమేష్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లలను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కృత్యాధార పద్ధతితో విద్యార్థులకు బోధించడం, వారికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు తమకు అందుబాటులో ఉన్న వస్తువులతో బోధించడం విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే ప్రైవేటు పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం ట్రస్మా కే సాధ్యమైందని ధీమా వ్యక్తం చేశారు. శిక్షణ తీసుకున్న ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు వారు నేర్చుకున్న శిక్షణ పద్ధతులతో బోధించి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ గా పి స్రవంతి, రిసోర్స్ పర్సన్స్ గా డాక్టర్ తుర్కీ, డాక్టర్ రేవతి,

డాక్టర్ సత్యానంద్, అబూబకర్, అమీర్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ టామీ, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులు సురేష్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చిక వెంకటేశ్వర్లు, ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ పంచకం నర్సయ్య, వర్ధన్నపేట మండల జోన్ ప్రధాన కార్యదర్శి హరికుమార్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, 60 మంది సైన్స్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాములోరి తలంబ్రాలు ఇంటి వద్దకే పంపిణీ

## బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్



**బోధన్, మార్చి 18 ( జనంసాక్షి )**

: భద్రాచలం రాములోరి తలంబ్రాలు టీజీ ఆర్టీసీ ద్వారా ఇంటి వద్దకే పంపిణీ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్ కోరారు. మంగళవారం బోధన్ డిపోలో తలంబ్రాల బుకింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భద్రాచలం సీతారాముల కల్యాణ వేడుకలను తిలకించని భక్తులకు స్వామివారి తలంబ్రాలను అందించాలనే ఉద్దేశంతో సంస్థ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు 150 రూపాయలు చెల్లించే భక్తులకు తలంబ్రాలను వారి ఇంటికి అందించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు బోధన్ డివిజన్ పరిధిలోని ఎడపల్లి 9989137251, బోధన్ 9000093214, సాలూర 9553055835, వర్ని 8520929896, రుద్రూరు 8374542876, కోటగిరి 9346793293 తదితర మండలాల ప్రతినిధులను సంప్రదించాలని బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఐ లక్ష్మణ్, ఎస్ఎం సుధాకర్, లాజిస్టిక్స్ డిఎంఈ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలకు, మిషన్ భగీరథ నీటి సరఫరాకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 18 (జనం సాక్షి)**



: ప్రభుత్వ మెడికల్ కళాశాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో మిషన్ భగీరథ, మెడికల్ కళాశాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు శాశ్వత ప్రాతిపదికన మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, కళాశాలకు అవసరమైన నీటి సరఫరాకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ఈ వేసవి కాలంలో ప్రస్తుతం అద్దెలో నడుస్తున్న హాస్టల్ లలో నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని మున్సిపల్ కమీషనర్ కు సూచించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ

ఎస్ఈ రాజేంద్ర కుమార్, డిప్యూటీ ఈఈ నవీన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శివ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జయప్రకాష్ లు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

## సిడిపిఓ ఈపి ప్రేమలత

**ఏటూరునాగారం, మార్చి 18 (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ సౌజన్యంతో కస్తూరిబాయి మహిళామండలి ఆధ్వర్యం లో ఏటూరునాగారం డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో యువతకు లైంగిక వ్యాధులపై అవగాహన సమావేశం జరిగింది. మొదటగా అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా బి రేణుక అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏటూరునాగారం ఐసిడిఎస్ఐ సిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ ఈపి ప్రేమలత మాట్లాడుతూ.. ప్రేమ, వ్యామోహం మాటున యువత చెడు దారిలో పయనించకుండా నిగ్రహశక్తిని పెంపొందించుకొని జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహం చేసుకొని జీవిత భాగస్వామితో మాత్రమే ఆనందంగా జీవించాలని, లేకుంటే అపరిచితులతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎయిడ్స్ వ్యాధికి గురయ్యే ప్రమాదం పొంచి ఉందని హితవు పలికారు. భారతదేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, యువత శారీరక సుఖాల కోసం పెడత్రోవ పట్టకుండా, లైంగిక విషయాల పట్ల అవగాహన పెంచుకొని, సన్మార్గంలో ప్రయాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం విశిష్ట అతిధిగా విచ్చేసిన నెహ్రూ యువ కేంద్ర వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల మాట్లాడుతూశారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజం కోసం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ రిసోర్స్ పర్సన్ గా కె జ్యోతి హాజరై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా హెచ్ఐవి /ఎయిడ్స్ వ్యాప్తి మార్గాలు, దాని నివారణ కొరకు పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు. అదేవిధంగా హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల సమాజం చులకన భావంతో చూడకుండా వారికి ఆత్మీయతను పంచాలని పిలుపునిచ్చారు. మరో రిసోర్స్ పర్సన్ డా ఆకులపెల్లి మధు ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు వివిధ అంశాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా మహిళా మండలి అధ్యక్షురాలు కొమరగిరి సామ్రాజ్యం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రోగ్రాం డా సిహెచ్ వెంకటయ్య, ఐటీడీఏ నుండి స్పోర్ట్స్ ఆఫీసర్ శ్యామలత, అడ్వకేట్ బానోత్ మహేందర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగము నుండి, ప్రొటెక్షన్ ఆఫీసర్, ఎన్ హరికృష్ణ, ఓఆర్డబ్ల్యు (ఎం)

బి రాజు, ఐసిటీసీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల అధ్యాపకుల బృందం పాల్గొన్నారు. అనంతరం వివిధ యువజన సంఘాల నుండి విచ్చేసిన బాధ్యులకు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు అందజేశారు.

# అంకితభావంతో పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 18 (జనం సాక్షి)**

అంకిత భావంతో పనిచేసి ఉన్నతాధికారుల మన్న నలు పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళ వారం తన ఛాంబర్ లో స్టాఫ్ నర్సులు, వాక్సిన్ కోల్డ్ చైన్ మేనేజర్ లుగా కాంట్రాక్టు పద్ధతిన నియామకపు ఉత్తర్వులను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం తో పాటు అంకిత భావంతో పనిచేసి అధికారుల మన్ననలు పొందాలని అన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద కాంట్రాక్టు పద్ధతిన 26 మందికి , వాక్సిన్ కోల్డ్ చైన్ మేనేజర్ గా ఒకరికి నియామకం పత్రాలు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య డా. చంద్రశేఖర్, సబ్ యూనిట్ ఆఫీసర్ చలపతి లు పాల్గొన్నారు.

# జయ నర్సింగ్ కాలేజీని సీజ్ చేసిన గ్రేటర్ అధికారులు

**మూడేళ్లుగా ఆస్తి పన్ను చెల్లించని వైనం...**

**వరంగల్ ఎంజీఎం, మార్చి 18(జనంసాక్షి) :**




మూడేళ్ళ గా మున్సిపల్ కార్పొరేషన్ కు బకాయి పడి ఉన్న ఆస్తి పన్ను రూ. 44 లక్షలు చెల్లించని కారణం గా కమిషనర్ ఆదేశాల మేరకు హన్మకొండ లోని జయ నర్సింగ్ కాలేజీని సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భం గా డిప్యూటీ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ జయ నర్సింగ్ కళాశాల యాజమాన్యం కోర్టులో కేసు కొనసాగుతుందని చెబుతూనే నర్సింగ్ కళాశాలను నడుపుతున్నారని గుర్తించిన బల్దియా పన్నుల అధికారులు బకాయి పడి ఉన్న పన్నులు చెల్లించాలని కోరుతూ రెడ్ నోటీస్ జారీ చేయడం జరిగిందని, అయినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో మంగళవారం ఉదయం నర్సింగ్ కళాశాల విద్యార్థులను సిబ్బందిని బయటికి పంపించి కళాశాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. బల్దియా కు చెందిన అధికారులు గత వారం రోజులుగా ప్రాపర్టీ టాక్స్ చెల్లింపు విషయంలో ఇప్పటికే సుమారు 356 ప్రాపర్టీలను సీజ్ చేయడం జరిగిందని, నగర ప్రజలు ప్రాపర్టీ మరియు నల్లా బకాయి

వెంటనే చెల్లించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఓ యూసుఫోద్దిన్, ఆర్ ఐ లు సురేష్, రజని, భరత్, చంద్ర శ్రీకాంత్ బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# 10 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

**ఖానాపూర్ మార్చి 18 (జనం సాక్షి)**



పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో కడమంచి లక్ష్మణ్ ఇంటి వద్ద అక్రమంగా నిలువ ఉంచిన 10 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే మంగళవారం ఫిర్యాది దారు ఫిర్యాదు మేరకు ఈ బియ్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. నిందితుడు నిరుపేద ప్రజల వద్ద తక్కువ ధరకు పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరకు వాటిని విక్రయించేందుకు ఆయన నివాస గృహ ప్రహరీ గోడ వద్ద సిద్ధంగా ఉంచినట్లు గుర్తించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వివరించారు.

# పాక్ క్రికెట్‌కు నిరాశే

- ప్రదర్శన క్రమంగా తగ్గుతోంది
- పీసీబీకి ఇంజమామ్ ఉల్ హక్ వార్నింగ్



దాదాపు అన్ని విభాగాల్లోనూ మార్పులు చేసినా పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌కు నిరాశే ఎదురవుతోంది. కెప్టెన్సీ, కోచింగ్, సెలక్షన్ కమిటీ, అడ్మినిస్ట్రేషన్ వంటి విభాగాల్లో గత రెండేళ్లుగా మార్పులు చేస్తోంది పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అయినా ఫలితాలు అనుకూలంగా రావడం లేదు. ఈ పరిస్థితిపై పీసీబీకి పాక్ మాజీ క్రికెటర్ ఇంజమామ్ ఉల్ హక్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చాడు. ఈ సమస్యకు త్వరలో పరిష్కారం ఆలోచించకపోతే దేశ క్రికెట్ గ్రాఫ్ మరింత దిగజారిపోతుందని హెచ్చరించాడు. "గత రెండేళ్లుగా పాకిస్థాన్ ప్రదర్శన క్రమంగా తగ్గుతోంది. సరైన దిశలో మనం పనిచేయకపోతే మరింత దగజారి పోయో ప్రమాదం ఉంది. మేనేజ్‌మెంట్, కోచ్‌లు, ప్లేయర్లను తరచూ మార్చడం వల్ల సమస్య పరిష్కారం కాదు. మనం ఎక్కడ తప్పు చేస్తున్నామో అని అందరూ కూర్చొని చర్చించాలి. ఇష్టమొచ్చినట్లు మార్పులు చేసే బదులు ఎక్కడ తప్పులు జరుగుతున్నాయో తెలుసుకోవాలి. జట్టులో ప్లేయర్లను ఎప్పటికప్పుడు మార్చడం వల్ల వారికి అవసరమైన కాన్ఫిడెన్స్ రాదు. అలా చేస్తే పరిస్థితి అలాగే ఉంటుంది." అని ఇంజమామ్ ఉల్ హక్ హెచ్చరించారు. ఇదిలా ఉంటే, అనుకున్నదొక్కటి అయినది ఒక్కటీ అన్నట్టుగా ఉంది పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పరిస్థితి. ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణతో లాభాలు వస్తాయనుకున్న పాక్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. టోర్నీ నిర్వహణతో పీసీబీకి రూ.700 కోట్లకు పైగా నష్టం వచ్చినట్లు తెలుస్తోంది. ఖర్చు చేసిన రూ.869 కోట్లలో 85శాతానికి పైగా నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఈ టోర్నమెంట్ మొత్తంలో సొంతగడ్డపై పాకిస్థాన్ ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడగలిగింది. లాహోర్‌లో తన తొలి మ్యాచ్‌లో ఓడిన పాకిస్థాన్ ఆ తర్వాత దుబాయ్‌లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి పాలైంది. ఇక స్వదేశంలో బంగ్లాతో ఆడాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. గ్రూప్ దశలోనే పాకిస్థాన్ కథ ముగిసింది. టీమ్ఇండియా కారణంగా ఫైనల్ మ్యాచ్ కూడా పాక్‌లో జరగలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం రావల్పిండి, లాహోర్, కరాచిలోని స్టేడియాలను పీసీబీ ఆధునీకరించింది. ఇందుకోసం అనుకున్న బడ్జెట్ కంటే 50 శాతం అనదంగా ఖర్చు చేసింది. టోర్నమెంట్ నిర్వహణతో భారీ నష్టాలు రావడం వల్ల పాక్ క్రికెట్ బోర్డు ఖర్చులు తగ్గించుకునే పనిలో పడింది. అందులో భాగంగా జాతీయ టీ20 ఛాంపియన్‌షిప్‌లో ఆటగాళ్ల మ్యాచ్ ఫీజును 90 శాతం తగ్గించింది. ఆటగాళ్లకు 5-స్టార్ సౌకర్యాలు ఇవ్వకుండా హాస్టల్స్‌లో బస ఏర్పాటు చేసింది పీసీబీ.

# రేపు ఐపీఎల్ జట్ల కెప్టెన్లతో బోర్డు సమావేశం



ఐపీఎల్ వారంలోకి వచ్చేశాం. ఈనెల 22 నుంచి మెగాటోర్నీ ప్రారంభం కాబోతోంది. కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ తో ఐపీఎల్ 2025 అధికారికంగా ప్రారంభం కాబోతోంది. అయితే అంతకన్నా ముందే ఈనెల 20న అన్ని జట్ల కెప్టెన్లతో సమావేశాన్ని బీసీసీఐ ఏర్పాటు చేయనుంది. ఈ సమావేశం బోర్డు హెడ్ క్వార్టర్ అయిన ముంబైలో జరుగుతుంది. క్రికెట్ సెంటర్లో నాలుగు గంటలపాటు ఈ కార్యక్రమం జరుగుతుంది. తొలి గంటలో ఈ సీజన్‌లోని మార్పులు గురించి, ఆ తర్వాత స్పాన్సర్లకు సంబంధించిన కార్యక్రమాలు, ఆ తర్వాత కెప్టెన్లతో ఫొటో షూట్ నిర్వహించనున్నారు. ఇక ఈ టోర్నీలో ఇప్పటికే అన్ని జట్ల కెప్టెన్ల ప్రకటన కూడా పూర్తయ్యింది. చెన్న సూపర్ కింగ్స్ ( కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్), రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (రజత్ పాటిదార్), సన్ రైజర్స్ హైదరాబాద్ (పాట్ కమిన్స్), ముంబై ఇండియన్స్ (హార్దిక్ పాండ్యా), గుజరాత్ టైటాన్స్ (శుభమాన్ గిల్), కోల్ కతా నైట్ రైడర్స్ (అజింక్య రహానే), లక్నో సూపర్ జెయింట్స్ (రిషభ్ పంత్), ఢిల్లీ క్యాపిటల్స్ (అక్షర్ పటేల్), రాజస్థాన్ రాయల్స్ (సంజూ శాంసన్), పంజాబ్ కింగ్స్ (కెప్టెన్ శ్రేయస్ అయ్యర్) ఐపీఎల్ 2025లో పాల్గొంటున్నాయి. ఐపీఎల్ షెడ్యూల్ గతంలోనే ప్రకటించారు. ఈసారి 74 మ్యాచ్ లను ఆడనున్నారు. అందులో 12 డబుల్ హెడర్లు అంటే ఒకేరోజు రెండు మ్యాచ్ లు ఉండనున్నాయి. తొలి డబుల్ హెడర్ ఆదివారం జరుగుతుంది. తొలి మ్యాచ్ లో సన్ రైజర్స్, రాజస్థాన్ మధ్య మ.3.30 గం.లకు మ్యాచ్ జరుగుతుంది. ఆ తర్వాత సా.7.30 గం.లకు చెన్నైతో ముంబై తలపడనుంది. ఆ తర్వాత వైజాగ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తో లక్నో సూపర్ జెయింట్స్ , మార్చి 25న అహ్మదాబాద్ లో గుజరాత్ తో పంజాబ్ ఆడనుంది. లీగ్ దశ ముగిశాక, ఫైనల్ కి వెళ్లే జట్లను నిర్ణయించే క్వాలిఫయర్-1, ఎలిమినేటర్ మ్యాచ్ లను ఈసారి హైదరాబాద్ లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ మైదానంలో నిర్వహిస్తున్నారు. మే20న క్వాలిఫయర్-1, తర్వాతిరోజు ఎలిమినేటర్ మ్యాచ్ లను నిర్వహిస్తారు. 23న కోల్ కతాలో క్వాలిఫయర్ -2ను నిర్వహిస్తారు. మే25న కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో ఫైనల్ మ్యాచ్ నిర్వహించున్నారు. చెన్నై, ముంబై చెరో ఐదు ట్రోఫీలతో లీగ్ లో అత్యంత విజయవంతమైన జట్లుగా నిలిచాయి. గతేడాది కప్పును కోల్ కతా నైట్ రైడర్స్ గెలుపొందింది. ఫైనల్లో సన్ రైజర్స్ ను ఓడించి మూడోసారి టైటిల్ ను కైవసం చేసుకుంది. ఇక 2016లో చివరిసారి కప్పు గెలిచిన సన్ రైజర్స్ హైదరాబాద్.. 2018, 2024లో రెండుసార్లు తుదిమెట్టుపై బోల్తా పడింది. దీంతో ఈసారి ఎలాగైనా కప్పు సాధించాలని పట్టుదలగా ఉంది. ఈసారి బ్యాటింగ్ ను మరింత బలంగా మార్చడంతోపాటు, బౌలింగ్ నూ పటిష్ట పరిచింది.

# తూచ్.. అది ఏఐ సృష్టి

**రోహిత్ శర్మకు నీతా అంబానీ లగ్జరీ కారు గిఫ్ట్!**

నీతా అంబానీ.. దాతృత్వ, సామాజిక సేవా కార్యక్రమాలతో నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. అలానే ఓవైపు రిలయన్స్ ఫౌండేషన్ బాధ్యతలు చూసుకుంటూనే.. మరోవైపు ఫ్రాంఛైజీ క్రికెట్ వ్యవహారాలూ చూసుకుంటుంటారు. అలానే పలు సందర్భాల్లో టీమిండియా అపురూప విజయాలను సాధించినప్పుడు, ఆటగాళ్లను అభినందించడంతో పాటు వారికి సత్కారాలు కూడా చేస్తుంటారు. అయితే తాజాగా ఆమె.. భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ సాధించడంతో కెప్టెన్ రోహిత్ శర్మకు అత్యంత ఖరీదైన బుగాటీ కారును బహుమతిగా ఇచ్చినట్లు నెట్టింట్లో ఫొటోలు వైరల్‌గా మారాయి. నీతా అంబానీ.. రోహిత్‌కు కారు గిఫ్ట్‌గా ఇచ్చినట్లు ఫొటోలు చక్కర్లు కొట్టడంతో, క్రికెట్ అభిమానులు ఆ ఫొటోలను మరింత షేర్ చేశారు. కానీ వాస్తవంగా ఆ వార్తలో నిజం లేదని తెలిసింది. ఆ ఫొటోలు పూర్తిగా ఏఐ సాయంతో రూపొందించినవని అని స్పష్టంగా తెలుస్తోంది. ఆ ఫొటోల్లో ఉన్న ముఖాలను చూస్తే అవి ఫేక్ అని అర్థమైపోతుంది. పైగా నీతా అంబానీ ఖరీదైన కారును బహుమతిగా ఇచ్చినట్లు మెయిన్ స్ట్రీమ్ మీడియాలోనూ వార్తలు రాలేదు. రిలయన్స్ నుంచి కూడా ఎటువంటి అధికార ప్రకటన రాలేదు. కాగా, ఈ మధ్య కాలంలో ఏఐ జనరేటెడ్ టూల్స్ ఫ్రీగా భారీగా అందుబాటులోకి రావడంతో.. ఇలాంటి మాయ ఫొటోలు ఎక్కువగా నెట్టింట్లో దర్శనమిస్తున్నాయి. ఇప్పుడు మాత్రం ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే ముంబయి ఇండియన్స్ లవర్స్ ఫేస్‌బుక్ పేజీ నుంచి ఈ ఖరీదైన కారు గిఫ్ట్‌కు సంబంధించిన ఫొటోలు బయటకొచ్చాయి.

# 43 ఏళ్ల వయసులోనూ.. ఫిట్‌నెస్

- బౌల్లర్లందరిపై ఆధిపత్యం చెలాయిస్తున్నాడు
- ధోని కంటే గొప్పోడిని నేను చూడలేదు
- ధోనీపై హర్భజన్ ప్రశంసల వర్షం




టీమ్ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పినా ఐపీఎల్‌లో మాత్రం కొనసాగుతున్నాడు. 43 ఏళ్ల వయసులోనూ అద్భుతమైన ఫిట్‌నెస్‌తో ఐపీఎల్‌లో ఫ్యాన్స్‌ను అలరిస్తున్నాడు. మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న ఐపీఎల్ 2025 సీజన్ కోసం మహీ ఫిబ్రవరిలోనే చెన్నైకి చేరుకొని రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. అయితే ఇటీవలే టీమ్ఇండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, ధోనీ ఓ వివాహ వేడుకలో కలుసుకున్నారు. ఈ క్రమంలో ధోనీతో జరిగిన సంభాషణ గురించి భజ్జీ తెలిపాడు. తాను ఇటీవలే ధోనీని ఓ ఫ్రెండ్ కుమార్తె వివాహ వేడుకలో కలిశానని హర్భజన్ సింగ్ వెల్లడించాడు. అప్పుడు ధోనీ చాలా ఫిట్‌గా, దృఢంగా కనిపించాడని చెప్పాడు. "ఈ వయసులో ఏం చేస్తున్నావు (ఫిట్‌నెస్‌ను ఉద్దేశించి), కష్టమే కదా' అని అన్నాను. 'అవును ఈ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం కష్టమే. కానీ, నేను చేయాలనుకుంటున్నది ఇదే. నేను దానిలో ఆనందాన్ని పొందుతాను. ఫిట్‌గా ఉంటూ ఆటను కొనసాగించాలనుకుంటున్నా" అని ధోనీ బదులిచ్చినట్లు హర్భజన్ సింగ్? చెప్పాడు.ఏడాది పొడవునా ఎలాంటి క్రికెట్ ఆడకుండా ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం అనేది చాలా కష్టమేనని భజ్జీ వ్యాఖ్యానించాడు. కానీ, అది ఎలా సాధ్యమో ధోనీ చేసి చూపిస్తున్నాడని కొనియాడాడు. దోనీ ఇతరుల కంటే మెరుగ్గా ఏదో చేస్తున్నాడని, నామమాత్రంగా జట్టులో కొనసాగడం లేదన్నాడు. తన బ్యాటింగ్‌తో ధోనీ బౌలర్లందరిపై ఆధిపత్యం చెలాయిస్తున్నాడని పేర్కొన్నాడు. "ఒకట్రెండు నెలలుగా ధోనీ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఎన్ని ఎక్కువ బంతులు ఆడితే ఆ స్థాయిలో సిక్సర్లు వస్తాయి. ధోనీ చెన్నైలో ప్రతిరోజూ 2-3 గంటలు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు.

# ఆర్‌సీబీ భవిష్యత్తు అతనే..

**పటీదార్‌పై కోహ్లీ ప్రశంసల జల్లు**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) నయా సారథి రజత్ పటీదార్‌పై ఆ జట్టు మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రశంసల జల్లు కురిపించాడు. రజత్ పటీదార్ ప్రతిభావంతమైన కుర్రాడని కొనియాడాడు. ఆర్‌సీబీ భవిష్యత్తు అతనేనని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ ముంగిట ఆర్‌సీబీ.. తమ నూతన సారథిగా యువ ప్లేయర్ అయిన రజత్ పటీదార్‌ను నియమించిన విషయం తెలిసిందే.అప్‌కమింగ్ సీజన్ నేపథ్యంలో ఆర్‌సీబీ సోమవారం.. చిన్నస్వామి స్టేడియంలో అన్‌బాక్స్ ఈవెంట్ నిర్వహించింది. అప్‌కమింగ్ సీజన్‌తో పాటు టీమ్ కాంబినేషన్ గురించి కోహ్లీ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఈ క్రమంలోనే రజత్ పటీదార్‌ను కొనియాడుతూ.. అతనికి మద్దతుగా నిలవాలని ఫ్యాన్స్‌ను కోరాడు. 'రజత్ పాటిదార్ ఓ అద్భుతమైన ఆటగాడు. అతనిపై కీలకమైన బాధ్యతలు ఉన్నాయి. ఆర్‌సీబీని విజయవంతంగా నడిపించడమే కాకుండా అభిమానుల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత ఉంది. ఈ ఫ్రాంచైజీ అతనిపై పెట్టుకున్న ఆశల్ని అతను తప్పక నెరవేరుస్తాడనే నమ్మకం ఉంది. తప్పకుండా ఆర్‌సీబీని గెలుపు బాటలో నడిపిస్తాడు. సారథిగా ఎదగడానికి కావాల్సిన అన్ని అర్హతలు, ప్రతిభ అతనిలో ఉన్నాయి.'అని విరాట్ కోహ్లీ తెలిపాడు.ఐపీఎల్ 2021లో ఆర్‌సీబీ తరఫున అరంగేట్రం చేసిన రజత్ పటీదార్.. 4 మ్యాచ్‌లు ఆడి 71 పరుగులతో తీవ్రంగా నిరాశపరిచాడు. ఈ పేలవ ప్రదర్శనతో ఆర్‌సీబీ తర్వాతి సీజన్‌కే అతన్ని వేలంలోకి వదిలేసింది. ఐపీఎల్ 2022 వేలంలో అతన్ని ఏ జట్టు కూడా కొనుగోలు చేయలేదు. దాంతో అన్‌సోల్డ్‌గా నిలిచాడు. అయితే ఐపీఎల్ 2022 సీజన్ ముంగిట ఆర్‌సీబీ తీసుకున్న అనామక ప్లేయర్ లవ్‌నీత్ సిసోడియా గాయపడటంతో అతని స్థానంలో అనూహ్యంగా రజత్ పటీదార్ జట్టులోకి వచ్చాడు. ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో మెరుగైన ప్రదర్శన చేయడంతో అతనికి ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ తుది జట్టులో చోటిచ్చింది. రూ. 20 లక్షల కనీస ధరతోనే జట్టులోకి వచ్చిన అతను ఆ సీజన్‌లో 8 మ్యాచ్‌ల్లో 55.50 సగటుతో 333 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలతో పాటు ఓ శతకం సాధించాడు. అది కూడా లక్నో సూపర్ జెయింట్స్‌తో ఎలిమినేటర్ మ్యాచ్‌లో 54 బంతుల్లో 112 పరుగులతో అజేయంగా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో సెంచరీ చేసిన తొలి అనామక ప్లేయర్‌గా చరిత్ర సృష్టించాడు. ఈ సెంచరీ ఇన్నింగ్స్ పటీదార్ తలరాతను మార్చేసింది. కానీ గాయం కారణంగా తర్వాతి ఐపీఎల్ 2023 సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. అతనిపై నమ్మకం ఉంచిన ఆర్‌సీబీ అండగా నిలిచింది. ఐపీఎల్ 2024 సీజన్‌లో రీఎంట్రీ ఇచ్చిన అతను 15 మ్యాచ్‌ల్లో 5 హాఫ్ సెంచరీలతో 395 పరుగులు చేశాడు.

# ఐపీఎల్ మ్యాచ్... బంపర్ బొనాంజా

**వీక్షకులకు ఉచిత మెట్రో రైలు రవాణా**

క్రికెట్ ప్రపంచంలో ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభానికి సిద్ధమైంది. కొన్ని గంటల్లో ఈ మహా క్రీడా సంగ్రామం ప్రారంభం కానుండగా.. మ్యాచ్ వీక్షించే అభిమానులకు బంపర్ బొనాంజా తగిలింది. క్రికెట్ ప్రియులు అతికష్టంగా సంపాదించిన ఐపీఎల్ మ్యాచ్‌కు సంబంధించి చెన్నై మెట్రో శాఖ బంపర్ ఆఫర్ ప్రకటించింది. మ్యాచ్ చూసే ప్రజలందరికీ ఉచిత మెట్రో రైలు రవాణా కల్పిస్తున్నట్లు శుభవార్త వెల్లడించింది. క్రికెట్ మ్యాచ్‌లు చూసే ప్రతి ప్రేక్షకుడికి ఉచితంగా మెట్రో రైలు రవాణా కల్పిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడు తరఫున ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. విజిల్ పోడు అంటూ ఎల్లో ఆర్మీ ఐపీఎల్‌లో రచ్చ చేస్తోంది. ఎల్లో ఆర్మీకి తమిళనాడు వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. మరి అలాంటి చెన్నై సూపర్ కింగ్స్ తమపై ఆదరభిమానులు చూపిస్తున్న ప్రేక్షకులకు అదిరిపోయే కానుక అందించింది. మ్యాచ్‌లకు వచ్చే ప్రతి ప్రేక్షకుడికి ఉచిత మెట్రో రైలు కల్పిస్తున్నట్లు ప్రకటించారు.

# మిత్ర ఫౌండేషన్ విద్యార్థుల ప్రోత్సాహక కార్యక్రమం

- మూడు లక్షల రూపాయల బహుమతులు
- పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ ముజ్మిల్ ఖాన్



**ఖమ్మం, జనం సాక్షి :** సేవా కార్యక్రమాలలో ముందుండే మిత్రా ఫౌండేషన్ మరోసారి తన ఉదారతను చాటుకోనుంది. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో త్వరలో జరుగబోయే 10వ తరగతి బోర్డ్ ఎగ్జామ్స్ లో అత్యంత ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు మిత్ర ఫౌండేషన్ అద్భుతమైన ప్రోత్సాహకాలు అందించనుంది. ఇందుకు సంబందించిన పోస్టర్ ని కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ మంగళవారం ఆవిష్కరించారు..ప్రతిభ చూపించిన విద్యార్థులను గౌరవిస్తూ:. మొదటి స్థానం: రూ.25,000 నగదు తో పాటు ల్యాప్‌టాప్ ద్వితీయ స్థానం 25, 000 నగదుతృతీయ స్థానం పొందినవారికి 15,000 నగదు అందిస్తారు. .అలాగే ఐదుగురు ప్రతిభావంతులకు: ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున రూ.50,000 నగదు బహుమతులు ఇవ్వనున్నారు. మొత్తం బహుమతుల విలువ: రూ.1,50,000.

**ప్రత్యేక బహుమతి**

ఈ ఐదుగురు ప్రతిభావంతులకు విమాన ప్రయాణంతో 3 రోజుల ఢిల్లీ యాత్ర - పార్లమెంట్ భవన్, రాష్ట్రపతి భవన్ సందర్శన అవకాశం కల్పించనున్నారు. తుమ్మల యుగంధర్ అదనపు ప్రోత్సాహంతో, ఈ ఐదుగురు విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలలో అడ్మిషన్ సదుపాయం కల్పిస్తామని మిత్ర గ్రూప్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మిత్ర గ్రూప్ డైరెక్టర్స్ రంగా శ్రీనివాస్, చెరుకూరి యుగేందర్, పాలవరపు శ్రీనివాస్, చారుగుండ్ల రవికుమార్, నాగసాయి గ్యాస్ నగేష్ మేళ్ళచెరువు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ ప్రోత్సాహక కార్యక్రమం విద్యార్థులకు గొప్ప అవకాశాన్ని అందించడమే కాకుండా, వారి భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తుందని మిత్రా ఫౌండేషన్ అభిప్రాపడింది.

# సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు

**జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి**

**బొంరాస్ పేట:** సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో బొంరాస్‌పేట మండలంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని వికారాబాద్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంజిల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,నాయకులు రామచంద్ర రెడ్డి,మల్లేష్, పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ ఎల్లప్ప గౌడ్,నర్సింలు, బందెప్ప,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు నాగిరెడ్డి మాతృమూర్తికి టీడబ్ల్యూజేఎఫ్ పరామర్శ



**ఖమ్మం, జనంసాక్షి :** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్టులు నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డిల మాతృమూర్తి అనురాధను టీడబ్ల్యూజేఎఫ్ నేతలు పరామర్శించారు. ఇటీవల ఆమె గుండెపోటుకు గురి కావడంతో ఖమ్మంలోని ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు వైద్య చికిత్సలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడబ్ల్యూజేఎఫ్ నేతలు మంగళవారం ఆమెను పరామర్శించారు. కార్డియాలజీ విభాగంలో ఉన్న అనురాధ ఆరోగ్య పరిస్థితులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆర్ఎంఓ రాంబాబుతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందిగా కోరారు. బీపీ, షుగర్ కారణంగా ఆమె ఇబ్బంది పడుతున్న దృష్ట్యా దానికి సంబంధించిన వైద్య సేవల్లో లోపాలు తలెత్తకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. పరామర్శించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నేతలు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కూరాకుల గోపీ, యెగినాటి మాధవరావు, మానుకొండ రవికిరణ్, జక్కంపూడి కృష్ణ, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ కరుణాకర్ రెడ్డి, షేక్ సుభాన్, యాస లక్ష్మారెడ్డి, పడిశాల మధు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏన్కూరు మండలానికి చెందిన పలువురు జర్నలిస్టులకు టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వాలు అందజేశారు.

# హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు



**ఖమ్మం జనం సాక్షి :** వ్యక్తిని గొడ్డలితో దారుణంగా నరికి చంపిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ సత్తుపల్లి 6వ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.శ్రీనివాస్ మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. పాత కక్షల నేపథ్యంలో 19.2.2023న కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన పాటిబండ్ల శ్రీనివాసరావు ను అదే గ్రామానికి చెందిన అతడి బంధువు పాటిబండ్ల శివ చెన్నూరు - రంగాపురం రోడ్డుపై కత్తితో దారుణంగా నరికి చంపాడని మృతుడి భార్య కృష్ణమ్మ కల్లూరు ఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రధాన నిందితుడు శివతోపాటు అతడి తల్లి రమాదేవి, తండ్రి అర్జునరావు, నూతలపాటి నారాయణరావు, పస్తం రంగారావు మొత్తం ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం ఎ1 శివ, ఎ5 రంగారవులపై నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ అబ్దుల్ బాషా వాదించగా ఐవోలుగా హనోక్ (సీఐ), రఘు (ఎస్సై), సిడిఓ మల్లికార్జునరావు సహకరించారు. వీరిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలి

- మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ
- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ



**తలకొండపల్లి మార్చి18(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకారం భర్తీ చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగాలన్ని ఎస్సీ వర్గీకరణ ప్రకారమే నియామకాలను చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ అన్నారు.తలకొండపల్లి మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం తుడుం శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో గత 8 రోజులుగా జరుగుతున్న నిరాహార దీక్షలకు ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ హాజరై దీక్షలో కూర్చున్న వారికి పూలమాలవేసి సంఘీభావాన్ని తెలిపారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ్మ,పోతుగంటి కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ జరిగితే మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. విద్యా ఉద్యోగ రంగాల్లో న్యాయం చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత అని అన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా ముప్పై ఏళ్లుగా శాంతియుతంగా నడుస్తున్న పోరాటం ఒక్క ఎమ్మార్పీఎస్ మాత్రమే అని ప్రస్తుతం ఈ పోరాటం విజయానికి చేరువైందని అన్నారు మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం లేదని అన్నారు.కనుక ఎస్సీ వర్గీకరణ ఫలితం మంద కృష్ణ మాదిగకే చెందుతుందని అన్నారు.కేవలం మాదిగల కోసమే కాకుండా అన్ని ఎస్సీ కులాలకు న్యాయం జరిగాలనే వర్గీకరణ పోరాటం జరిగిందని అన్నారు.ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు తమ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పోతుగంటి కుమార్ మాదిగ,సొల్లు సుధాకర్ మాదిగ,మాజీ మండల అధ్యక్షులు పెరుమండ్ల నరసింహ మాదిగ,తూర్పు శ్రీను మాదిగ,ముదిగొండ సంజీవ్ మాదిగ,సొల్లు రాజు మాదిగ,కాలే శ్యామ్ సుందర్ మాదిగ,శశికాంత్ మాదిగ,మహేష్ మాదిగ,కృష్ణ మాదిగ,వెంకటేష్ మాదిగ,పాండు మాదిగ,నవీన్ మాదిగ,సురేష్ మాదిగ,రజనీకాంత్ మాదిగ,ఆంజనేయులు మాదిగ,తుడుం జగన్ మాదిగ,తుడుం సుల్తాన్ మాదిగ,ముదిగొండ ఎల్లయ్య మాదిగ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

**సిఎం రేవంత్‌కు టీడబ్లూజేఎఫ్ వినతి**



**హైదరాబాద్, మార్చి 18 జనంసాక్షి :** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీ డబ్లూ జే ఎఫ్) ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరింది. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య నేతృత్వంలో ప్రతినిధి బృందం మంగళవారం అసెంబ్లీ లో సీఎం ను కలిసి వినతి పత్రం సమర్పించింది. ఇండ్ల స్థలాలు, ఆరోగ్య బీమా పథకం, అక్రెడిటేషన్ కార్డులు, పెన్షన్ పథకం, మహిళా జర్నలిస్టులకు రాత్రి సమయంలో రవాణా సౌకర్యం, అర్హత ఉన్న చిన్న, మధ్యతరహా పత్రికలకి ఎన్ ప్యానల్ మెంట్, తదితర సమస్యలు పరిష్కరించాలని సిఎం ను కోరారు. టి డబ్లూ జే ఎఫ్ వినతి పై సిఎం సానుకూలంగా స్పందించారు. సిఎం ను కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాజశేఖర్, గుడిగ రఘు, హెచ్ యు జే అధ్యక్షులు బి.అరుణ్ కుమార్, నాయకులు క్రాంతి, సీనియర్ జర్నలిస్టులు జాన్ రాస్, రాజేష్ జైన్, గంగాధర్, పూర్ణ చంద్రరావు, బస్వ రాజ్,తదితరులు ఉన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | బుధవారం 19 మార్చి 2025

# మూడు నెలలకు సరిపడా బొగ్గు రవాణా చేయాలి

- విద్యుత్ డిమాండ్కు తగినట్లుగా బొగ్గు ఉత్పత్తి, రవాణా పెరగాలి
- అన్ని గనుల్లోనూ వేసవి జాగ్రత్తలు పాటించాలి
- ప్రతీ ఉద్యోగి 8 గంటల పాటు పనిచేసేలా చర్యలు తీసుకోండి
- అన్ని ఏరియాల జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం
- కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ ట్రయల్ రన్ విజయవంతంపై హర్షం



(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి)

తెలంగాణ తోపాటు దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు బొగ్గు ఉత్పత్తి, రవాణా పెంచాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందరూ జీఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సింగరేణితో ఇంధన ఒప్పందం ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు రోజుకు కనీసం 50 రేకుల వరకు బొగ్గును రవాణా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రక్షణతో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని పెంచాలని సూచించారు. అలాగే ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అన్ని గనుల్లోనూ వేసవి జాగ్రత్త చర్యలను పాటించాలన్నారు. ముఖ్యంగా చల్లటి నీటిని అందుబాటులో ఉంచడం, మజ్జిగ సరఫరాకు ఏర్పాట్లు చేసుకోవడం, రెస్టు షెల్టర్ల వద్ద కూలర్లను , అన్ని యంత్రాల్లో ఏసీ సరిగా పనిచేస్తుందా? లేదా? పరిశీలించాలన్నారు. రానున్న మూడు నెలల్లోనూ విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి, రవాణాకు విఘాతం కలగకుండా అన్ని కాంట్రాక్టులను ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ ఏడాది నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను ముందే చేరుకున్న కిష్టారం ఓసీ, పీకే ఓసీ-4, జీడీకే-5 ఓసీ, ఆర్జీ ఓసీ-2, ఆర్ కే -6 ఇంక్లైన్, ఆర్కే న్యూటెక్, ఎస్సార్పీ ఓసీ-2 గనుల అధికారులు, కార్మికులకు అభినందనలు తెలిపారు. కంపెనీ ఆస్తుల పరిరక్షణకు ఎస్టేట్స్, రక్షణ విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆక్రమణలు చేస్తున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంపెనీలో పనిచేస్తున్న ప్రతీ ఉద్యోగి కూడా భోజన విరామం మినహా మిగిలిన 8 గంటల సమయాన్ని పూర్తిగా కంపెనీ అభివృద్ధికి, ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేసేలా ప్రతీ ఒక్క అధికారి చైతన్య పరచాలని పునరుద్ఘాటించారు. డ్యూటీల విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నా, మస్టర్ పడి బయట తిరుగుతున్నట్లు తెలిసినా వారిపై వెంటనే క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వాళ్లు ఎవరైనా సరే ఉపేక్షించొద్దన్నారు. కంపెనీ మరో వందేళ్లు మనుగడ సాగించాలంటే పని సంస్కృతి మరింత మెరుగవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్టీపీపీలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ ట్రయల్ రన్ విజయవంతం అవడం పట్ల సీఎండీ హర్షం వ్యక్తం చేశారు. కొద్ది రోజుల్లోనే పూర్తిస్థాయిలో మిథనాల్ ఉత్పత్తి చేసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం.సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# హైడ్రా పేరిట లావాదేవీలు చేస్తే చర్యలు

- అవకతవకలపై ఫిర్యాదు చేయాలి : హైడ్రా కమిషనర్



హైదరాబాద్, మార్చి 18 (జనంసాక్షి) : హైడ్రా పేరు చెప్పి లావాదేవీలకు, అవకతవకలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలుంటాయని హైడ్రా హెచ్చరించింది. ఈ మేరకు గతేడాది సెప్టెంబరు 3వ తేదీన హైడ్రా స్పష్టమైన ప్రకటన చేసింది. అవకతవకలు జరిగినట్టు ఆధారాలుంటే వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు కోరారు. లేని పక్షంలో ఏసీబీ, విజిలెన్స్ ఎన్ఫోర్సుమెంట్ విభాగానికి, స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అవకతవకలు నిజమైన పక్షంలో హైడ్రా ఉద్యోగులైతే సస్పెండ్ చేయడంతో పాటు.. కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు. ప్రత్యక్షంగా కాని.. పరోక్షంగా కాని హైడ్రా పేరును వినియోగించుకుని వసూళ్లకు పాల్పడినా, అవకతవకలు చేసినా వారిపైనా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ క్రమంలోనే ఇప్పటికే పలువురిపై కేసులు కూడా పెట్టామన్నారు. నోటీసులు ఇచ్చి హైడ్రా లావాదేవీలు చేస్తున్నట్టు ఏవైనా ఫిర్యాదులుంటే జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్రెడ్డి తమ దృష్టికి కాని, ఏసీబీ, విజిలెన్స్, పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## వంశీరాం బిల్డర్లపై ఎమ్మెల్యే ఫిర్యాదు అందలేదు

గత సంవత్సరం 18.8.24న, 21.12.24 తేదీల్లో ఎమ్మెల్యే అనిరుధ్రెడ్డి నుంచి హైడ్రాకు రెండు ఫిర్యాదులు అందాయి. ఖాజాగూడలోని తౌతానికుంటలో నీరు నిలిచిపోవడం వల్ల..గ్రీన్గ్రేస్ అపార్టు మెంట్ సెల్లార్లోకి నీరు చేరుతోందనేది ఒకటి కాగా.. తౌతానికుంట నిండిన తర్వాత వరద నీరు భగీరథమ్మచెరువుకు వెళ్లడంలేదనేది రెండోది. ఈ రెండు ఫిర్యాదులపైన కూడా నేరుగా తానే రెండు సార్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను తెలుసుకున్న విషయాన్ని కమిషనర్ గుర్తు చేశారు. పైనుంచి వచ్చిన వరదను తౌతానికుంటకు తర్వాత భగీరథమ్మ చెరువులోకి వెళ్లే అవకాశాలను పరిశీలించారు. భగీరథమ్మ చెరువులో ఆక్రమణలు గత ఏడాది డిసెంబరు చివరి వారంలో హైడ్రా తొలగించింది. వంశీరాం మ్యాన్హట్టన్ ప్రాజెక్టుపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారి నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

## ఫిర్యాదు ఎవరిదైనా తక్షణ స్పందన

ఫోన్లు వస్తే వెంటనే మాట్లాడి సమస్య తెలుసుకోవడం.. ఒక వేళ సమావేశాల్లో ఉన్నప్పుడు ఫోను లిఫ్ట్ చేయలేకపోయినా.. ఫిర్యాదుదారులు మెసేజ్ పెడితే స్పందించడం సర్వసాధరణంగా జరుగుతుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలోనే కాకుండా.. పని దినాల్లో మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకూ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్టు కమిషనర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేల ఫిర్యాదులకే స్పందన కరువా అని అనిరుధ్రెడ్డి ఆరోపణలు చేసినట్టు వచ్చిన వార్తల నేపథ్యంలో ఈ వివరణ ఇచ్చారు. హైడ్రాకు 9800ల ఫిర్యాదులందాయి. వీటిలో చాలా వరకు పరిష్కారమయ్యాయి. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, సాంకేతికంగా, క్షుణ్నంగా పరిశీలించి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని సమస్యలు పరిష్కారానికి సమయం తీసుకోడానికి ఇవే కారణాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు.

## ఫిర్యాదులపై సమీక్ష

ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకూ నిర్వహించే ప్రజావాణిలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్వయంగా ఫిర్యాదులను పరిశీలిస్తారు. ఫిర్యాదు దారుల ముందే.. గూగుల్ మ్యాప్స్, శాటిలైట్ ఇమేజెస్, సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల ఆధారంగా.. అప్పటికప్పుడే సమస్యపై చర్చించి.. సంబంధిత అధికారులకు వాటి పరిష్కార బాధ్యతలను అప్పగిస్తారు. అక్కడితో ఆగకుండా.. ఫిర్యాదుల పరిష్కారం ఎంతవరకు వచ్చిందనేది వారంలో రెండు రోజులు కమిషనర్ సమీక్షిస్తారు. కొన్ని పిర్యాదులపై నేరుగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తారు.

# నాగపూర్లో హింసాత్మక ఘటనలు

- ఔరంగజేబ్ సమాధి తొలగింపునకు డిమాండ్
- పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ అమలు

ముంబై, మార్చి18 (జనంసాక్షి) : మహారాష్ట్రలోని శంభాజీ నగర్లోని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని డిమాండ్ల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సోమవారం అర్ధరాత్రి నాగ్పుర్లోని పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో వీటిని అదుపు చేసేందుకు అధికార యంత్రాంగం ప్రయత్నిస్తుంది. నాగ్పుర్లోని పలు ప్రాంతాల్లో పోలీసులు కర్ఫ్యూ విధించారు. ఈమేరకు స్థానిక పోలీస్ కమిషనర్ రవీందర్కుమార్ సింగల్ ఉత్తర్వులు జారీ చేసినట్లు- ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నాగ్పుర్ నగర పరిధిలోని కొత్వాలి, గణేశ్పేట్, లకడ్గంజ్, పచ్పావులి, శాంతినగర్, సక్కర్దర, నందన్వన్, ఇమామ్వాడ, యశోధర నగర్, కపిల్నగర్లలో కర్ఫ్యూ విధించారు. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని వెల్లడించారు. ఎవరైనా కర్ఫ్యూ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక, నాగ్పుర్లోని హంసపురి ప్రాంతంలో రెండు వర్గాల మధ్య అర్ధరాత్రి ఘర్షణలు జరిగాయి. కొందరు దుండగులు వాహనాలకు నిప్పంటించడంతో పాటు- ఆ ప్రాంతంలోని నివాసాలు, షాపులను ధ్వంసం చేశారు. ఈ ఘటనల్లో దాదాపు 20 మంది గాయపడ్డారు. వారిలో 15 మంది పోలీసు సిబ్బంది ఉన్నారు. ఘర్షణకు కారకులైన 17 మందిని అదుపులోకి తీసుకున్నట్లు- అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని తెలిపారు. సోమవారం మధ్యాహ్నం మహల్ ప్రాంతంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం వద్ద బజరంగ్దళ్ కార్యకర్తలు నిర్వహించిన ప్రదర్శన అనంతరం సమస్య మొదలైంది. ఈ ప్రదర్శనలో ఓ వర్గానికి చెందిన మత గ్రంథాన్ని కాల్చారన్న వదంతులు వ్యాపించాయి. దీంతో మహారాష్ట్రలోని నాగ్పుర్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సోమవారం మధ్యాహ్నానికల్లా కొత్వాలి, గణేశ్పేట్ ప్రాంతాల్లోనూ హింస చెలరేగింది. చిట్నిస్ పార్క్, శుక్రవారి తలావ్ ప్రాంతాల్లో అత్యధికంగా హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. సమస్యాత్మక గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జి చేశారు. మరోవైపు.. ఔరంగజేబు స్మారకం వద్ద భద్రతను అధికారులు కట్టుదిట్టం చేశారు. శంభాజీనగర్ జిల్లా ఖుల్దాబాద్లో ఉన్న సమాధి వద్దకు వెళ్లేవారు భద్రతా సిబ్బంది వద్ద రిజిస్టర్లో సంతకాలు చేయడంతోపాటు తమ గుర్తింపుపత్రాలను చూపించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

# పదేండ్లుగా 'దేవాదుల' నిర్లక్ష్యం

- చర్చల లేని రోజే కెసిఆర్ వచ్చి వెళతారు
- మామూలు రోజుల్లో సభను ఎదుర్కొనే ధైర్యం లేదు
- దేవాదుల పంపులను ప్రారంభించిన మంత్రులు



వరంగల్, మార్చి18 (జనంసాక్షి) : పదేళ్లు దేవాదులను నిర్లక్ష్యం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. వైఎస్సార్ ఉన్నప్పుడే దేవాదుల ఫేజ్ 1 పూర్తయిందన్నారు. మూడో ఫేజ్ పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దేవాదుల పంప్ హౌస్ ఫేజ్ 3 లో భాగంగా నిర్మించిన మోటార్లను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి ఆన్ చేశారు. ఒక మోటార్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొంగులేటి.. గత ప్రభుత్వం కమీషన్ల కోసమే తాపత్రయపడింది కానీ.. ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు. సాగునీటి సమస్యకు గత ప్రభుత్వమే కారణమని విమర్శించారు. మిషన్ భగీరథ పేరుతో 39 వేల కోట్లు- ఖర్చు చేసినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. సమాధానం చెప్పాల్సి ఉంటది కాబట్టే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదన్నారు. చర్చ లేనిరోజునే కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని ఎద్దేవా వేశారు పొంగులేటి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదు.. అందుకే చర్చ లేని సమయంలో.. బడ్జెట్ చదివే సమయంలో అసెంబ్లీకి వచ్చిపోతున్నారని మండిపడ్డారు. ఇవాళ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే.. కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది.. కమీషన్ల కోసం శిలా ఫలకాల కోసమే కొత్త ప్రాజెక్టులు తెచ్చారు.. దేవాదులను నిర్లక్ష్యం చేశారు ఆరోపించారు. ఇక, ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనుకున్న దాని కంటే రైతులు ఎక్కువ సాగు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతుల పంటల ఎండిపోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నాం.. బడ్జెట్ సమావేశాల కంటే రైతుల సమస్యలే ముఖ్యమని వచ్చాం.. ఎంత పొద్దుపోయినా పంపు ఆన్ చేసి వెళతాం.. నాటి ప్రభుత్వం దేవాదుల పూర్తి చేసి ఉంటే్ ÷తులకు ఈ స్థితి వచ్చేది కాదు అన్నారు. ఇక, అంచనా వ్యయం పెరగడానికి కూడా కేసీఆర్ నిర్లక్ష్యమే కారణం.. తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని ఆరోపించారు. ఒక లిఫ్టుతో ఆపరేట్ చేసినా 60-70 వేల ఎకరాల ఆయకట్టు-కు ప్రయోజనం చేకూరేది.. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. దేవాదుల ఆయకట్టుకు నీరందించడం సంతోషంగా ఉందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. స్టేషన్ ఘన్ పూర్, జనగామ,పాలకుర్తి,పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లోని ఆయకట్టుకు నీరందుతుందన్నారు. గత పదేళ్లుగా దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మార్చి19 న దేవాదుల రావాలనుకున్నాం కానీ..బడ్జెట్ ఉండటంతో ఇవాళే వచ్చామన్నారు. హనుమకొండ జిల్లా దేవన్నపేట దగ్గర దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డికె అరుణ ఇంట్లో చొరబడ్డ వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్, మార్చి18 (జనంసాక్షి) : భాజపా ఎంపీ డీకే అరుణ ఇంట్లో చొరబడిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని దిల్లీకి చెందిన అక్రమ్గా గుర్తించారు. అతడిని వెస్ట్ జోన్ డీసీపీ విజయ్కుమార్, జూబ్లీహిల్స్ పోలీసులు విచారిస్తున్నారు. ఎంపీ ఇంట్లోకి చొరబడేందుకు గల కారణాలను తెలుసుకుంటు-న్నారు. అక్రమ్ గతంలో హైదరాబాద్లోని పాతబస్తీ, దిల్లీలోని పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు- సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సీపీ సీవీ ఆనంద్ సోమవారం ఎంపీ ఇంటికి చేరుకుని వివరాలను సేకరించిన విషయం తెలిసిందే. ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 56లోని ఎంపీ నివాసంలోకి నిందితుడు ముసుగు ధరించి ఇంటి వెనుక నుంచి లోపలికి ప్రవేశించాడు. సీసీ కెమెరా వైర్లను కత్తిరించి, సుమారు గంట పాటు- ఇంట్లో తిరిగి అక్కడి నుంచి జారుకొన్నాడు. ఆమె కుమార్తె ఉదయం నిద్రలేచి చూసేసరికి ఇల్లంతా చిందరవందరగా ఉంది. వంట గది కిటికీ గ్రిల్ తొలగించడం గమనించారు. దీనిపై ఎంపీ డ్రైవర్ లక్ష్మణ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

# బీఆర్ఎస్ నేత హరిబాబు అరెస్టు..

- హరిబాబుకు సహకరించిన మరో ఇద్దరు కూడా..
- కోర్టు ప్రాంగణానికి చేరుకున్న మృతుని భార్య సరళ
- సరళ ఆందోళనతో ఉద్రిక్త పరిస్థితులు
- కోర్టు నుండి సినీఫక్కీలో ఖమ్మం జైలుకు తరలించిన పోలీసులు







జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): ఎట్టకేలకు బీఆర్ఎస్ నేత, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబును పోలీసులు అరెస్టు చేశారు. ఆయనతోపాటు హరిబాబు పరారీ అయ్యేందుకు సహకరించిన మరో ఇద్దరు నిందితులను కూడా పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. అయితే నిందితులను జిల్లా కోర్టుకు తరలించగా ఈ విషయం తెలుసుకున్న హతుని భార్య, మాజీ కౌన్సిలర్ నాగవెల్లి సరళ కోర్టు ప్రాంగణానికి చేరుకొని ఆందోళనకు దిగడంతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు సినీఫక్కీలో నిందితులను కోర్టు నుండి దొడ్డి దారిన ప్రత్యేక వాహనంలో ఖమ్మం జైలుకు తరలించారు. వివరాల్లోకి వెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీకి చెందిన సామాజిక వేత్త నాగవెల్లి రాజలింగమూర్తిని గత నెల 19న రాత్రి వేటాడి కత్తులు, రాడ్లతో అతి దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. కాగా ఈ హత్య సంఘటనలో పదిమంది నిందితులపై పోలీసులు కేసు నమోదు చేసి, గత నెల 23న ఏడుగురిని అరెస్టు చేసి కోర్టుకు పంపారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న వారిలో మాజీ ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేత, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు ఉన్నట్లు అప్పట్లో పోలీసులు వెల్లడించారు. తన భర్త హత్యకు గురి కావడం వెనుక బీఆర్ఎస్ ముఖ్యనేతల హస్తం ఉందని సరళ ఆరోపణలు చేసింది. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హస్తం కూడా ఇందులో ఉండి ఉంటుందని విమర్శలు చేసినప్పటికీ, పోలీసులు విచారణ చేపట్టి కొంతమందిని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న బీఆర్ఎస్ నేత కొత్త హరిబాబు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సామాజిక వేత్త నాగవెల్లి రాజలింగమూర్తి హత్య జరిగి నెల రోజులు కావస్తున్నా, హరిబాబు జాడ లేకపోవడంతో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన పోలీసులు ఢిల్లీ, జైపూర్, ఆగ్రా తదితర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి చివరికి నిందితుని ఆచూకీ తెలుసుకొని ఎట్టకేలకు భూపాలపల్లి పోలీసులు అరెస్టు చేశారు.

## కోర్టు ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం..

భూపాలపల్లి కోర్టు ప్రాంగణంలో మంగళవారం ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. హత్య కేసులో నిందితుడుగా ఉన్న బీఆర్ఎస్ ముఖ్య నేత కొత్త హరిబాబును పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలిస్తున్నారనే సమాచారం తెలుసుకున్న హతుని భార్య నాగవెల్లి సరళ, ఆమె బంధువులు కోర్టు ప్రాంగణానికి చేరుకున్నారు. అప్పటికే కొంతమంది బీఆర్ఎస్ నాయకులు కూడా హరిబాబు కోసం వచ్చి కోర్టు వద్దకు చేరుకున్నారు. వారిని చూసి సరళ ఆందోళనకు దిగింది. తన భర్తను చంపి కుటుంబాన్ని ఆగం చేశారని, నిందితున్ని తమకు అప్పగించాలని డిమాండ్ చేసింది. ఒక హంతకునికి పార్టీ నాయకులందరు సపోర్టు చేయడానికి వచ్చారా అంటూ శాపనార్థాలు పెడుతూ ఆవేదన వ్యక్తం చేసింది. అప్పటికే కోర్టు నుండి నిందితుడు హరిబాబు బయటకు వచ్చే సమయం ఆసన్నం కావడంతో పోలీసులు సరళను అక్కనుండి వెళ్ళగొట్టే ప్రయత్నం చేశారు. తాను వెళ్ళనని మొండికేయడంతో పోలీసులు బలవంతంగా ఓ వాహనం లో ఎక్కించారు.

## ఉరుకులు పరుగులతో హరిబాబును తరలించిన పోలీసులు..

కోర్టు ప్రాంగణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు ఉరుకులు పరుగుల మీద నిందితుడు హరిబాబును తరలించారు. రాజలింగమూర్తి హత్య కేసులో ఎ8 నిందితుడుగా ఉన్న కొత్త హరిబాబును, హరిబాబుకు సహకరించిన ములుగు జిల్లాకు చెందిన వట్టే రమణయ్య, రమలను అరెస్టు చేసిన పోలీసులు భూపాలపల్లి జిల్లా కోర్టులో హాజరు పరిచగా 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం ఖమ్మం జైలుకు తరలించేందుకు పోలీసులు ఇబ్బందులు పడ్డారు. కోర్టు నుండి కొత్త హరిబాబును బయటికి తరలిస్తున్న క్రమంలో అతని భార్య సరళ ఆమె బంధువులు కోర్టు ప్రాంగణంలోని ఉన్నారని తెలియడంతో పోలీసులు ఉరుకులు పరుగుల మీద దొడ్డిదారిన సినీఫక్కీలో హరిబాబును తీసుకెళ్లి ప్రత్యేక వాహనం ఎక్కించి, మెరుపు వేగంతో అక్కడినుండి బయలుదేరి జైలుకు తరలించారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులకు తెరపడినట్లయింది.

# ఉప్పల వధూవరులను టీజీ వెంకటేష్ ఆశీర్వాదం



హైదరాబాద్, మార్చి 18 (జనంసాక్షి) : భారతీయ జనతా పార్టీ నాయకుడు, రాజ్యసభ పూర్వపు సభ్యుడు టీజీ వెంకటేష్ మంగళవారం ఉదయం విచ్చేసి ఉప్పల నూతన వధూవరులు సాయికిరణ్ ఉప్పల, శార్వరి దంపతులను వారిని ఆశీర్వదించారు. అందుకు ఉప్పల కుటుంబ సభ్యులు చాలా గౌరవంగా ఆనందించి, కృతజ్ఞతగా టీజీ వెంకటేష్ను సన్మానించి గౌరవించారు. వెంకటేష్కు హృదయపూర్వక శుభాకాంక్షలు, కృతజ్ఞతలు ఉప్పల కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తు ప్రక్రియ వేగవంతం చేయాలి

- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి



వరంగల్ ప్రతినిధి, మార్చి18, (జనంసాక్షి) : ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లో జిల్లాస్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 41422 దరఖాస్తులు రాగా అందులో 14,899 క్రమబద్ధీకరణకు మంజూరు చేయడం జరిగిందని, ఫీజు చెల్లించిన 665 మందికి క్రమబద్ధీకరణ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.ఎ ల్ ఆర్ ఎస్ కొరకు 26 ఆగస్టు 2020 కు ముందు దరఖాస్తు చేసుకొన్న వారు ప్రభుత్వం కల్పించిన సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370